# సూర్య
జాతీయ తెలుగు దినపత్రిక
తెలుగు

CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI, | ఎడిటర్ : యన్.మహేశ్వరరెడ్డి | మంగళవారం 22 ఏప్రిల్, 2025 | సంపుటి : 04 / సంచిక : 80/ పేజీలు : 8 / వెల : రూ.5/-



గుడ్‌న్యూస్.. ఆ జిల్లా ప్రజల కోరిక నెరవేర్చనున్న కూటమి సర్కార్



# కలిసి నడుద్దాం..
## నవ ప్రపంచాన్ని నిర్మిద్దాం..
### జపాన్ వ్యాపారవేత్తలకు సీఎం రేవంత్ ఆహ్వానం!

**తెలంగాణలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను సీఎం రేవంత్ రెడ్డి జపాన్ వేదికగా ప్రపంచ దేశాలకు తెలియజేశారు. జపాన్ పర్యటనలో భాగంగా ఒసాకాలో జరిగిన వరల్డ్ ఎక్స్ పోలో సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ రైజింగ్ ప్రతినిధుల బృందం పాల్గొంది. ఈ ఎక్స్ పోలో తెలంగాణ రాష్ట్రం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.**



తెలంగాణలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను సీఎం రేవంత్ రెడ్డి జపాన్ వేదికగా ప్రపంచ దేశాలకు తెలియజేశారు. జపాన్ పర్యటనలో భాగంగా ఒసాకాలో జరిగిన వరల్డ్ ఎక్స్ పోలో సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ రైజింగ్ ప్రతినిధుల బృందం పాల్గొంది. ఈ ఎక్స్ పోలో తెలంగాణ రాష్ట్రం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఒసాకాలో జరుగుతున్న వరల్డ్ ఎక్స్? పోలో దేశంలోనే మొదటి రాష్ట్రంగా తెలంగాణ పాలుపంచుకోవటం గర్వంగా ఉందని అన్నారు. జపాన్‌తో ఉన్న చారిత్రక స్నేహాన్ని దీర్ఘకాలిక భాగస్వామ్యంగా మార్చుకోవాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. తెలంగాణ-జపాన్ భాగస్వామ్యంతో భవిష్యత్తు

..2వ పేజీలో

## మోదీ పర్యటనతో అమరావతి పనులు..
# ఊపందుకుంటాయి

**ప్రధాని వచ్చి వెళ్లేవరకు చేయాల్సిన ఏర్పాట్లపై చర్చించాం**

**సభావేదిక వద్దకు చేరుకునేందుకు 7 రహదారులు ఉన్నాయి**

- అన్ని మార్గాల్లోనూ వేదిక వద్దకు చేరుకునేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం
- అధికారులందరికీ బాధ్యతలు అప్పగించాం..
- వేదికపై గంటపాటు ఉండనున్న ప్రధాని మోదీ
- గత ఐదేళ్లు రాజధాని రైతులను అప్పటి ప్రభుత్వం ఇబ్బందులు పెట్టింది
- గత ప్రభుత్వం రాజకీయ కక్షతో పోలవరాన్ని, అమరావతిని నిలిపివేసింది
- ఇప్పటికే కేంద్ర ప్రభుత్వ సహకారంతో పోలవరం పనులు పునఃప్రారంభమయ్యాయి
- అమరావతి పనులను కూడా తిరిగి ప్రారంభించేందుకు ప్రధాని ఇక్కడికి వస్తున్నారు
- మే 2న రూ.లక్ష కోట్ల అభివృద్ధి పనులను మోదీ ప్రారంభిస్తారు : ఏపీ మంత్రులు





**అమరావతి:** ప్రధాని మోదీ పర్యటనతో అమరావతిలో పనులు మరింత ఊపందు కుంటాయని ఏపీ మంత్రులు తెలిపారు. ఏపీ పర్యటనలో భాగంగా మే 2న సాయంత్రం 3 గంటలకు ఆయన గన్నవరం చేరుకుంటారని చెప్పారు. ప్రధాని పర్యటన ఏర్పాట్లపై మంత్రులు నాదెండ్ల మనోహర్, పయ్యావుల కేశవ్, నారాయణ, ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించా రు. అనంతరం మీడియాతో మాట్లాడు తూ.. ప్రధాని వచ్చి వెళ్లేవరకు చేయాల్సిన ఏర్పాట్లపై చర్చించామన్నారు. సభావేదిక వద్దకు చేరుకునేందుకు 7 రహదారులు ఉన్నాయని, అన్ని మార్గాల్లోనూ వేదిక వద్దకు చేరుకునేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. అధికారులందరికీ బాధ్యతలు అప్పగించినట్లు పురపాలకశాఖ మంత్రి నారాయణ తెలిపారు. వేదికపై మోదీ గంటపాటు ఉంటారని చెప్పారు. గత ఐదేళ్ల రాజధాని రైతులను అప్పటి ప్రభుత్వం ఇబ్బందులు పెట్టిందని, అందువల్ల రైతులను కూడా గౌరవించుకోవాలని నాదెండ్ల మనోహర్ అన్నారు. గత ప్రభుత్వం రాజకీయ కక్షతో పోలవరాన్ని, అమరావతిని నిలిపివేసిందని ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ మండిపడ్డారు. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వ సహకారంతో పోలవరం పనులు

..2వ పేజీలో



## తెలుగు రాష్ట్రాల్లో ఎండలు...
# మరింత పెరిగే అవకాశం

**తెలుగు రాష్ట్రాల్లో ఎండలు దంచికొడుతున్నాయి**

- పలు చోట్ల 35 డిగ్రీలకు మించి ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి
- మిట్ట మధ్యాహ్నం బయట తిరగాలంటే ఆలోచించాల్సి పరిస్థితి ఏర్పడింది
- వారంలో కనీసం ఒకసారైనా వర్షం పడుతోంది
- అకాల వర్షాల కారణంగా రైతులు అల్లాడిపోతున్నారు
- వర్షం పడ్డ మరుసటి రోజు నుంచి వాతావరణం పొడిగా మారుతోంది
- ఉష్ణోగ్రతలు, కనిష్టంగా 28 డిగ్రీలు, గరిష్టంగా 40 డిగ్రీల నమోదయ్యే అవకాశం

**తెలుగు రాష్ట్రాలకు వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. రానున్న రోజుల్లో ఎండలు మరింత అవకాశం ఉందని తెలిపింది. 40 డిగ్రీల వరకు ఉష్టోగ్రతలు నమోదు అయ్యే అవకాశం ఉందని వెల్లడించింది. వేడి , ఉక్కపోత ప్రభావం ఉంటుందని తెలిపింది.**

తెలుగు రాష్ట్రాల్లో ఎండలు దంచికొడుతున్నాయి. పలు చోట్ల 35 డిగ్రీలకు మించి ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. మిట్ట మధ్యాహ్నం బయట తిరగాలంటే ఆలోచించాల్సి పరిస్థితి ఏర్పడింది. రాత్రిళ్లు వర్షం పడే సూచనలు కనిపించినా.. పగలు మాత్రం ఎండలు మండిపోతున్నాయి. వారంలో కనీసం ఒకసారైనా వర్షం పడుతోంది. అకాల

..2వ పేజీలో




## 10వ తరగతి విద్యార్థులకు
# అలెర్ట్..!!

**రిజల్ట్స్ డేట్ వచ్చేసింది**

**ఆంధ్రప్రదేశ్‌లో ఈ సంవత్సరం 10వ తరగతి పబ్లిక్ పరీక్షలకు 6 లక్షల 19 వేల 275 మంది విద్యార్థులు హాజరయ్యారు. వీరింతా రిజల్ట్ కోసం ఎంతో ఆతృతతో ఎదురుచూస్తున్నారు. తాజాగా పబ్లిక్ పరీక్షల ఫలితాల విడుదలపై అధికారిక ప్రకటన వచ్చేసింది.**

ఏపీ స్టేట్ ప్రభుత్వ పరీక్షల విభాగం నుంచి ఓ ముఖ్యమైన ప్రకటన వెలువడింది. ఇది విద్యార్థుల జీవితాల్లో మలుపు తిప్పే రోజు అని చెప్పడం ఏమాత్రం అతిశయోక్తి కాదు. గత నెలలో నిర్వహించిన పదో తరగతి పరీక్షల ఫలితాలను ఈ నెల ఇరవై మూడవ తేదీ ఉదయం విడుదల చేయనున్నట్టు విద్యాశాఖ డైరెక్టర్ విజయ్ రామరాజు తెలిపారు. ఈ ఫలితాలను తెలుసుకోవడానికి విద్యార్థులకు పలు మార్గాలు అందుబాటులో ఉంచారు. అధికారిక వెబ్‌సైట్లు (https://bse.ap.gov.in, https:// apopenschool.ap.gov.in), వాట్సాప్‌లో మన మిత్ర అనే సదుపాయం, అలాగే లీప్ యాప్ ద్వారా కూడా ఫలితాలను తెలుసుకోవచ్చు. ముఖ్యంగా వాట్సాప్‌లో 9552300009 నంబర్‌కు "హాయ్" అని మెసేజ్ పంపి, అక్కడి నుండి విద్యా సేవలను ఎంచుకుని, తమ పరీక్షల ఫలితాలను పొందే అవకాశం ఉంది. అలానే టీవీ9 వెబ్‌సైట్‌లో కూడా టెన్త్ విద్యార్థులు రిజల్ట్ చెక్ చేసుకోవచ్చు. ఫలితాలను తెలుసుకోవడానికి విద్యార్థులు తమ రోల్ నంబర్‌ను నమోదు చేయాల్సి

..2వ పేజీలో

## వామ్మో.. పుత్తడి...
# రికార్డ్ బ్రేక్..!!

**బంగారం లక్ష రూపాయలు చేరుకునే సమయం వచ్చేసింది. తులం బంగారం కొనాలంటే లకారాన్ని దగ్గర పెట్టుకోవడానికి మానసికంగా సిద్ధంగా ఉండండి. ఎందుకంటే పసిడి ధర టాప్‌గేర్‌లో దూసుకుపోతోంది. బంగారం ధర ఊహకందని రేంజ్‌లో పైపైకి పాకిపోతోంది.**

**లక్ష రూపాయలకు చేరిన బంగారం ధర**

**పసిడి ధర టాప్‌గేర్‌లో దూసుకుపోతోంది**

- బంగారం లక్ష రూపాయలు చేరుకునే సమయం వచ్చేసింది
- బంగారం ధర ఊహకందని రేంజ్‌లో పైపైకి పాకిపోతోంది
- బంగారం భగ్గుమంటోంది.. ఎక్కడా తగ్గనంటోంది..
- ఇక బంగారం రేట్లు ఎడాపెడా పెరగడానికి
- ఒకే ఒక్క బాధ్యుడు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్..
- ఇక గోల్డ్ రేట్లు అడ్డగోలుగా పెరిగిపోవడంతో
- వినియోగదారులు విలవిల్లాడుతున్నారు
- బంగారం-లకారం అంటూ గుండెలు బాదుకుంటున్నారు
- ఆడపిల్ల పెళ్లి ఎలా చేయాలిరా దేవుడా అంటూ జనం వాపోతున్నారు
- పెళ్లిళ్లలో ఇంక బంగారం కొనడం కలే అంటున్నారు మరికొందరు
- గోల్డ్ గురించి మర్చిపోండంటూ సలహా ఇస్తున్నారు
- బంగారం ధర దడ పుట్టిస్తోంది. బ్రేకులు లేకుండా పరుగులు పెడుతోంది
- అంతర్జాతీయ మార్కెట్‌ను ట్రంప్ భయం వదలడం లేదు
- వడ్డీ రేట్లు తగ్గించాలని ట్రంప్ డిమాండ్ చేస్తున్నారు
- ట్రంప్ తీరుతో గోల్డ్‌పై పెట్టుబడికే ఇన్వెస్టర్ల మొగ్గు...
- బంగారం రేట్లు ఇంకా పెరిగే ఛాన్స్ ఉంది : మార్కెట్ వర్గాలు



ఇది కొత్త బంగారు లోకం. లక్ష మైలురాయిని టచ్ చేసింది గోల్డ్. 15 రోజుల క్రితం ప్రారంభమైన పసిడి పరుగు.. బంగారాన్ని లకారం దగ్గరకు చేర్చింది. 10గ్రాముల 24 క్యారట్స్ గోల్డ్.. లక్ష రూపాయలను టచ్ చేసింది. ఇవాళ రిటైల్ మార్కెట్‌లో గోల్డ్ రేట్లు ఎలా ఉన్నాయో, లైవ్ మార్కెట్‌లో బంగారం ధరలు ఎలా ఉన్నాయో చూద్దాం. బంగారం భగ్గుమంటోంది.. ఎక్కడా తగ్గనంటోంది.. లక్ష మైలు రాయిని చేరుకుంది. ఉంది. ఇక బంగారం రేట్లు ఎడాపెడా పెరగడానికి ఒకే ఒక్క బాధ్యుడు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్. ఒకవైపు సుంకాలతో బాదేస్తున్న ట్రంప్, మరోవైపు తమ దేశంలోని సెంట్రల్ బ్యాంక్‌ను కూడా టెన్షన్ పెడుతున్నారు. దీంతో గోల్డ్ రేట్లు ఇంకా పెరిగేలా ఉన్నాయి. మిస్టర్ ట్రంప్ లేటెస్టుగా ఇస్తున్న షాకులేంటో చూద్దాం. ఇక గోల్డ్ రేట్లు అడ్డగోలుగా పెరిగిపోవడంతో వినియోగదారులు విలవిల్లాడుతున్నారు. బంగారం-లకారం అంటూ గుండెలు బాదుకుంటున్నారు. ఆడపిల్ల పెళ్లి ఎలా చేయాలిరా దేవుడా అంటూ జనం వాపోతున్నారు. పెళ్లిళ్లలో ఇంక బంగారం కొనడం కలే అంటున్నారు మరికొందరు. గోల్డ్ గురించి మర్చిపోండంటూ సలహా ఇస్తున్నారు. బంగారం ధర దడ పుట్టిస్తోంది. బ్రేకులు లేకుండా పరుగులు పెడుతోంది. తాజాగా లైవ్ మార్కెట్‌లో 10గ్రామ్నుల బంగారం ధర అక్షరాలా లక్ష రూపాయలకు చేరింది.అంతర్జాతీయ మార్కెట్‌లో 3400డాలర్లకు చేరిన ఔన్స్ బంగారం ధర.. ప్రస్తుతం హైదరాబాద్ రిటైల్ మార్కెట్‌లో మాత్రం 99860 రూపాయలకు చేరింది. కేవలం 140 రూపాయల తేడాతో హైదరాబాద్ రిటైల్ మార్కెట్ ఈ ధర నమోదవుతోంది. రేపు ఉదయం మార్కెట్‌లో బంగారం ధర లక్ష రూపాయలు దాటనుంది. ఇక వెండి ధర కూడా తగ్గేదిలే అన్నట్లు పరుగులు పెడుతోంది. కిలో వెండి ధర లక్షా 11 వేల రూపాయలకు చేరుకుంది. అంతర్జాతీయ మార్కెట్‌ను ట్రంప్ భయం వదలడం లేదు. US ఫెడ్ చీఫ్ పావెల్‌ను తొలగిస్తానంటూ ట్రంప్ హెచ్చరికలు జారీ

..2వ పేజీలో

# గుడ్‌న్యూస్.. ఆ జిల్లా ప్రజల కోరిక నెరవేర్చనున్న కూటమి సర్కార్

**గుంటూరు అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక కార్యచరణ చేపట్టింది. ట్రాఫిక్ సమస్యలు పరిష్కరించేలా కీలక నిర్ణయం తీసుకుంది. శంకర్ విలాస్ బ్రిడ్జిని అధునాతనంగా నిర్మించడానికి గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. దీంతో నగరంలో ట్రాఫిక్ సమస్యలు తీరనున్నాయి.**

**గుంటూరు** : గుంటూరు నగరంలో ట్రాఫిక్ సమస్య పెరిగిపోవడంతో శంకర్ విలాస్ బ్రిడ్జిని ఆధునీకరణ చేయబోతున్నామని కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. 1958లో కట్టిన శంకర్ విలాస్ బ్రిడ్జి శిథిలావస్థకు వచ్చిందని అన్నారు. నందివెలుగు బ్రిడ్జి అభివృద్ధి పనులను కూటమి ప్రభుత్వం 2014లో మంజూరు చేసిందని గుర్తుచేశారు. ఇవాళ(సోమవారం) శంకర్ విలాస్ పై వంతెన కోసం భవనాలు, స్థలాలు కోల్పోతున్న వారికి పరిహారం పంపిణీ చేశారు. గుంటూరు కార్పొరేషన్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, ఎమ్మెల్యేలు గల్లా మాధవి, నసీర్ అహ్మద్, బూర్ల రామాంజనేయులు పాల్గొన్నారు.

**బ్రిడ్జిపై అపోహలు..** ఈ సందర్భంగా పెమ్మసాని చంద్రశేఖర్ మీడియాతో మాట్లాడారు. కేవలం 6 నెలల వ్యవధిలో శంకర్ విలాస్ బ్రిడ్జి అభివృద్ధి పనులకు టెండర్లు పిలిచామని అన్నారు. బ్రిడ్జిపై కొంతమంది అపోహలు కలిగిస్తున్నారని చెప్పారు. ప్రజలు ఎవరూ అలాంటి అపోహలు నమ్మకుండా వాస్తవాలు ఆలోచించాలని అన్నారు. నష్టపోయిన యజమానులకు సాధ్యమైనంత వరకు ప్రభుత్వం నష్ట పరిహారం అందిస్తుందని తెలిపారు. ముందుగా ఆర్యూబీ కట్టాలంటే మళ్లీ మొదటి నుంచి చేయాలని.. అప్పుడు ఆర్వోబి ఆగిపోతుందన్నారు. భవిష్యత్తులో ఆర్వోబీ కావాలంటే



అప్పుడు ఉన్న పరిస్థితికి అనుగుణంగా నిర్మించుకోవచ్చని సూచించారు. బ్రిడ్జి పొడవు పెంచితే వ్యాపారాలు దెబ్బతింటాయని అన్నారు. కూటమి నాయకులు సొంత లాభం కోసం పని చేయడం లేదని.. ప్రజల అభివృద్ధి తమకు లక్ష్యమని కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ పేర్కొన్నారు.

**వ్యాపారులను రెచ్చగొట్టడానికి ప్రయత్నిస్తున్నారు: గల్లా మాధవి..** శంకర్ విలాస్ పై వంతెన డిమాండ్ చాలా ఏళ్ల నుంచి ఉందని ఎమ్మెల్యే గల్లా మాధవి తెలిపారు. ఎట్టకేలకు పై వంతెన నిర్మాణం సాకారం కానుందని అన్నారు. ఈ సమయంలో కొందరు అడ్డంకులు సృష్టించడం సరికాదని చెప్పారు. వ్యాపారులను రెచ్చగొట్టేందుకు కొందరు ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ఇలాంటి వారి విషయంలో ప్రజలు ఆలోచించాలని చెప్పారు. రెండేళ్ల లోపు పై వంతెన నిర్మాణం పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని ఎమ్మెల్యే గల్లా మాధవి అన్నారు.

**ఆ కేసులు ఉపసంహరించుకోవాలి: రామాంజనేయులు**

ప్రజలకు ఉపయోగపడే వంతెనను అడ్డుకోవడం మంచిది కాదని ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు తెలిపారు. కోర్టుకు వెళ్లిన వారు కూడా వంతెన నిర్మాణం కోసం సహకరించాలని కోరారు. లక్షల మందికి ఉపయోగపడే పని జరుగుతున్నప్పుడు వ్యాపారులు సహకరించాలని అన్నారు. పెద్ద ప్రాజెక్టు వచ్చినప్పుడు చిన్న చిన్న ఇబ్బందులు తప్పవని అన్నారు. భవిష్యత్తులో జరిగే ప్రయోజనం దృష్ట్యా పై వంతెనకు సహకరించాలని కోరారు. వంతెన నిర్మాణానికి ముందే పరిహారం, టీడీఆర్ బాండ్లు ఇస్తున్నామని తెలిపారు. కోర్టు కేసులు ఉపసంహరించుకోవాలని వ్యాపారాలకు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు విజ్ఞప్తి చేశారు.

# వామ్మో.. పుత్తడి రికార్డ్ బ్రేక్..!!

**(మొదటిపేజీ తరువాయి)** చేశారు. ఫెడ్ స్వతంత్రతకు భంగం వాటిల్లవచ్చని ఇన్వెస్టర్ల ఆందోళనవ్యక్తం చేస్తున్నారు. వడ్డీ రేట్లు తగ్గించాలని ట్రంప్ డిమాండ్ చేస్తున్నారు. దీంతో యూఎస్ ఫెడ్ ట్రంప్ ప్రతిపాదనను తోసిపుచ్చింది. ట్రంప్ తీరుతో గోల్డ్‌పై పెట్టుబడికే ఇన్వెస్టర్ల మొగ్గు.బంగారం రేట్లుఇంకా పెరిగే ఛాన్స్ ఉందని మార్గెట్ వర్గాలు చెబుతున్నాయి.

## మోదీ పర్యటనతో అమరావతి పనులు

# ఊపందుకుంటాయి

**(మొదటిపేజీ తరువాయి)** పునఃప్రారంభమయ్యాయని, అమరావతి పనులను కూడా తిరిగి ప్రారంభించేందుకు ప్రధాని ఇక్కడికి వస్తున్నారని చెప్పారు. మే 2న రూ.లక్ష కోట్ల అభివృద్ధి పనులను మోదీ ప్రారంభిస్తారని అన్నారు.

## తెలుగు రాష్ట్రాల్లో ఎండలు...

# మరింత పెరిగే అవకాశం

**(మొదటిపేజీ తరువాయి)** వర్షాల కారణంగా రైతులు అల్లాడిపోతున్నారు. వర్షం పడ్డ మరుసటి రోజు నుంచి వాతావరణం పొడిగా మారుతోంది. ఎండలు పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలోనే విశాఖపట్నం వాతావరణ శాఖ తెలుగు రాష్ట్రాలకు హెచ్చరికలు జారీ



చేసింది. ఈ మేరకు సోమవారం విశాఖపట్నం వాతావరణ శాఖ అధికారులు మాట్లాడుతూ.. రెండు తెలుగు రాష్ట్రాలలో పొడి వాతవరణం కొనసాగుతుందన్నారు. ఉష్ణోగ్రతలు సాధారణం కంటే, రెండు మూడు డీగ్రీలు ఎక్కువుగా నమోదయ్యే ఆవకాశం ఉందని అన్నారు. అక్కడక్కడ ఉరుములు మెరుపులతో పాటు, ఈదురు గాలులతో కూడిన వర్షాలు పడే ఆవకాశం ఉందని కూడా అన్నారు. ఉష్ణోగ్రతలు, కనిష్టంగా 28 డిగ్రీలు, గరిష్టంగా 40 డిగ్రీల మధ్య నమోదయ్యే ఆవకాశం ఉందని వెల్లడించారు. వేడి, ఉక్కపోతల ప్రభావం తీవ్రంగా ఉంటుందని హెచ్చరికలు జారీ చేశారు.

**అల్లాడిస్తున్న అకాల వర్షాలు..** ఎండకాలం అన్నమాటే కానీ, మధ్య మధ్యలో వర్షాలు పడుతూనే ఉన్నాయి. అకాల వర్షాల కారణంగా రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. పంటలు కోతలకు వచ్చిన సమయంలో వర్షాలు పడటం వల్ల తీవ్రంగా నష్టపోతున్నారు. ఈదురు గాలులతో కూడిన వడగళ్ల వాన కారణంగా అయ్యవారిపల్లి, వెలుగొమ్మల గ్రామాల్లో 300 ఎకరాల వరి పంటనష్టం సంభవించింది. 412 మంది అన్నదాతలు నష్టాలపాలయ్యారు. ఆ గ్రామాల్లోనే 8 ఎకరాల్లో మొక్కజొన్న, మరో 8 ఎకరాల్లో మామిడి తోట దెబ్బతింది. పంటలు చేతికి వచ్చే సమయంలో ఇలా జరగటంతో రైతులు కన్నీరు మున్నీరు అవుతున్నారు. ప్రభుత్వ సాయం కోసం ఎదురు చూస్తున్నారు.

# 10వ తరగతి విద్యార్థులకు అలెర్ట్..!!

**(మొదటిపేజీ తరువాయి)** ఉంటుంది. దీంతో, వారు తమ ఫలితాల పీడీఎఫ్ కాపీని పొందగలుగుతారు. పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తమ స్కూల్ లాగిన్ ద్వారా ఫలితాలను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. లీప్ యాప్ లో ఉపాధ్యాయులు, విద్యార్థులకు ప్రత్యేక లాగిన్‌లు ఏర్పాటు చేసి ఉన్నాయి. ఈ విధంగా, డిజిటల్ పద్ధతులను వినియోగంలోకి తీసుకొచ్చి విద్యార్థులకు ఫలితాలు తెలుసుకోవడం సులభతరం చేసిన విద్యాశాఖ చర్యలు అభినందనీయం.

## సైబర్ దొంగను పట్టుకుని..

# రూమ్‌లో పెట్టుకున్న పోలీసులు..

**దొంగలను, నేరస్తులను పట్టుకోవడం పోలీసుల పని. మరి పట్టుకున్న దొంగ పారిపోతే ! పోలీసులే.. మరో పోలిస్టేషన్‌లో ఫిర్యాదు చేయాల్సి వచ్చింది. పోలీసులే... పోలీసులకు ఫిర్యాదు చేయడమేంటి అనుముంటున్నారా అవును ఇది నిజం.. ఢిల్లీ తెలంగాణ భవన్‌లో జరిగింది ఈ ఘటన.**

దేశవ్యాప్తంగా అమాయక ప్రజలను మోసం చేస్తూ ఆన్ లైన్‌లో డబ్బులు దోచేస్తూ సైబర్ నేరాలకు పాల్పడుతున్న వారికి ఉత్తరాది రాష్ట్రాలు ఢిల్లీ, యూపీ, హర్యానా కేర్ ఆఫ్ అడ్రస్‌గా ఉన్నాయి. ఆన్ లైన్ మోసాల కేసు దర్యాప్తులో భాగంగా ఢిల్లీ వచ్చిన ఏడుగురు తెలంగాణ సైబర్ వింగ్ పోలీసులు ఆదివారం ఒక సైబర్ నేరగాడు దినేష్ కుమార్‌ను అరెస్ట్ చేశారు. అదుపులోకి తీసుకుని హైదరాబాద్ తీసుకెళ్లాల్సి ఉన్న నేపథ్యంలో రాత్రి బస కోసం తెలంగాణ భవన్‌కు




తీసుకువచ్చారు. మాములు ప్రొటోకాల్ ప్రకారం స్థానిక పోలిస్టేషన్‌లో సమాచారం ఇచ్చి.. కోర్టు ద్వారా ట్రాన్సిట్ రిమాండ్ తీసుకుని నిందితులను తరలించాలి. కానీ అరెస్ట్ చేసిన సైబర్ నేరస్తుడిని తమ రూం 403 లోనే ఉంచుకొని నిద్రపోయారు తెలంగాణ పోలీసులు. తెల్లవారు జామున 1:45 కి పోలీసుల కళ్లుగప్పి నిందితుడు దినేష్ కుమార్ తప్పించుకున్నాడు. దీంతో తప్పించుకున్న సైబర్ నేరస్తుడిని బొట్టుకునేందుకు ఢిల్లీ పార్లమెంట్ స్ట్రీట్ పోలీసులకు ఫిర్యాదు చేశారు తెలంగాణ పోలీసులు. సైబర్ నేరస్తుడిని రాత్రి సమయంలో తమతో ఎందుకు ఉంచుకోవాల్సి వచ్చిందో వివరణ ఇవ్వాలని కోరారు అక్కడి పోలీసులు. సీసీ ఫుటేజీ పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. గతంలో కూడా ఢిల్లీ, యూపీ, హర్యానాల్లో అరెస్ట్ చేసిన సైబర్ నేరస్తులను.. ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో తమకు కేటాయించిన రూముల్లో పెట్టుకున్న సందర్భాలు అనేకం ఉన్నాయి. గతంలోనూ తెలంగాణ భవన్ 4 వ ఫ్లోర్ నుంచి దూకి పరారయ్యేందుకు ప్రయత్నించి సైబర్ నేరస్తుడు గాయపడ్డాడు. వీవీఐపీలు, ప్రజా ప్రతినిధులు, తెలుగు ప్రజలు ఉండే భవన్‌కి పోలీసులు నేరస్తులను తీసుకురావడంపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు తెలంగాణ, ఏపీ భవన్ అధికారులు.

# కలిసి నడుద్దాం..

**(మొదటిపేజీ తరువాయి)**

ప్రణాళికలకు కలిసి పనిచేద్దామని పిలుపునిచ్చారు.



**తెలంగాణలో పెట్టుబడులకు అనుకూల వాతావరణం...** తెలంగాణ రాష్ట్రంలో సులభతర పారిశ్రామిక విధానం, స్థిరమైన పాలన, ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు ఉన్నాయని జపాన్ కంపెనీలకు సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. హైదరాబాద్ కేంద్రంగా ఉత్పత్తులు తయారు చేసి భారత మార్కెట్‌తో పాటు ఇతర దేశాలకు ఎగుమతులు చేయవచ్చని జపాన్ కంపెనీలకు సూచించారు. దీంతో తెలంగాణ-జపాన్ సంబంధాలు మరింత బలపడతాయని, ఒసాకా బేలో ఉదయించే సూర్యోదయంలా కొత్త అధ్యాయం తెలంగాణలో ప్రారంభమవుతోందని సీఎం అన్నారు. ఒసాకాతో పాటు ప్రపంచంతో కలిసి నవ ప్రపంచాన్ని నిర్మిద్దామని పిలుపునిచ్చారు. తెలంగాణ ఇప్పటికే ఐటీ, బయోటెక్నాలజీ రంగాల్లో ప్రత్యేక గుర్తింపు సాధించిందని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. తెలంగాణలో ఎలక్ట్రానిక్స్, ఏరోస్పేస్, టెక్స్టైల్స్ రంగాల్లో పెట్టుబడులకు అనుకూల వాతావరణం ఉందని పేర్కొన్నారు. హైదరాబాద్ సమీపంలో 30 వేల ఎకరాల్లో 'ఫ్యూచర్ సిటీ' నిర్మాణంలో ఉందని, ఇది ఎకో, ఎనర్జీ, స్మార్ట్ మొబిలిటీ, సర్క్యులర్ ఎకానమీ ఆధారంగా రూపుదిద్దుకుంటోందన్నారు. ఈ సిటీలో మారుబెని కార్పొరేషన్‌తో కలిసి ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రాజధాని సమీపంలో ఓడరేవులతో అనుసంధానించేలా డ్రై పోర్ట్ ఏర్పాటు చేయనున్నట్టు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఇది ఎగుమతులకు మార్గాన్ని వేగవంతం చేస్తుందని వెల్లడించారు. మూసీ నది పునరుజ్జీవన ప్రాజెక్టులో భాగంగా నది తీరాన్ని అర్బన్ గ్రీన్‌వేగా అభివృద్ధి చేసేందుకు టోక్యో, ఒసాకా నగరాల నుండి ఎంతో నేర్చుకోవాల్సి ఉందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. నైపుణ్య శిక్షణతో పాటు క్రమశిక్షణకు అద్దంపట్టేలా రాష్ట్ర ప్రభుత్వం యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్శిటీని ఏర్పాటు చేసిందని ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్ తెలిపారు. ఈ యూనివర్సిటీ రాష్ట్రంలో ఉపాధి అవకాశాలను పెంచడంలో కీలకంగా నిలుస్తుందని ఆయన వివరించారు.

## మహర్షి కోరికతో వెలిసిన...

# వరాహ స్వామి..

**కమాన్ పూర్ క్షేత్ర చరిత్ర..**


**లోక కళ్యాణం కోసం శ్రీ మహావిష్ణువు పది అవతారాలు ఎత్తారని హిందువుల నమ్మకం. ఈ దశవతారాల్లో వరాహ అవతారం ప్రసిద్ధమైనది .మన తెలుగు రాష్ట్రాల్లో ఆది వరాహ స్వామి దేవాలయాలు చాలా అరదుగా ఉన్నయి. చాలా ప్రత్యేకంగా చెప్పుకోదగినవి ..ఒకటి తిరుమల కాగా,ఇంకోటి కమానపూర్. ఈరోజు ఆ ఆలయ విశిష్టత గురించి తెలుసుకుందాం..!**

దశావతారాలలో మూడవ అవతారం వరాహావతారం ఈ .వరాహ అవతారం లో జల ప్రళయం లో చిక్కుకున్న ఈ భూమండలాన్ని తన కోరల మీద అదిదేవుడు రక్షించాడని పురాణాలూ చెబుతున్నాయి. మహాలక్ష్మిని సంబోధించే "శ్రీ" పదాన్ని చేర్చి శ్రీ వరాహమూర్తి అని ఈ అవతార మూర్తిని స్మరిస్తారు. దశావతారాలలో మూడవ అవతారం వరాహావతారం ఈ .వరాహ అవతారం లో జల ప్రళయం లో చిక్కుకున్న ఈ భూమండలాన్ని తన కోరల మీద అదిదేవుడు రక్షించాడని పురాణాలూ చెబుతున్నాయి. మహాలక్ష్మిని సంబోధించే "శ్రీ" పదాన్ని చేర్చి శ్రీ వరాహమూర్తి అని ఈ అవతార మూర్తిని స్మరిస్తారు. కలియుగ ప్రారంభంలో శ్రీ వారు లక్ష్మి దేవిని వెతుక్కుంటూ వైకుంఠం నుంచి భూమికి దిగి వచ్చినప్పుడు వరాహస్వామి ఆయనకు ఆశ్రయమిచ్చారని ఓ పురాణం కథనం. అందుకు ప్రతిగా తిరుమలను సందర్శించే భక్తులు తొలుత వరాహస్వామి ని దర్సించాకే తనను దర్శిస్తారని శ్రీనివాసుడు వరమిచ్చారట. కలియుగ ప్రారంభంలో శ్రీ వారు లక్ష్మి దేవిని వెతుక్కుంటూ వైకుంఠం నుంచి భూమికి దిగి వచ్చినప్పుడు వరాహస్వామి ఆయనకు ఆశ్రయమిచ్చారని ఓ పురాణం కథనం. అందుకు ప్రతిగా తిరుమలను సందర్శించే భక్తులు తొలుత వరాహస్వామి ని దర్సించాకే తనను దర్శిస్తారని శ్రీనివాసుడు వరమిచ్చారట. ఇక వరాహస్వామి పెద్దపల్లి జిల్లా కమానపూర్ గ్రామంలో ఒక బండ రాయి పైన చిన్న ఎలుక ఆకారం లో స్వామి వెలిసాడు . అంతేకాదు ఇక్కడ వరాహస్వామి నడిచి వచ్చిన పాదాల ఆనవాళ్ళు కూడా పక్కనే ఉన్న మరో బండ పైన దర్శనం ఇస్తాయి. ఇక వరాహస్వామి పెద్దపల్లి జిల్లా కమానపూర్ గ్రామంలో ఒక బండ రాయి పైన చిన్న ఎలుక ఆకారం లో స్వామి వెలిసాడు . అంతేకాదు ఇక్కడ వరాహస్వామి నడిచి వచ్చిన పాదాల ఆనవాళ్ళు కూడా పక్కనే ఉన్న మరో బండ పైన దర్శనం ఇస్తాయి. స్వామివారిని దర్శించుకోవాలంటే కరీంనగర్ నుంచి గోదావరి ఖనికి కమాన్ పూర్ మీదుగా వెళ్లే ప్రత్యేక బస్ లు ఉంటాయి . కరీంనగర్ నుండి కమానపూర్ మీదుగా పెద్దపల్లి బస్ లు వెళ్తాయి . ఇక ఈ దేవాలయానికి దగ్గరగా ఉన్న రైల్వే స్టేషన్ పెద్ద పల్లి . అక్కడి నుండి ఈ దేవాలయనికి ఆటో లు ,బస్సుల్లో కూడా చేరుకోవచ్చు. స్వామివారిని దర్శించుకోవాలంటే కరీంనగర్ నుంచి గోదావరి ఖనికి కమాన్ పూర్ మీదుగా వెళ్లే ప్రత్యేక బస్ లు ఉంటాయి . కరీంనగర్ నుండి కమానపూర్ మీదుగా పెద్దపల్లి బస్ లు వెళ్తాయి . ఇక ఈ దేవాలయానికి దగ్గరగా ఉన్న రైల్వే స్టేషన్ పెద్ద పల్లి . అక్కడి నుండి ఈ దేవాలయనికి ఆటో లు ,బస్సుల్లో కూడా చేరుకోవచ్చు. స్థల పురాణం ప్రకారం సుమారు 600 సంవత్సరాల క్రితం ఒక మహర్షి తపస్సు చేయగా ఆయన కలలో స్వామి వారు కనిపించి ఏమి కావాలని కోరగా అప్పుడు మహర్షి ఇక్కడే కొలువై ఎలాంటి ఆపదలు రాకుండా కాపాడాలని కోరారట. దీంతో స్వామి వారు ఒక బండరాయి లో వెలిసినట్లు శాసనాలు ద్వారా తెలుస్తోంది. ఇక్కడ స్వామి వారు బయటే ఉంటారు. ఎలాంటి మందిరం కాని గోపురం కానీ ఉండదు. స్థల పురాణం ప్రకారం సుమారు 600 సంవత్సరాల క్రితం ఒక మహర్షి తపస్సు చేయగా ఆయన కలలో స్వామి వారు కనిపించి ఏమి కావాలని కోరగా అప్పుడు మహర్షి ఇక్కడే కొలువై ఎలాంటి ఆపదలు రాకుండా కాపాడాలని కోరారట. దీంతో స్వామి వారు ఒక బండరాయి లో వెలిసినట్లు శాసనాలు ద్వారా తెలుస్తోంది. ఇక్కడ స్వామి వారు బయటే ఉంటారు. ఎలాంటి మందిరం కాని గోపురం కానీ ఉండదు.

## క్యారకల్ - ఐకామ్ భాగస్వామ్యంతో

# అత్యాధునిక చిన్న ఆయుధాల తయారీ కేంద్రం ప్రారంభం

దేశ రక్షణ రంగంలో కీలక పాత్ర పోషించే ప్రపంచ శ్రేణి చిన్న ఆయుధాల తయారీ కేంద్రాన్ని మేఘా ఇంజనీరింగ్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్ (MEIL) గ్రూప్ సంస్థ ఐ




కామ్ సోమవారం ప్రారంభించింది. ఐ కామ్ సమీకృత ఇంజనీరింగ్ విభాగం ఆవరణలో ఈ ఆయుధ తయారీ కేంద్రాన్ని ఐ కామ్ టెలీ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ సుమంత్ పాతూరు, క్యారకల్ సిఈఓ హమద్ అల్ అమెరి సంయుక్తంగా ప్రారంభించారు. మేకిన్ ఇండియా, ఆత్మనిర్భర్ భారత్‌లో భాగంగా ఇక్కడ తయారయ్యే ఆయుధాలు భారత సాయుధ దళాలు, సెంట్రల్ ఆర్మ్‌డ్ పోలీస్ ఫోర్సెస్ (CAPFS), సాయుధ బలగాలు, రాష్ట్ర పోలీస్ బలగాలు, SPG వంటి సంస్థల కీలక అవసరాలను తీరుస్తాయి. అలాగే క్యారకల్ సంస్థ ప్రపంచంలోని వివిధ దేశాలకు ఆయుధాల్ని ఎగుమతి చేసేందుకు హైదరాబాద్‌లోని ఆయుధ తయారీ కేంద్రం ఉపయోగపడుతుంది. యూఏఈ సంస్థ భారత దేశానికి తొలిసారి చిన్న ఆయుధాల తయారీకి సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిస్తోంది. ఈ సందర్భంగా ఐకామ్ టెలీ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ సుమంత్ పాతూరు మాట్లాడుతూ ఈ కర్మాగారం భారతదేశ రక్షణ దళాలకు తమ తిరుగులేని నిబద్ధత, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఆత్మనిర్భర్ భారత్ దృష్టిపై మా నమ్మకానికి నిదర్శనంగా నిలుస్తుందన్నారు. ఐకామ్‌లో, దేశంతో పాటు ప్రపంచానికి ఉపయోగపడే విధంగా ఆయుధాలను తయారు చేస్తున్నామని తెలిపారు. తమ ఆయుధ తయారీ కేంద్రం కారకల్‌తో చారిత్రాత్మక సాంకేతిక బదిలీ (టి ఓ టి ) ఒప్పందం కింద అత్యాధునిక సమగ్ర శ్రేణి ఆయుధాల తయారీ కేంద్రంగా పనిచేస్తుందని... ఇది యూఏఈ-భారతదేశ రక్షణ సహకారంలో ఒక మైలురాయిని సూచిస్తుంది అన్నారు. విశ్వసనీయ, దూరదృష్టి గల భాగస్వామి క్యారకల్‌తో కలిసి, మేము ప్రపంచ స్థాయి ఆయుధాలను మాత్రమే కాకుండా, ధైర్యమైన, స్వయం-సమృద్ధి గల భారతదేశాన్ని నిర్మిస్తున్నామని అన్నారు. నూతన ఆయుధ తయారీ కేంద్రం భారత దేశ ఆత్మనిర్భర్ భారత్, మేక్ ఇన్ ఇండియా ప్రయాణంలో ఒక మూలస్తంభం, ఇది ప్రపంచ సాంకేతికతను మన దేశ నైపుణ్యంతో మిళితం చేస్తుందని చెప్పారు. ఇది కారకల్ అంతర్జాతీయ కార్యక్రమాలకు మద్దతు ఇస్తుంది, భారతదేశాన్ని విశ్వసనీయమైన ప్రపంచ రక్షణ ఉత్పత్తి కేంద్రంగా బలోపేతం చేస్తుంది అని సుమంత్ అన్నారు. క్యారకల్ సి ఈ ఓ హమద్ అల్ అమెరి మాట్లాడుతూ ఐ కామ్ క్యారకల్ చిన్న ఆయుధాల తయారీ కేంద్రం ప్రారంభం భారతీయ మార్కెట్ , రక్షణ పరిశ్రమకు మద్దతు ఇవ్వడానికి తమ ప్రయత్నాలలో ఒక మైలురాయిని సూచిస్తుంది అన్నారు. ఐకామ్ ప్రపంచ స్థాయి తయారీ నైపుణ్యం, జాతీయ స్వావలంబన పట్ల బలమైన నిబద్ధత కలిగిన అత్యంత సమర్థవంతమైన, విశ్వసనీయమైన భాగస్వామి అని నిరూపించబడింది అని అమెరి చెప్పారు ."యూఏఈ నుండి భారతదేశానికి జరిగిన మొట్టమొదటి చిన్న ఆయుధాల సాంకేతిక బదిలీ వల్లే ఐకామ్, క్యారకల్ ఆయుధ తయారీ కేంద్రం ప్రారంభం సాధ్యమైంది. ఈ కర్మాగారం ప్రధాన మంత్రి మోదీ 'మేక్ ఇన్ ఇండియా' చొరవకు, మా నిబద్ధతకు నిదర్శనం. ఈ కేంద్రం ఏర్పాటు ద్వారా భారత దేశ రక్షణ వ్యవస్థలో మా పాత్రను మరింతగా పెంచుతున్నందుకు గర్విస్తున్నాము అని" అమెరి అన్నారు.

### వక్ఫ్ బిల్లు సవరణకు వ్యతిరేకంగా శాంతియుత ర్యాలీని
# విజయవంతం చేయండి

గోరంట్ల ఏప్రిల్ 21 సూర్య న్యూస్: పట్టణంలో వక్ఫ్ బిల్లు సవరణకు వ్యతిరేకంగా ఈ నెల 25 న శుక్రవారం తలపెట్టిన శాంతియుత ర్యాలీనీ ముస్లిం మైనార్టీలు ప్రతి ఒక్కరూ



పాల్గొని, విజయవంతం చేయాలని కోరారు,అలాగే అనుమతి ఇవ్వాలని సీఐ బోయ శేఖర్ కు మైనార్టీలు వినతి పత్రం అందజేశారు,ఈనెల 25న గోరంట్ల మండల ముస్లిం మైనారిటీల ఆధ్వర్యంలో గోరంట్ల పట్టణంలో వక్ఫ్ బిల్లు సవరణకు వ్యతిరేకంగా తలపెట్టిన శాంతియుత ర్యాలీకి గోరంట్ల మండల సీఐ బోయ శేఖర్ ని అనుమతి కోరుతూ వినతి పత్రం అందజేశారు, ఈ కార్య క్రమంలో ముతవల్లి మిలిట్రీ ఫక్రోద్దీన్,మైనార్టీ నాయకులు షేక్ అజ్మతుల్లా, రఫీక్,జహీర్,నిసార్,నబీ రసూల్,అన్వర్ సాబ్ తదితరులు పాల్గొన్నారు.

### చంద్రబాబు 75 పుట్టినరోజు సందర్భంగా
# మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు

**భారీగా తరలివచ్చిన నాయకులు, కార్యకర్తలు 406 మంది రక్తదానం**

జగ్గంపేట ఏప్రిల్ 21 సూర్య న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు 75వ పుట్టినరోజు వేడుకలు జగ్గంపేట



ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా అంబరాన్నంటిన సంబరాలు అర్ధరాత్రి 12 గంటలకు వేలాదిమంది జన సందోహంతో కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఉదయం 8 గంటలకు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మెగా రక్తదాన శిబిరం ప్రారంభించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ దంపతులు, నవీన్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూ యువతకు స్ఫూర్తి ప్రదాత చంద్రబాబు అని ఒక విజనరీతో ఈ రాష్ట్రాన్ని పరిపాలిస్తున్న ఆయన ఎంతోమందికి ఆదర్శమని అన్నారు. 75 సంవత్సరాల నవ యువకుడు చంద్రబాబు అని ఏప్రిల్ 20వ తేదీ చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించదగ్గ రోజు అని ఈరోజు చంద్రబాబు పుట్టినరోజు ఒక పండగ రోజుగా జగ్గంపేట నియోజకవర్గంలో ఆహ్లాదకరమైన వాతావరణంలో పుట్టిన రోజు కార్యక్రమాలు నిర్వహించడమే కాకుండా మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి ఎన్టీఆర్ ట్రస్ట్ కు 406 మంది రక్తదానం చేసి చంద్రబాబుపై అభిమానాన్ని చాటుకున్నారని ఎమ్మెల్యే నెహ్రూ అన్నారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట నియోజకవర్గంలోని నాలుగు మండలాల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు రక్తదాతలు మరియు ప్రజా హక్కుల న్యాయ పోరాట సంఘం సెక్రటరీ డి. రాజు, జాయింట్ సెక్రెటరీ పి.అశోక్, పాల్గొన్నారు .

### ధరణిలో పెండింగ్ సమస్యలు
# త్వరితగతిన పరిష్కరించాలి

**కలెక్టర్ కు వినతిపత్రం అందించిన సిపిఎం మండల కమిటీ**


మణుగూరు ఏప్రిల్ 21 సూర్య న్యూస్: గత ప్రభుత్వం తీసుకువచ్చిన ధరణి పోర్టల్ నెలకొన్న పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిపిఎం మండల కమిటీ



ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ జితేష్. వి పాటిల్ కు వినతిపత్రాన్ని అందించారు. సోమవారం కిన్నెర కళ్యాణ మండపంలో భూ భారతి చట్టం–2025 గురించి రైతులకు అవగాహన కల్పించేందుకు వచ్చిన కలెక్టర్ ను మర్యాద పూర్వకంగా కలిసి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల పరిధిలో ఉన్న రైతులు ధరణి పోర్టల్లోని పెండింగ్ సమస్యల వల్ల తీవ్ర ఇబ్బందులుపడుతున్నారన్నారు. ఈ సమస్యలను త్వరితగతిన పరిష్కరించి, రైతులకు న్యాయం చేయాలన్నారు. రైతులు భూములు కోల్పోయి, ఆదాయ వనరులు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. భూ భారతి చట్టాన్ని రైతులకు అనుకూలంగా, వారి హక్కులకు భంగం కలగకుండా అమలు చేయాలని కోరారు. సింగరేణి భూ నిర్వాసితులకు ప్యాకేజీతో పాటు ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్నారు. బిటిపిఎస్ రైల్వే లైన్ నిర్మాణం కోసం భూములు కోల్పోయిన కుటుంబాల సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. సీతారామ ప్రాజెక్టు నిర్మాణంలో భూములు కోల్పోయిన మణుగూరు రైతులకు న్యాయం చేయాలన్నారు. 1/70 చట్టాన్ని ఏజెన్సీ ప్రాంతాల్లో పకడ్బందిగా అమలు చేయాలన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని పేద ప్రజలకు ఉపాధి హామీ కూలి పనులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు నెల్లూరి నాగేశ్వరరావు, మండల కార్యదర్శి సత్రపల్లి సాంబశివరావు, గొడిశాల రాము తదితరులు పాల్గొన్నారు.

### ఉత్తమ ర్యాంకు సాధించిన...
# మట్టిలో మాణిక్యానికి డీటీవో సత్కారం

ఆలమూరు ఏప్రిల్ 21 సూర్య న్యూస్: ప్రభుత్వ పాఠశాలలో చదివి ప్రతిష్టాత్మకమైన జేఈఈ మెయిన్స్ పరీక్షా ఫలితాల్లో ఆలిండియా 374వ ర్యాంకు సాధించిన అంబేద్కర్



కోనసీమ జిల్లా ఆలమూరు మండలం చెముడులంక గ్రామానికి చెందిన అడపా వీర వినోద్ ను జిల్లా రవాణా శాఖ అధికారి(డిటీవో) సత్కరించారు. పేదింటి పేపర్ బాయ్ కుమారుడు ఇంత అద్భుత మైన ఫలితాలు సాధించారని పత్రికల్లో చూసిన డిటీవో ఆదివారం చెముడులంక ఆ విద్యార్థి ఇంటికి వచ్చారు. విద్యార్థి వినోద్ తో పాటు తల్లిదండ్రులు గోవిందు,నాగదేవిలను శాలువాలతో సత్కరించి అభినందించారు. భవిష్యత్తులో ఉన్నత చదువులు చదివి కుటుంబానికి అండగా నిలవాలని ఆయన సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో చదివి ఉన్నత ఫలితాలు సాధించడం ఎంతో అభినందనీయన్నారు. మేధావులంతా ప్రభుత్వ పాఠశాలలో చదివి ఉన్నతస్థాయికి చేరుకున్నారన్నారు. ఉన్నత చదువులు చదవే పేదింటి చిన్నారులంటే తనకెంతో ఇష్టమని అందుకునే అభినందించడానికి స్వయంగా వచ్చినట్లు డిటీవో శ్రీనివాస్ తెలిపారు.

# ర్యాలీ గ్రామంలో పలువురిని పరామర్శించిన బండా సంజీవ్

అంబేద్కర్ కోనసీమ /ఆత్రేయపురం ఏప్రిల్ 21 సూర్య న్యూస్: పలువురిని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు తనయుడు బండారు సంజీవ్ పరామర్శించారు. తెలుగుదేశం పార్టీ వెంట ఉంటూ పార్టీ గెలుపు బండారు సత్యానందరావు గెలుపు కోసం ఎంతగానో కష్టపడిన ఇంటిగుల బుజ్జి, ఐటీవల గుండెపోటుతో హఠాత్ మరణం చెందారు, అలాగే నామాల ఏసు హఠాత్ మరణం చెందారు, అయితే వీరు బండారు సత్యానందరావు అంటే ఎంతో ఆప్యాయత గౌరవం అలాంటి కార్యకర్తలు మరణించడంతో, ఎమ్మెల్యే సత్యానందరావు వివిధ కారణాల కారణంగా రాకపోయినా, కార్యకర్తను వెంటనే పరామర్శించాలని ఉద్దేశంతో తనయుడు బండారు సంజీవ్ ను పంపించి వారికి కుటుంబాలను పరామర్శించి ధైర్యం చెప్పారు. తెలుగుదేశం పార్టీ కూటమి నేతలంతా మీ కుటుంబానికి అండగా ఉంటారని, వారి పిల్లల భవిష్యత్తుకు






తగిన న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మద్దూరు సుబ్బారావు, ర్యాలీ గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, మెర్ల నాగయ్య, పెదం వెంకన్న, గుడెల నాగేంద్ర,జనసేన పార్టీ నాగేశ్వరరావు, ఇందుగుల సత్యనారాయణ, సత్తిబాబు, బండారు నాగరాజు, ప్రసాద్, శేఖర్, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా అప్పన్న దొర 25 వివాహ వార్షికోత్సవ వేడుకలు

**ఆశీస్సులు అందించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మణి దంపతులు**

జగ్గంపేట ఏప్రిల్ 21 సూర్య న్యూస్: జిల్లా తెలుగుదేశం పార్టీ విభిన్న ప్రతిభావంతుల అధ్యక్షులు, జగ్గంపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ మీడియా కోఆర్డినేటర్





మండపాక అప్పన్న దొర వెంకటలక్ష్మి దంపతుల 25వ రజితోత్సవ వివాహ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ముందుగా జగ్గంపేట శాసనస భ్యులు తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలి సభ్యులు జ్యోతుల నెహ్రూ, జగ్గంపేట కో–ఆపరేటివ్ సొసైటీ మాజీ అధ్యక్షురాలు జ్యోతుల మణి దంపతులు శుభాకాంక్షలు తెలియజేసి ఆశీస్సులు అందించారు. అనంతరం వారి కుమార్తె వరుపులసుమారిక దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా వివాహ వేడుకలు నిర్వహించి దండలు,బంగారు ఉంగరాలు మార్చించి కేక్ కట్ చేసి వివాహ వార్షికోత్సవ వేడుక నిర్వహించారు. నియోజకవర్గంలో ని ప్రముఖులు ఫోన్ ద్వారా, సోషల్ మీడియా ద్వారా శుభాకాంక్షలు తెలియజేసి అప్పన్న దొర వెంకటలక్ష్మి దంపతులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా అప్పన్నదొర మాట్లాడుతూ మా రజితోత్సవ వివాహ వేడుక సందర్భంగా మా అభిమాన నాయకుడు మా గురువు దైవం జ్యోతుల నెహ్రూ మణి పుణ్య దంపతుల ఆశీస్సులు తీసుకోవడం మా పూర్వజన్మ సుకృతం అని అన్నారు.

## సిఐటియు నుండి ఎఐటియుసిలోకి చేరికలు

గోరంట్ల ఏప్రిల్ 21 సూర్య న్యూస్ సిపిఐ జిల్లా కార్యాలయంలో సిపిఐ జిల్లా కార్యదర్శి వే మయ్య యాదవ్ ఆధ్వర్యంలో కమల్ భాషకు ఏఐటీయుసి కండువా కప్పి ఆహ్వానించారు, ఈ సంద ర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి



సీమ యాదవ్ మాట్లాడుతూ శ్రీ సత్యసాయి జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి కార్మిక సమస్యలు పరిష్కారం కోసం రాజీలేని పోరాటాలు నిర్వహించాలని పిలుపు నిచ్చారు, ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు సురేంద్ర చౌదరి, ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు, ఏఐటియుసి వర్కింగ్ ప్రెసిడెంట్ వినోద్ కుమార్, ఏ టియుసి జిల్లా నాయకులు రమేష్ ఏఐటిసి జిల్లా నాయకులు పాల్గొన్నారు.

### బెట్టింగ్,మత్తుపదార్థాలకు బానిసై జీవితాన్ని
# నాశనం చేసుకోవద్దు

**1వ పట్టణ సిఐ బి.మనోహర్**

గుంతకల్లు ఏప్రిల్ 21 సూర్య న్యూస్ : పట్టణం లో యువత ఆన్లైన్ బెట్టింగ్,క్రికెట్ బెట్టింగ్,మట్కా,గంజాయి, ఇతర మత్తు పానీయాలపై యువత బానిసై ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని, జిల్లా ఎస్పీ పి.జగదీష్,గుంతకల్లు డిఎస్పి శ్రీనివాస్, ఆదేశాల మేరకు 1వ పట్టణ పోలీస్ స్టేషన్ సిఐ బి. మనోహర్ సోమవారం ఒక ప్రకటనలో




తెలిపారు.ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ యువత ఎక్కువగా ఆన్లైన్ బెట్టింగ్ లకు పాల్పడుతూ ఈజీగా డబ్బులు వస్తాయనే ఆశతో లక్షల రూపాయలను బెట్టింగ్ లో పోగొట్టుకుంటున్నారు.అలాంటి పరిస్థితి మన గుంతకల్లు పట్టణం లో రాకూడదని దీనికి ప్రతి ఒక్కరూ కంకణ బాధ్యులై ఉండాలన్నారు.అలాగే సిటీ కల్చర్ లో గంజాయి కు యువత ఎక్కువగా బానిసై అనేక వ్యాధులకు గురిఅవుతూ ప్రాణాలను తీసుకుంటున్నారు.అలాంటి సంఘటన అనేకచోట్ల అలాంటి సంఘటనలు జరగకుండా ఉండటానికి ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. ముఖ్యంగా తల్లితండ్రులు వారి పిల్లలు స్మార్ట్ మొబైల్ ద్వారా ఏమేమి చేస్తున్నారో వారిపై నిఘా ఉంచి ఇలా బెట్టింగ్ ఇతర గంజాయి వ్యసనానికి పాల్పడితే అలాంటి వారిపై పోలీసులకు ఫిర్యాదు చేస్తే వారికి కౌన్సిలింగ్ ఇచ్చి వారికి వాటి గురించి అవగాహన కల్పిస్తామన్నారు.నిన్నటి రోజున హిందూపురంలో ఇలా ఓ యువకుడు బెట్టింగ్ భూతానికి బలై పోయాడని అలా ఎవ్వరూ కూడా తమ పిల్లలను కోల్పోవద్దని తెలిపారు.ఎవరైనా ఇలాంటి వాటికి బానిసలై ఉంటే వారి సమాచారం తెలిపితే వారికి కౌన్సిలింగ్ ఇస్తామన్నారు.అదే విధంగా చట్ట వ్యతిరేక కార్యకలాపాలు నిర్వహించిన వ్యక్తుల పైన చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటాము అని హెచ్చరించారు.

### వాట్సప్ గవర్నెన్స్ సేవలను
# వినియోగించుకోండి

**వాట్సాప్ గవర్నెన్స్ పై ప్రజల్లో అవగాహన కల్పించండి:జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**

కర్నూలు ఏప్రిల్ 21సూర్య న్యూస్: వాట్సప్ గవర్నెన్స్ సేవలను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.సోమవారం కలెక్టరేట్ సునయన



ఆడిటోరియంలో "ఏపీ ప్రభుత్వం వాట్సాప్ సేవలు" పోస్టర్ ను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకి అందచేస్తున్న వివిధ పౌర సేవలు మరింత చేరువ చేసే క్రమంలో వాట్సాప్ గవర్నెన్స్ ను "9552300009" నెంబర్ ద్వారా తీసుకురావడం జరిగిందని పేర్కొన్నారు. ఏప్రిల్ నెల 15వ తేది నుండి ఇంటివద్ద నుంచే పౌరసేవలు – "మనమిత్ర" వాట్సాప్ గవర్నెన్స్ ప్రారంభం అయ్యాయన్నారు.. ఈ వేదిక ద్వారా ప్రజలు ప ధృవపత్రాలు, లైసెన్సులు, పన్నుల చెల్లింపులు, బిల్లులు, దేవాలయ దర్శనాలు, పరీక్ష ఫలితాలు వంటి 250 కి పైగా సేవలను పొందవచ్చన్నారు.. అవినీతికి తావు లేకుండా వేగంగా సేవలు అందించేందుకు ఇది మరో ప్రగతిశీల చర్యగా నేటి సుపరిపాలనలో నిలవనుందన్నారు. ఈ సువర్ణావకాశాన్ని జిల్లా ప్రజలు అందరూ వినియోగించుకొని , తమకు కావలసిన పౌర సేవలను త్వరితగతిన పారదర్శకంగా పొందగలరని కలెక్టర్ కోరారు. వాట్సాప్ మెసేజ్ మాత్రమే కాదు, వాయిస్ మెసేజ్ ద్వారా కూడా సేవలు అందే విధంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారంగా మెరుగ్గా మెప్పుకోదగిన విధంగా వ్యవస్థ రూపొందించబడిందన్నారు. స్మార్ట్ఫోన్ లేని వారి కోసం ఎస్ఎంఎస్ ద్వారా సేవలు పొందే అవకాశాలు కూడా త్వరలోనే అందుబాటులోకి రానున్నాయన్నారు. ఆర్టీజీఎస్ వ్యవస్థ ద్వారా అన్ని శాఖల డేటాను అనుసంధానిస్తూ, ప్రతి పౌరుడి సమాచారం ఆధారంగా సేవలను అందించనున్నారన్నారు. %ు% కోడ్ ద్వారా ధృవపత్రాల నిజానిజాలను గుర్తించే సదుపాయం కూడా ఈ వేదికలో ఉంటుందన్నారు.. ప్రస్తుతం మనమిత్ర తెలుగు, ఇంగ్లీషు భాషల్లో అందుబాటులో ఉంది. త్వరలో మరిన్ని భాషల్లో సేవలు పొందేలా చర్యలు చేపడుతున్నారన్నారు. ఇక్కడు వెల్లి , సంబంధిత గృహ యజమానికి వాట్సప్ గవర్నెన్స్ పై అవగాహన కల్పిస్తూ కరపత్రములను అందించాలన్నారు. అదే విధంగా శక్తి యాప్, సైబర్ నేరాల పైన కూడా అవగాహన కల్పించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డా. బి. నవ్య, డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# జేఏసీ నిరసనతో...కిక్కిరిసిన కావలి పట్టణం

**వక్ఫ్ బోర్డ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా భారీ నిరసన ర్యాలీ...నల్ల దుస్తులు, నల్ల బ్యాడ్జీలు ధరించి నినాదాలు చేసిన జేఏసీ నాయకులు**

**పెద్ద ఎత్తున పాల్గొన్న పలు రాజకీయ పార్టీల మైనార్టీ నాయకులు, ముస్లిం సోదరులు**







నెల్లూరు ఏప్రిల్ 21సూర్య న్యూస్ : ముస్లిం మైనారిటీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రవేశపెట్టిన వక్ఫ్ బోర్డ్ సవరణ బిల్లుకు సీఎం చంద్రబాబు నాయుడు ప్రకటించిన మద్దతు ఉపసం హరించుకొని బిల్లు ఆగిపోయేలా కేంద్రంతో సంప్రదింపులు జరపాలని సభ్యులు డిమాండ్ చేశారు.మైనారిటీ ఆధ్వర్యంలో నగరంలో ముస్లిం మైనారిటీ ఆధ్వర్యంలో భారీ నిరసన ప్రదర్శన చేపట్టారు. నగరంలోని జండా చెట్టు నుంచి కావలి లోని ఆర్డీవో కార్యాలయం వరకు పెద్ద ఎత్తున ముస్లింలు నల్ల బ్యాడ్జీలు నల్ల చొక్కాలు ధరించి ర్యాలీ నిర్వహించారు.. వక్ఫ్ బోర్డ్ సభ్యులుగా ముస్లింలే ఉండాలంటూ ఆక్బర్డ్ బిల్లు ఒక నల్ల చట్టం అని తమ, డిమాండ్లు ఫ్లై కార్డులతో ప్రదర్శిం చారు.. తీవ్ర ఎండను సైతం లెక్కచేయకుండా ముస్లిం మైనారిటీ కదం తొక్కారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ ముస్లిం మైనారిటీలను మోసం చేసిన ఘనత చంద్రబాబుకే దక్కిందన్నారు. అధికారంలోకి తీసుకు రావడం ఎంత సులువు అధికారం నుంచి దింపేయడం ఎంత సులువొ మాకు తెలుసని చెప్పారు ఇకనైనా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అలాగే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బిల్లుపై మరోసారి పునర్ ఆలోచించాలని కోరారు. రాత్రికి రాత్రికి తీసుకువచ్చిన ఈ నల్ల చట్టాన్ని ముస్లిం సోదరులు అందరూ ఐక్యంగా అడ్డుకుంటామని చెప్పారు .ఈ కార్యక్రమంలో బోగోలు దగదర్తి అల్లూరు కావలి రూరల్ టౌన్ ప్రాంతాల ముస్లింలు ముస్లిం నాయకులు మహిళలు జేఏసీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### కార్యకర్తల సంక్షేమమే...

# టిడిపి ముఖ్యలక్ష్యం

**ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి**

**మాచర్ల/వెల్దుర్తి ఏప్రిల్ 21 సూర్య న్యూస్ :** కార్యకర్తల సంక్షేమమే టిడిపి ముఖ్య లక్ష్యమని మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి అన్నారు.వెల్దుర్తికి చెందిన



పాలపర్తి వీరప్పయ్యచారి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించగా, పార్టీ సభ్యత్వం తీసుకున్న కార్యకర్తగా ఉన్న ఆ కుటుంబానికి రూ. 5 లక్షల ప్రమాద భీమా ఇచ్చి, ఆ కుటుంబాన్ని పార్టీ ఆదుకుందని ఆయన పేర్కొన్నారు. సంబంధిత నగదు చెక్కును, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేష్ సంతకం చేసిన ఇన్సూరెన్స్ క్లయిమ్ ధ్రువ పత్రాన్ని స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మృతుని భార్య కృష్ణకుమారికి ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో వెల్దుర్తి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### మే 10 వ తేదీన జరిగే మెగా లోక్ అదాలత్‌ను

# సద్వినియోగం చేసుకోండి

**చింతలపూడి ఏప్రిల్ 21 సూర్య న్యూస్** మండలంలో స్థానిక జూనియర్ సివిల్ కోర్టులో మే 10,వ తేదీన జరిగే మెగా లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని



జూనియర్ సివిల్ జడ్జి సిహెచ్ మధు బాబు కోరారు.సోమవారం కోర్టు ఆవరణంలో న్యాయవాదులతో లోక్ అదాలత్ పై కార్య క్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగ్ కేసులు పరిష్కారానికి జాతీయ లోక్ అదాలత్ ను వినియోగించుకోవాలని సూచించారు. మెగా లోక్ అదాలత్ లో క్రిమినల్, సివిల్,బ్యాంక్ రికవరీ, చెక్ బౌన్స్ బిఎస్ఎన్ఎల్, రికవరీ కుటుంబ తగాదాలు మనోవర్తి,ప్రామిసరీ నోట్ కేసులు పరిష్కారం చేసుకో వచ్చని తెలిపారు. రాజీ చేసుకునే వారు ప్రతి రోజు ఫ్రీ లోక్ అదాలత్ సెట్టింగ్స్ నిర్వహిస్తున్నారు. కేసులు రాజీ చేసుకోవడం ద్వారా విలువైన సమయము డబ్బు ఆదా అవుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కే. మాణిక్యాల రావు న్యాయవాదులు కోర్టు సూపరిండెంట్ పి. గురవయ్య నాయుడు పాల్గొన్నారు.

### నగర పంచాయతీలో...

# డ్రైన్ల వ్యవస్థ అస్తవ్యస్తం



**చింతలపూడి ఏప్రిల్ 21 సూర్య న్యూస్ :** నగర పంచాయతీ పరిధిలో టి.నరసాపురం రోడ్డులో జైన్ డ్రిప్ షాప్ ఎదురుగా ( టీ నర్సాపురం నుండి బస్టాండ్ రోడ్డు వెళ్లే వద్ద )గత నెల రోజుల నుండి డ్రయిన్ పూడిపోయి రోడ్డుపై మురుగునీరు ప్రవహిస్తూ గతంలో గుంతలు పూడ్చిన చింతలపూడి నుండి టి.నర్సాపురం వెళ్లే రోడ్డు మురుగునీరు ప్రవాహం మూలంగా పెద్ద పెద్ద గుంతలు ఏర్పడ్డాయి. నగర పంచాయతీ పట్టించుకోక ఈ దుస్థితి ఏర్పడిందని వెంటనే నగర పంచాయతీ అధికారులు కల్పించుకొని డ్రైన్ పూడిక తీయించి రోడ్డు ప్రయాణికులకు సౌకర్యాలు మెరుగుపరచాలని సిపిఎం పట్టణ కార్యదర్శి ఎస్ సూర్య కుమార్ మున్సిపల్ అధికారులకు విజ్ఞప్తి చేశారు.

# ప్రశాంతంగా మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్ష

**నంద్యాల ఏప్రిల్ 21 సూర్య న్యూస్ :** జిల్లా వ్యాప్తంగా సోమవారం మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా, ఎటువంటి ఇబ్బందులు లేకుండా జరిగిందని జిల్లా విద్యాశాఖ



అధికారి సుధాకర్ రెడ్డి అన్నారు. ఆయన మాట్లాడుతూ మోడల్ స్కూల్ లో ఆరవ తరగతి ప్రవేశానికి జిల్లాలో 2948 మంది విద్యార్థులకు గాను 2583 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు, 365 మంది హాజరు కాలేదని తెలిపారు. త్వరలోనే ఫలితాలు వెల్లడబడుతాయని ప్రతిభ, రిజర్వేషన్ల ఆధారంగా సీట్లు భర్తీ జరుగుతుందన్నారు. నంద్యాల జిల్లాలో 21 పరీక్ష కేంద్రాల్లో పరీక్ష జరిగిందన్నారు. మహానంది మండలం తిమ్మాపురం గ్రామంలోని ఆంధ్రప్రదేశ్ ఆదర్శ పాఠశాలలు పరీక్షలు ప్రశాంతంగా జరిగినట్లు మండల విద్యాశాఖ అధికారి ఎంఈఓ తెలిపారు. మొత్తం 159 మంది విద్యార్థులు కాను 155 విద్యార్థులు పరీక్షకు హాజరైనట్లు తెలిపారు. ఆయన వెంట ప్రిన్సిపల్ కే లక్ష్మణరావు, వైస్ ప్రిన్సిపల్ పీర్ భాష, ఉపాధ్యాయులు నీలం వెంకటేశ్వర్లు, శరత్ కుమార్, నాగేశ్వరరావు, తిప్పన్న తదితరులు ఉన్నారు.

## భూసార పరీక్షలు మట్టి నమూనాల సేకరణ పై అవగాహన

**సీతారామపురం ఏప్రిల్ 21 సూర్య న్యూస్ :** మండలంలోని వ్యవసాయ సహాయకులకు భూసార పరీక్షలు మట్టి నమూనాల సేకరణలపై అవగాహన కల్పించామని మండల



వ్యవసాయ అధికారి పి.చెన్నారెడ్డి తెలిపారు. సోమవారం సీతారామపురంలోని రైతు భరోసా కేంద్రంలో ఈ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ప్రతి రెవెన్యూ గ్రామంలో ఖరీఫ్ 2025లో మట్టి నమూనాలను చేయడం జరుగుతుందని, మండలానికి 420 మట్టి నమూనాలను సేకరించేలా లక్ష్యాన్ని నిర్దేశించినట్లు ఆయన తెలిపారు. భూసార పరీక్షల వలన నేలలో నత్రజని, భాస్వరం, పొటాషియం ఎంత మేర లభ్యమవుతుందో రైతులు తెలుసుకోవచ్చని తెలిపారు. సూక్ష్మ పోషకాలు ఎంత మేరకు నేలలో ఉన్నాయో తెలుసుకొని వాటికి అనుగుణంగా ఎరువుల యాజమాన్యం పాటించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ సాంబశివయ్య, వీఏఏ లు పాల్గొన్నారు.

# పిజిఆర్ఎస్ లాగిన్‌లో వచ్చిన అర్జీలను ఎప్పటికప్పుడు చూడాలి

**సీఎమ్ఓ కార్యాలయం నుండి వచ్చిన అర్జీల పరిష్కారంలో జాప్యం చేయకూడదు:జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**

**కర్నూలు ఏప్రిల్ 21సూర్య న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో భాగంగా లాగిన్ లో వచ్చిన అర్జీలను ఎప్పటికప్పుడు చూడాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ – పిజిఆర్ఎస్) లో భాగంగా కలెక్టర్ ప్రజల నుండి వినతులను స్వీకరించారు.ఫిర్యాదుల స్వీకరణ అనంతరం కలెక్టర్ ఫిర్యాదుల పరిష్కారంపై అధికారులతో సమీక్షించారు..పిజిఆర్ఎస్ లాగిన్ లో వచ్చిన అర్జీలను ఎప్పటికప్పుడు చూడాలని, అదే విధంగా రీఓపెన్ అయిన అర్జీలపై కూడా ప్రత్యేక దృష్టి సారించి నాణ్యతతో పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.. జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయం లాగిన్ లో 14 రోజుల నుండి 2 అర్జీలు, 15 రోజుల నుండి 1 అర్జీ, సిడిపిఓ, కర్నూలు వద్ద 11 రోజుల నుండి 2 అర్జీలు, తహసిల్దార్, కర్నూలు అర్బన్ వద్ద 14 రోజుల నుండి 1 అర్జీ ఉన్నా, వాటిని ఇంతవరకు ఓపెన్ చేయలేదని కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు... లాగిన్ లో




వచ్చిన అర్జీలను ఎప్పటికప్పుడు చూడాలని చెప్పినప్పటికీ నిర్లక్ష్యం వహించడం తగదని కలెక్టర్ పేర్కొన్నారు.. అదే విధంగా రీ ఓపెన్ అయిన వాటిలో డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే, కర్నూలు వారి వద్ద ఎక్కువ పెండింగ్ లో ఉన్నాయని, వాటిని త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కర్నూలు ఆర్డీఓ ను ఆదేశించారు. సిఎంఓ గ్రీవెన్స్ లకు సంబంధించి పెండింగ్ లో ఉన్న అర్జీలను వేగవంతంగా పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. ఆదోని సబ్ కలెక్టర్ వద్ద 23, కర్నూలు ఆర్డీఓ వద్ద 20, పత్తికొండ ఆర్డీఓ వద్ద 11, సర్వే ఏడి వద్ద 5, డిఆర్డిఏ పిడి, మెప్మా పిడి ల వద్ద 2, దేవాదాయశాఖ, విద్యా శాఖ , అటవీశాఖ, డిపిఓ, డ్వామా, హౌసింగ్ ల వద్ద 1 అర్జీ చొప్పున పెండింగ్ లో ఉన్నాయన్నారు.. సిఎంఓ గ్రీవెన్స్ లు పెండింగ్ ఉండకూడదని, ఎప్పటికపుడు పరిష్కారం చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ అంశం పై ఒక సమీక్ష ఏర్పాటు చేయాలని కలెక్టర్ డిఆర్ఓ ను ఆదేశించారు.కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### మూతపడ్డ పాఠశాలను నూతనంగా...

# ప్రారంభించిన ఎమ్ఈఓ

**మహబూబాబాద్ ఏప్రిల్ 21 సూర్య న్యూస్:** బయ్యారం మండలం కొత్తూరు హెచ్ సి,కొత్త ఇర్సులాపురం గ్రామంలో సుమారు ఏడు సంవత్సరాల నుండి పిల్లలు లేక మూతపడ్డ



పాఠశాలను సోమవారం బయ్యారం మండల ఎమ్ఈఓ దేవేంద్ర చారి చేతుల మీదుగా ప్రారంభించారు. నూతనంగా 23 మంది విద్యార్థులతో ఆ పాఠశాల పునః ప్రారంభమైంది. ప్రభుత్వ అధ్యాపకులు బాణోత్ రాజు,బేబీ దంపతులు తమ సోషల్ సర్వీస్ లో భాగంగా మండల ఎంఈఓ ని కో ఆర్డినేషన్ చేసుకొని గ్రామాలలో పిల్లలకు ప్రభుత్వ పాఠశాలల ప్రాముఖ్యతను వివరిస్తు సుమారు రెండు వారాలు డోర్ టు డోర్ ప్రచారం చేసి విద్యార్థుల ఇంటికి వెళ్లి పిల్లలను పాఠశాలలో చేర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు భద్రు నాయక్, ఇరుసులాపురం ఎచ్ఎమ్ శోభన్,రాజు, రామకృష్ణ ,గోవర్ధన్, వెంకటేశ్వర్లు, బేబీ,గ్రామ పెద్దలు ఐలన్న,వీరన్న కృష్ణ,నరేష్, లింగన్న,లివిన్ విజయ,అరుణ, మైబుబ్ తదితరులు పాల్గొన్నారు.

### దామిశెట్టి శ్రీనివాస్ నాయుడు అంత్యక్రియలో పాల్గొన్న

# మాజీ ఎమ్మెల్యే ,ఎమ్మెల్సీ

**కావలి ఏప్రిల్ 21 సూర్య న్యూస్** కావలి నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దామిశెట్టి శ్రీనివాసులు నాయుడు అకాలమరణం చెందినందున కావలి పట్టణం



వాయునందన ప్రెస్ రోడ్ 37వ వార్డులోని దామిశెట్టి శ్రీనివాసులు నాయుడు నివాసంలోని వారి పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, అంతిమ యాత్రలో పాల్గొన్న కావలి నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మరియు మాజీ శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డిఆదివారం ఉదయం దామిశెట్టి శ్రీనివాస్ నాయుడు గుండెపోటు తో హఠాన్ మరణం చెందడం విషయం తెలుసుకున్న వైఎస్ఆర్సిపి అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి వారి కుమారుడైన దామిశెట్టి సుధీర్ నాయుడు ను చరవాణి ద్వారా పరామర్శించారు.సోమవారం సర్వాయిపాలెంలో దామిశెట్టి శ్రీనివాస్ నాయుడు సొంత గ్రామంలో అంత్యక్రియలు జరుగునున్న నేపథ్యంలో పలువురు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు ఆయన అంత్యక్రియలో పాల్గొన్నారు. మద్దురపాడు లోని డిపిఎస్ కళాశాల ను నిర్మాణం చేసి ఎంతోమందికి విద్యను అందించిన ఘనత దామిశెట్టి కుటుంబానికి చెందుతుంది. అలాగే విషయం తెలుసుకున్న రెడ్ క్రాస్ మాజీ చైర్మన్ మరియు ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి దామశెట్టి కుటుంబాన్ని పరామర్శించి అంత్యక్రియల్లో పాల్గొన్నారు.

### అంగన్‌వాడీ కేంద్రంలో...

# గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

**మహానంది ఏప్రిల్ 21 సూర్య న్యూస్ :** మండలంలోని గాజులపల్లి గ్రామం ఎస్సీ కాలనీ అంగన్వాడి కేంద్రం 2 లో అంగన్వాడీ టీచర్ కె.లక్ష్మీ నారాయణమ్మ ఆధ్వర్యంలో



చిన్నారులకు గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. సోమవారం ఆమె మాట్లాడుతూ.. తమ అంగన్వాడి కేంద్రంలో విద్యాభ్యాసం పూర్తి చేసుకున్న పదిమంది చిన్నారులను, డిపీఈపీ పాఠశాలలో ఒకటవ తరగతి విద్యాభ్యాసం కొరకు చేర్పించడం జరిగిందన్నారు. ఇక్కడ విద్యాభ్యాసం పూర్తి చేసుకున్న చిన్నారులకు పట్టాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. గ్రాడ్యుయేషన్ డే సందర్భంగా చిన్నారులకు ప్రత్యేకంగా టోపీలు తయారు చేయించి శుభాకాంక్షలు తెలిపారు. అంగన్వాడి కేంద్రంలోని చిన్నారులకు పౌష్టిక ఆహారంతో పాటు, ఆటపాటలతో కూడిన విద్య బోధన అందిస్తున్నామని తెలిపారు.మూడు నుంచి ఐదు సంవత్సరాలలోపు చిన్నారులందరిని అంగన్వాడీ కేంద్రంలో చేర్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో డిపిఈపి పాఠశాల ఉపాధ్యాయులు, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

### చంద్రబాబు జన్మదిన సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన

# బలుసు దంపతులు

**దేవరపల్లి ఏప్రిల్ 21సూర్య న్యూస్** మండల పరిధిలో ని పల్లంట్లగ్రామం శ్రీశ్రీశ్రీ రాజరాజేశ్వరి సమితి శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి ఆలయ కమిటీ సభ్యులు మరియు ఆల్ ఇండియా విష్ణు



సహస్ర నామ కల్చర్ ఫెడరేషన్ సభ్యులు బలుసు సత్యనారాయణ విజయలక్ష్మి దంపతులు సింహాచలంలో శ్రీ వరహాలక్ష్మి నరసింహయ స్వామి ఆలయంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్ర బాబు నాయుడు 75వ వసంతాలు పూర్తి చేసుకుని 76వ వసంతంలోనికి అడుగుపెడుతున్న నారా చంద్రబాబు నాయుడు కి అర్చన పూజా కార్యక్రమాలు నిర్వహించినారు ఈ సందర్భంగా బలుసు సత్యనారాయణ మాట్లాడుతూ స్వర్ణాంధ్ర 2047 సృష్టికర్త బాబు కి భగవంతుడు ఆయురారోగ్యాలు ఇచ్చి ప్రపంచ పటంలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి, కీర్తి దోహదపడాలని శ్రీ సింహాచలం వరహాలక్ష్మి నరసింహయ స్వామి ని ప్రార్థించమని తెలియజేశారు.

# కాలుష్య కోరల్లో సూళ్లూరుపేట..!

**జాతీయ రహదారి ఆనుకుని ఉన్న డంపింగ్ యార్డ్ ... దట్టమైనపొగతోకూడినమంటలు..అనేకసార్లు ఇదే తంతు..!**

**శాశ్వత పరిష్కారం చూడని మున్సిపల్ అధికారులు...డంపింగ్ యార్డ్ నుంచి వచ్చే దుర్వాసన మరియు పొగతో అనేక వ్యాధులు**

**ఎదుర్కొంటున్న వట్రపాలెం గ్రామ వాసులు...డంపింగ్ యార్డ్ కు పక్కనే ఉన్న బాణాసంచా గోడౌన్ ఉండడంతో ప్రజల ఆందోళన**

**సూళ్లూరుపేట ఏప్రిల్ 21 సూర్య న్యూస్:** పట్టణం లోని జాతీయ రహదారి పక్కనే ఉన్న మున్సిపల్ డంపింగ్ యార్డ్ జనావాసాలకు తలనొప్పిగా మారింది ఈ డంపింగ్ యార్డ్ లో నుంచి నిత్యం వచ్చే దుర్వాసనతో పక్కనే ఉన్న వట్రపాలెం వాసులు మరియు జాతీయ రహదారిపై ప్రయాణం చేసే ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అంతేకాకుండా పలుమార్లు ఇదే డంపింగ్ యార్డ్ లో అగ్నిప్రమాదం జరుగుతూ ఉండడం వలన ఆ మంటలు అగ్నిగోళంలో మారి సెగలు తో కూడిన దట్టమైన పొగ వ్యాపించడంతో ఆ పొగతో వెలువడే కార్బన్ మోనాక్సైడ్ మరియు విషవాయువుల వలన పట్టణవాసులు మరియు పక్కనే ఉన్న వట్రాపాలెం వాసులు అనేకమైన ఊపిరితిత్తులకు సంబంధించిన శ్వాసకోశ వ్యాధులతో నిత్యం ఇబ్బంది పడుతున్నారు. ఇలాంటి ఘటన అనేకమార్లు జరిగిన సంబంధిత అధికారులు దానిపై స్పందించి శాశ్వత పరిష్కారం చూపడంలో విఫలమవుతున్నా రు అని పట్టణవాసులు విమర్శలు గుప్పిస్తున్నారు. దానికి తోడు డంపింగ్ యార్డ్ కు పక్కనే బాణాసంచా గోడౌన్ ఉండడంవల్ల డంపింగ్ యార్డ్ లోని అగ్ని ప్రమాదం జరిగే సమయంలో ఆ మంటలు బాణాసంచా గోడౌన్ కు అంటుకుని ఎలాంటి ప్రమాదం తలెత్తుతుందోనని చుట్టుపక్కల నివాసితులు భయాందోళనలో బతుకుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి డంపింగ్ యార్డ్ పై శాశ్వత పరిష్కారం చూపే విధంగా చర్యలు తీసుకోవాలని వట్రపాలెం గ్రామ వాసులు కోరుకుంటున్నారు.




EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

# సోమిశెట్టి సరళకు ఉగాది పురస్కారం

**ధర్మవరం ఏప్రిల్ 21 సూర్య న్యూస్ :** పట్టణానికి చెందిన ప్రముఖ జానపద గాయకురాలు సోమిశెట్టి సరళకు 2025 సంవత్సరానికి జాతీయ స్థాయిలో ఉగాది పురస్కారం ప్రకటించబడింది. ఈ సందర్భంగా సరళ మాట్లాడుతూ తిరుపతి సిటీ ఛాంబర్ వారు తమ 28వ వార్షికోత్సవం సందర్భంగా వివిధ రంగాలలోని విశిష్ట సేవలను అందించిన వారికి 2025 సంవత్సరముకు గాను ఉగాది పురస్కారాలు ప్రకటిం చడం జరిగిందన్నారు. ఈ పురస్కారాలలో కళా రంగానికి చెందిన ధర్మవరం పట్టణంలోని సోమిశెట్టి సరళ గా తాను ఎంపిక కావడం జరిగిందని తెలిపారు. ఈనెల 27వ తేదీ తిరుపతి తిరుమల దేవస్థానం వారి సౌజన్యంతో తిరుపతి పట్టణంలోని మహతి ఆడిటోరియంలో జరగబోవు వేడుకల్లో తాను ఈ పురస్కారం అందుకోనున్నట్లు వారు తెలిపారు. ఇందు కాను తనకు ఆహ్వానం కూడా అందినట్లు వారు తెలిపారు. ఈ పురస్కారాల సభకు ముఖ్య అతిథులుగా అనగాని సత్యప్రసాద్– రెవెన్యూ శాఖ మంత్రి, తిరుపతి ఎమ్మెల్యే అరాని శ్రీనివాసులు, చంద్రగిరి ఎమ్మెల్యే పులవర్తి నాని, శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్, యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, మాజీ ఎమ్మెల్యే తిరుపతి సుగుణ, మోహన్, టీటీడీ ట్రస్ట్ బోర్డ్ సభ్యులు భాను ప్రకాష్ రెడ్డి తదితరులు పాల్గొంటున్నారని తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని కళాకారులు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రుడు అందరూ సరళకు అభినందన శుభాకాంక్షలు తెలియజేశారు.



### మానవత ఆద్వర్యంలో...

# హెచ్చరిక బోర్డులు అందజేయుట

**తాళ్లపూడి ఏప్రిల్ 21 సూర్య న్యూస్ :** రోడ్ ప్రమాదాలను నివారించుటలో భాగంగా హెల్మెట్ వాడకంపై అవగాహన పెంచుటకు కై మానవత సేవా సంస్థ ఆధ్వర్యంలో రోడ్ కి ఇరువైపులా సూచిక బోర్డులు ఏర్పాటు చేయడమైనదని సంస్థ అధ్యక్షుడు అంకెం సురేష్ కుమార్ అన్నారు విద్య, వైద్యంతో పాటుగా ప్రజలను చైతన్య పరచటం సంస్థ ప్రాథమిక కర్తవ్యమని తెలిపారు ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ వాడకం కనీస బాధ్యత అని, యజమాని ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి వచ్చే వరకు కుటుంబ సభ్యులంతా యజమాని క్షేమంగా చేరాలని ఎంతో ఆశగా ఎదురు చూస్తారని ప్రాణాలను భద్రంగా కాపాడుకోవడానికి హెల్మెట్ రక్షక కవచంలా పనిచేస్తుందని అన్నారు సంస్థ గౌరవ చైర్మన్ సింహాద్రి జనార్ధన్ మాట్లాడుతూ హెల్మెట్ వాడకంపై ప్రజల్లో విస్తృతంగా ప్రచారం జరగాలని, ప్రభుత్వం, పోలీసులతో పాటు సమాజ బాధ్యత కోసం మానవత కూడా నడుంబిగించిందని అన్నారు ప్రతిఒక్క ద్విచక్ర వాహనదారులు విధిగా హెల్మెట్ ధరించి, ప్రాణాలను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మానవత సేవా సంస్థ సభ్యులు, పోలీసు శాఖ వారు, ప్రజలు పాల్గొన్నారు.




### నూతన వక్ఫ్ సవరణ చట్టం రద్దు చేయకపోతే తీవ్ర పరిణామాలు

# ఎదుర్కోవాల్సి ఉంటుంది

**ముస్లిం కమిటీల సోదరులు**

**ధర్మవరం ఏప్రిల్ 21 సూర్య న్యూస్ :** నూతన వక్ఫు సవరణ చట్టమును రద్దు చేయకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని ముస్లిం కమిటీల సోదరులు తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలో పెద్ద ఎత్తున ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమం ఆయుఫ్ ఖాన్ అధ్యక్షతన ధర్మవరం జామియా మసీదు, మదీనా మసీదు, అంజుమాన్ కమిటీల ఆధ్వర్యంలో, ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు ఆదేశాల మేరకు ర్యాలీ నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ ర్యాలీలో సంయుక్త ముస్లిం కమిటీల సోదరులు హిందువులు క్రిస్టియన్ సోదరుల మద్దతుతో గత తొమ్మిది రోజుల రిలే నిరాహార దీక్షలు అనంతరం ఈ ర్యాలీని నిర్వహించడం జరిగిందని తెలిపారు. అనంతరం ఆర్డీవో మహేష్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు, షేకు మెసేజ్, గ్రేస్,య్యా, సుందర్ సింగ్, మౌలానా అబుతాహీర్, తయోబ్, అభూతురాబ్, సిపిఐ, సిపిఎం, వైఎస్సార్సీపి నాయకులు, సిఐటియు, ఏఐటియుసి, ప్రజా సంఘాలు, విద్యార్థి సంఘాలు, ఎమ్మార్పీఎస్, బహుజన సమాజ్ పార్టీ, పలు పార్టీల నాయకులు ఈ ర్యాలీలో పాల్గొని జయప్రదం చేశారు.



### ఏసిబి వలలో చిక్కుకున్న

# సిఐ సతీష్, బిగ్ టివి రిపోర్టర్ గోపి

**మణుగూరు ఏప్రిల్ 21 సూర్య న్యూస్:** లక్ష రూపాయల లంచం తీసుకుంటూ మణుగూరు సిఐ సోమ సతీష్ కుమార్, మధ్య వర్తిగా వ్యవహరించిన బిగ్ టివి రిపోర్టర్ మిట్టపల్లి గోపి ఏసిబికి పట్టుబడ్డారు. సోమవారం మధ్యాహ్నం 1:50 గంటల సమయంలో ఖమ్మం రేంజ్ ఏసిబి అధికారులు మెరుపు దాడి చేశారు. ఓ వ్యక్తి నుండి లంచం రూ.4 లక్షలు డిమాండ్ చేయగా రూ.లక్ష రూపాయలు అడ్వాన్స్ తీసుకున్నారు. దీనికి మధ్య వర్తిగా బిగ్ టివి రిపోర్టర్ మిట్టపల్లి గోపి వ్యవహరించి డబ్బులు తీసుకున్నాడు. పక్క ప్లాన్ తో ఉన్న ఏసిబి అధికారులు ఆ డబ్బులకు రసాయనాలు ట్రాప్ ఆపరేషన్ సమయంలో బిగ్ టివి రిపోర్టర్ కు రసాయన పరీక్ష నిర్వహించగా రెండు చేతి వేళ్లపై , అతని ధరించిన ప్యాంట్ కుడి వైపు జేబుపై సానుకూల ఫలితాలను వచ్చాయి. దింతో భద్రతా కారణాల దృష్ట్యా ఫిర్యాదు దారుడి గుర్తింపు గోప్యంగా ఉంచారు. ఏ–1గా మణుగూరు ఎస్ హెచ్ ఓ సిఐ సోమ సతీష్ కుమార్, ఏ–2 బిగ్ టివి రిపోర్టర్ మిట్టపల్లి గోపి కేసు నెం.150/2025 సెక్షన్లు 318(4), 329(3) బిఎన్ఎస్ (టిఎస్ జిఎల్ఏ) సవరణ చట్టం సెక్షన్ 5 గా కేసు నమోదు చేసి, ఇద్దరిని అరెస్ట్ చేసి వరంగల్ ఎస్పీఈ అండ్ ఏసీబీ కోర్టులో హాజరుపరిచినట్లు ఏసిబి అధికారులు ప్రకటన విడుదల చేశారు. ప్రభుత్వ అధికారులు లంచం అడిగితే టోల్ ఫ్రీ నెం.1064కు కాల్ చేయాలన్నారు. వాట్సప్ నెం.9440446106 కు మెసేజ్ చేయాలని సూచించారు.



# లక్ష్య, చిత్తశుద్ధితోనే మంచి జీవితం

### కళాశాల విద్యార్థులకు ప్రభుత్వ విప్ కాలవ ఉద్భోద...కేటీఎస్ డిగ్రీ కళాశాల 44 వ వార్షికోత్సవం

**రాయదుర్గం ఏప్రిల్ 21 సూర్య న్యూస్ :** లక్ష్య, చిత్తశుద్ధితో సమాజంలో మంచి జీవితాన్ని అనుభవించగలరని విద్యార్థి లోకానికి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు ఉద్బోధించారు. రాయదుర్గంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల 44వ వార్షికోత్సవం సోమవారం కళాశాల ఆవరణలో నిర్వహించారు. ఈ సభలో కాలవ మాట్లాడుతూ. విద్యార్థులపై తల్లితండ్రులు ఎన్నో ఆశలు పెట్టుకుని విద్యాలయాలకు పంపుతారన్నారు. సమాజంలో అత్యున్నత శిఖరాలు అధిరోహించాలని, గొప్ప వ్యక్తులుగా పేరు ప్రఖ్యాతులు గడించాలని ఆశిస్తారన్నారు. వారి ఆశయాలు నెరవేర్చాలంటే. వ్యక్తిగత క్రమశిక్షణ చాలా అవసరమని వివరించారు. చిన్నప్పటి నుండే ఎవరైతే సమాజంలో తాము ఒకరిమనే భావనతో బాధ్యతాయుతంగా వ్యవహరిస్తారో చక్కగా రాణించగలుగుతారన్నారు. విద్యా బుద్దులపట్ల శ్రద్ధా శక్తులు చూపడంతో పాటు సామాజిక స్పృహ అలవర్చుకోవలన్నారు. మనిషి సంఘజీవని, సమాజంలో ప్రతి ఒక్కరితో కలసిమెలసి జీవించాలన్నారు. విశాలమైన దృక్పథంతో సమాజ బాగోగుల్లో భాగస్వాములు కావాలన్నారు. అప్పుడే ఆలోచన శక్తిలో మార్పుతో కేవలం మనకోసమనే. కాకుండా సమాజ బాగుకోసం పని చేయగలగుతామన్నారు. అదే సంపూర్ణమైన జీవితమని ప్రభోదించారు. ఇటీవల స్మార్ట్ ఫోన్, టి వి లకు యువత ఎక్కువ ఆకర్షితులై జీవితాన్ని నాశనం చేసుకొంటుండటం ఆందోళన కలిగిస్తోందన్నారు. మరే ముఖ్యంగా సీరియల్స్, సోషల్ మీడియాతో కాలక్షేపం చేస్తూ ఎక్కువ సమయం వృథా చేస్తున్నారన్నారు. మీ బంగారు భవిష్యత్తుకు అవి ఏవిధంగాను






ప్రయోజనం కాదన్న విషయాన్ని యువత, విద్యార్థులు గుర్తించాలని సూచించారు. సమాజ శ్రేయస్సే లక్ష్యంగా క్రమ శిక్షణతో నిత్యం పనిచేస్తూ వెళితే ఆశించిన ఫలితాలు వస్తాయన్నారు. జీవితాన్ని మలుపుతిప్పే కీలకమైన దశలో క్షణికావేశాలకు పోకుండా ప్రశాంతంగా ఆలోచించాలన్నారు. సమాజ శ్రేయస్సు కోరే ఉత్తమ పౌరులుగా జీవితంలో రాణించాలని ఆకాంక్షించారు. డిగ్రీ కళాశాల అభివృద్ధి కి ఎప్పుడు తనవంతు సహకారం ఉంటుందన్నారు. అనంతపురం ఎంపీ గా పనిచేసిన మొదట్లోనే అదనపు భవనాలకు,తరువాత రాయదుర్గం ఎమ్మెల్యేగా ఎంపికైన తరువాత అదనపు గదులు, ఇండోర్ స్టేడియం, సిమెంట్ రోడ్, ఇతరత్రా అభివృద్ధి పనులు చేశానన్నారు. రెండోసారి రాయదుర్గం శాసనసభ్యులుగా ఎంపికైన తరుపున అవసరమైన అదనపు సౌకర్యాల కల్పన కొసం విద్యాశాఖా మంత్రి నారా లోకేష్, పి ఎస్ కోనా శశిధర్ దృష్టి కి తీసుకెళ్లినట్లు వివరించారు. దశలవారీగా వివిధ రకాల అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడానికి హామీ నిచారన్నారు. పదవీ విరమన పొందిన కళాశాల ప్రధాన అధ్యాపకులు కళాశాల అభివృద్ధి పై తగిన సూచనలు ఇవాలని కోరారు. అందరం కలిసి ఈ కళాశాలను మరింత అభివృద్ధి వైపుకు తీసుకెళదామన్నారు. కళాశాల ఆధ్వర్యంలో నిర్వహించిన వివిధ పోటీల్లో మెరుగైన ఫలితాలు పొందిన విద్యార్థినీ, విద్యార్థులకు కాలవ చేతుల మీదుగా బహుమతులు, మెమొంటోలు అందచేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శ్రీరామ్మూర్తి, స్థానిక నేతలు మంజునాథ్ గాడ్, రాజు, బసవరాజు తదితరులు పాల్గొన్నారు.

### విశ్వనారాయణ కళాశాల...

# టాపర్స్‌కు సన్మానం

**ఆదోని రూరల్ 21 సూర్య న్యూస్ :** స్థానిక విశ్వనారాయణ కళాశాలలో ఇంటర్మీడియట్ ఒకేషనల్ ఫలితాల్లో ముగ్గురు విద్యార్థులు స్టేట్ ర్యాంక్ సాధించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కురువ కార్పోరేషన్ అధ్యక్షులు మాన్వి దేవేంద్రప్ప,ఎస్ సుజాత 493,ఎమ్ దివ్య 491ఎస్ గౌస్ బాష 980 స్టేట్ ర్యాంకులు సాధించినందుకు గాను వారిని అభి నందిస్తూ గోల్డ్ మెడల్, శాలువా పూల దండలతో సత్కరించారు. మాంత్రికి గ్రామానికి చెందిన గౌస్ బాష కడితోటకు చెందిన దివ్య తల్లిదండ్రులు రోజువారి కూలీగా పనిచేస్తూ పిల్లలను చదివిస్తున్నారు వారు సాధించిన ఘనతను చూసి ఆనందం వ్యక్తం చేశారు. వివాహ అనంతరం భర్త ప్రోత్సాహంతో చదువుకుంటున్న ఎస్ .సుజాత సాధించిన ఘన విజయం చూసి భర్త జయరాం ఆనందం వెలిబుచ్చారు. పేదవిద్యార్థులను గ్రామీణ విద్యార్థులను వారిలోని ప్రతిభను గుర్తించి ప్రోత్సహిస్తూ వజ్రాలుగా సానబెట్టి నందువలననే రాష్ట్ర స్థాయిలో మెరిసారని కళాశాల ప్రిన్సిపాల్ కె మల్లికార్జున ఆనందం వ్యక్తం చేశారు.



### ఆర్ఎఫ్ ఆర్టీఐ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా..

# కొల్లు మోహన్ రెడ్డి

**కడప బ్యూరో ఏప్రిల్ 21 సూర్య న్యూస్ :** రైట్ టు ఫోరం ఫర్ ఆర్టీఐ కడపజిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా కొల్లు మోహన్ రెడ్డి ని నీయమించినట్లు ఆర్ ఎఫ్ ఆర్టీఐ వ్యవస్థాపక అధ్యక్షులు పాపిరెడ్డి రాజశేఖర్ రెడ్డి సోమవారం ఉత్తర్వులు జారీచేశారు. రైట్ టు ఫోరం ఫర్ ఆర్టీఐ సంస్థ అవినీతి రహిత సమాజం కోసం పాటు పడుతుందని, సమాజంలో మార్పు కోసం కృషి చేస్తుందని సమాచార హక్కుచట్టం, లోకాయుక్త, మానవ హక్కుల పై అవగాహన కల్పించి ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని జిల్లా వ్యాప్తంగా ఆర్ ఎఫ్ ఆర్టీఐ విస్తరణకు కృషి చేయాలని మోహన్ రెడ్డి కి బాధ్యతలు అప్పగించారు. ప్రశ్నించే ధైర్యం,పోరాడే పటిమ కలిగినవారికి రైట్ టు ఫోరం ఫర్ ఆర్టీఐ స్వాగతం పలుకుతుందని జిల్లా,నియోజకవర్గ, మండలాల కమిటీలు ఏర్పాటుకు కృషి చేయాలనిఈ సందర్భంగా కోరారు.



### అంగన్‌వాడీ కేంద్రంలో...

# గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

**మహానంది ఏప్రిల్ 21 సూర్య న్యూస్ :** మండలంలోని గాజులపల్లి గ్రామం ఎస్సీ కాలనీ అంగన్వాడి కేంద్రం 2 లో అంగన్వాడీ టీచర్ కె.లక్ష్మీ నారాయణమ్మ ఆధ్వర్యంలో



చిన్నారులకు గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. సోమవారం ఆమె మాట్లాడుతూ.. తమ అంగన్వాడి కేంద్రంలో విద్యాభ్యాసం పూర్తి చేసుకున్న పదిమంది చిన్నారులను, డిపీఈపీ పాఠశాలలో ఒకటవ తరగతి విద్యాభ్యాసం కొరకు చేర్పించడం జరిగిందన్నారు. ఇక్కడ విద్యాభ్యాసం పూర్తి చేసుకున్న చిన్నారులకు పట్టాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. గ్రాడ్యుయేషన్ డే సందర్భంగా చిన్నారులకు ప్రత్యేకంగా టోపీలు తయారు చేయించి శుభాకాంక్షలు తెలిపారు. అంగన్వాడి కేంద్రంలోని చిన్నారులకు పౌష్టిక ఆహారంతో పాటు, ఆటపాటలతో కూడిన విద్య బోధన అందిస్తున్నామని తెలిపారు. మూడు నుంచి ఐదు సంవత్సరాలలోపు చిన్నారులందరిని అంగన్వాడీ కేంద్రంలో చేర్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిపిపి పాఠశాల ఉపాధ్యాయులు, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

### పోరాటాల ఫలితంగా...

# డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల

### ఏఐవైఎఫ్ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు కరిసే మధు

**జగ్గయ్యపేట ఏప్రిల్21 సూర్య న్యూస్ :** రాష్ట్రంలో ఆద్వర్యంలో నిరుద్యోగులను ఐక్యం చేసి అనేక పోరాటాలు చేయడం ద్వారానే డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల సాధ్యం అయిందని, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన డీఎస్సీ నోటిఫికేషన్ ను అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమితి స్వాగతిస్తున్నట్లు ఎఐవైఎఫ్ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు కరిసే.మధు ఒక ప్రకటన ద్వారా సోమవారం తెలియజేసారు. నోటిఫికేషన్‌కు సంబం ధించి భవిష్యత్తులో అభ్యర్థులకు ఎటువంటి ఇబ్బందు లు లేకుండా చూడాలని కోరారు. రాష్ట్రంలో 27 వేలకు పైగా ఉపాధ్యాయ ఖాళీలు ఉండగా కేవలం 16,347 పోస్టులకు మాత్రమే నోటిఫికేషన్ ఇవ్వడం నిరుద్యోగులను తీవ్ర నిరాశకు గురిచేసిందన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో స్పెషల్ డీఎస్సీ గురించి రాష్ట్ర ప్రభుత్వం ఊసే ఎత్తడం లేదని విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ దృష్టి సారించాలని కోరారు. జిల్లాకు ఓకే పేపర్ ఉండేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గత,ఆరు సంవత్సరాలలో నోటిఫికేషన్ విడుదల కాలేదని అభ్యర్థుల భవిష్యత్ దృష్టిలో ఉంచుకుని వయో పరిమితి 47 సంవత్సరాలకు పెంచాలని కోరారు. రెగ్యులర్ నోటిఫికేషన్ లేనందున అభ్యర్థులకు వయోపరిమితి సడలింపు పై రాష్ట్ర ప్రభుత్వం మళ్లీ ఆలోచించాలని కోరారు. అలాగే పీఈటీ పోస్టుల సంఖ్య పెంచాలని డిమాండ్ చేశారు. పరీక్ష గడువు తక్కువగా ఉందని అభ్యర్థులు ఆందోళన చెందుతున్నారని కనీసం 70 రోజులు అయినా పెంచాలని కోరారు. నిరుద్యోగ సమస్యల పరిష్కారం కోసం ఏఐవై ఎఫ్ నిరంతరం పోరాడుతుందని మధు పేర్కొన్నారు.



# పులివెందులలో కనుమరుగవుతున్న కాంగ్రెస్ పార్టీ

### ఇరువురు నాయకులు పార్టీకి రాజీనామా

**పులివెందుల ఏప్రిల్ 21సూర్య న్యూస్:** శతాబ్దాల చరిత్ర గల కాంగ్రెస్ పార్టీ పులివెందుల ప్రాంతంలో క్రమ క్రమంగా కనుమరుగవుతోంది. నాలుగు దశాబ్దాల పాటు వైఎస్ కుటుంబ సభ్యులకు పట్టం కట్టిన ప్రజలు ఇప్పుడు కూటమి లేదా వైసీపీలోకి జారుకుంటున్నారు. చాలా కాలం నుంచి పులివెందుల ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీకి నాయకత్వం లోపించిందని ఆ పార్టీ శ్రేణులు చెబుతున్నారు. స్థానికేతరులు నాయకత్వం వహించడం పట్ల కాంగ్రెస్ పార్టీ మరింత బలహీనపడిందని ఆ పార్టీ వర్గీయులు తెలిపారు. తాజాగా ఆ పార్టీకి చెందిన ఇద్దరు నాయకులు కేతిరెడ్డి తిరుపాల్ రెడ్డి, మంజుల శివలు కాంగ్రెస్ పార్టీని వీడారు. గత కొంతకాలంగా వీరు కాంగ్రెస్ పార్టీకి అంకితభావంతో సేవలందిస్తున్నా అటు రాష్ట్రం ఇటు జిల్లా అధిష్టానం ఏమాత్రం పట్టించుకోలేదు. ఇటీవల నియమించిన పదవుల్లో కూడా వారికి అధిష్టానం మొండి చేయి చూపింది. దీంతో వారు మనస్థాపానికి గురై రాజీనామా వరకు వెళ్లారు. రాజీనామా పత్రాలు కూడా అధిష్టానానికి పంపినట్లు తిరుపాల్ రెడ్డి, శివ లు వెల్లడించారు. ఈ సందర్భంగా వారు



మాట్లాడుతూ గత కొంతకాలంగా అవమానులు భరించలేకనే కాంగ్రెస్ పార్టీని వీడుతున్నా మన్నారు. 2024 ఎన్నికటలో ప్రత్యర్థుల నుంచి తమపై ఒత్తిడి వచ్చినా ఏమాత్రం బెదరకుండా కాంగ్రెస్ పార్టీ తరపున పులివెందుల పట్టణంలో ఏజెంటుగా కూర్చున్నామన్నారు. ఇందుకు మాజీమంత్రి స్వర్గీయ వివేకా సతీమణి వైయస్ సౌభాగ్యమ్మ సాక్ష్యం అన్నారు. తాము గట్టిగా పోరాటం చేయడం వల్లనే 2024 ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి పదివేల ఓట్లు వచ్చాయన్నారు. ఒకరిద్దరు స్వార్థపరుట మాటలు విని కాంగ్రెస్ పార్టీ పెద్దలు మమ్మల్ని పక్కన పెట్టడం బాధిస్తుందన్నారు. ఇటీవల పులివెందుల ప్రాంతంలో ఈదురు గాలుల దాటికి వేల ఎకరాలల్లో ఉద్యాన పంటలు నెలమట్టమయ్యాయన్నారు. కానీ దెబ్బతిన్న రైతులను పరామర్శించేందుకు పిసిసి అధ్యక్షురాలు షర్మిలారెడ్డి, జిల్లా అధ్యక్షురాలు విజయజ్యోతిలు రాకపోవడం పట్ల రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారన్నారు. కనీసం పలుకరించే తీరిక కూడా లేదా. అంటూ రైతులు ప్రశ్నించారన్నారు. తాము వారు రాకపోవడానికి గల కారణాలను వివరించినా కాంగ్రెస్ పార్టీ పట్ల రైతులు అసహనం వ్యక్తం చేశారన్నారు. త్వరలో కూటమి ప్రభుత్వంలో చేరనున్నట్లు వారు వెల్లడించారు.

## ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణ పనులను పరిశీలించిన

# గృహ నిర్మాణశాఖ ప్రాజెక్టు డైరెక్టర్

**మణుగూరు ఏప్రిల్ 21 సూర్య న్యూస్:** మండల పరిధిలోని లంకమలారం గ్రామంలో జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణ పనులను గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ జి శంకర్ సోమవారం పరిశీలించారు. నాణ్యత ప్రమాణాలను పరిశీలించి లబ్ధిదారుల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసిన లంకమల్లారం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు పథకం ద్వారా అర్హులైన వారికి నాణ్యమైన, మౌలిక వసతులతో కూడిన ఇళ్లను అందించడమే లక్ష్యగా పని చేయాలని సూచించారు. ప్రతి ఇల్లు 400 చ.అడుగుల స్థలంలో నిర్మించలన్నారు. అందులోనే హాల్, ఒక బెడ్‌రూమ్, కిచెన్, శౌచాలయం ఉండే విధంగా రూపకల్పన చేయబడిందన్నారు. ఇండ్లు నిర్మాణానికి విలువ రూ.5 లక్షలు ఉంటుందని తెలిపారు. ఈ ఐదు లక్షలల్లో మొదటి విడతగా లబ్ధిదారులకు లక్ష నిధులు విడుదల చేశారని తెలిపారు. తోలం సుధా, బండి రాధ అనే లబ్ధిదారులు తమ ఖాతాల్లోకి వచ్చిన మొదటి విడత నిధులతో గోడల నిర్మాణ పనులు ప్రారంభించారు. అధికారుల సూచన మేరకు పనులను వేగంగా పూర్తిచేయాలని ప్రాజెక్టు డైరెక్టర్ సూచించారు. మొత్తం 11 ఇళ్లకు బేస్‌మెంట్ పనులు పూర్తయ్యాయి. వాటిలో 7 ఇళ్ల వివరాలు ఆన్లైన్‌లో నమోదు అయ్యాయి. మిగిలిన ఇళ్లను కూడా త్వరితగతిన అప్లోడ్ చేసి వారికి కూడా త్వరలో పేమెంట్ వచ్చేలా చూడాలి అని చెప్పారు. మిగిలిన వారు కూడా త్వరితగతిన నిర్మాణం చేపట్టాలని కోరారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి సంబంధించి మట్టి పనులు, బేస్‌మెంట్, బ్రిక్‌వర్క్, లింటెల్, రూఫింగ్, ప్లాస్టరింగ్, పెయింటింగ్, డోర్లు-కిటికీలు సదుపాయాలు వంటి దశలవారీగా చేపట్టాలని తెలిపారు. ప్రజల ఆవశ్యకతలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నాణ్యమైన గృహ వసతి కల్పించే ఈ పథకం గ్రామీణ అభివృద్ధికి మార్గదర్శకంగా నిలుస్తోందని అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ తేళ్ళూరి శ్రీనివాసరావు, ఎంపిఓ వెంకటేశ్వర్లు, గ్రామ పంచాయితీ సెక్రటరీ, సిబ్బంది పాల్గొన్నారు.



## విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్న

# కూటమి ప్రభుత్వం


### జగ్గయ్యపేట నియోజకవర్గ వైసీపీ ఇన్చార్జ్ తన్నీరు

**ఎన్టీఆర్ బ్యూరో ఏప్రిల్21 సూర్య న్యూస్ :** విద్యా వ్యవస్థను కూటమి ప్రభుత్వం నిర్వీర్యం చేస్తున్నదని జగ్గయ్యపేట నియోజకవర్గ వైసీపీ ఇంచార్జి తన్నీరు నాగేశ్వరరావు అన్నారు. జగ్గయ్యపేట పట్టణంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో తన్నీరు సోమవారం మీడియా సమావేశం నిర్వహించారు. గతంలో జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రజల పిల్లల భవిష్యత్తు మార్చాలంటే విద్య తోనే సాధ్యమని విద్యకి గొప్ప ప్రాధాన్యత తీసుకువచ్చారు.విద్యా వ్యవస్థలో జగన్ మార్క్ తొలగించి లోకేష్ మార్క్ కోసం ఏదేదో మార్పులు తీసుకొచ్చి యూపీ స్కూల్స్ కుదించి ప్రాథమిక స్కూల్స్ లో విలీనం చేయటం బాధాకరమని అన్నారు. యూపీ స్కూల్స్ ని హై స్కూల్స్ లో మార్చాలి తప్ప ఉన్నదాన్ని తగ్గించారని చూడటం ఈ ప్రభుత్వం దిగజారుడుతనానికి నిదర్శనం అన్నారు.నియోజకవర్గంలోని జగ్గయ్యపేట మండలంలో ఏడు స్కూల్స్, వత్సవాయి మండలంలో ఐదు స్కూల్స్, పెనుగంచిప్రోలు మండలంలోని ఐదు స్కూల్స్ నియోజకవర్గం మొత్తం మీద 17 స్కూల్స్ ని యూపీ స్కూల్స్ ని తగ్గించే ప్రయత్నాలు చేస్తున్నారు దయచేసి ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాల్సిందిగా అధికారులను కోరారు.ఒకపక్క స్కూల్స్ ని తగ్గిస్తారు, మరో పక్కన ప్రభుత్వ స్కూల్స్ లో ఉన్న స్టాఫ్ ని తగ్గిస్తారు. ఇది ఎక్కడ నిర్ణయం అర్థం కావట్లేదని అన్నారు.యూపీ స్కూల్స్ ని ప్రాథమిక స్కూల్స్ గా మారుస్తున్నారు అన్న నిర్ణయం అధికారులు వెంటనే వెనక్కి తీసుకోవాలి లేని పక్షంలో తల్లిదండ్రులను ప్రజలను కలుపుకొని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున నిరసన తెలియజేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు వట్టెం మనోహర్, జగ్గయ్యపేట మండలం పార్టీ అధ్యక్షులు బూడిద నరసింహారావు, మున్సిపల్ వైస్ ఛైర్మన్ పఠాన్ హాఫిజున్నిసా - ఫిరోజ్ ఖాన్, న్యాయవాది పసుపులేటి సత్య శ్రీనివాసరావు, పట్టణ యూత్ అధ్యక్షుడు రామిని ఉపేంద్ర రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి పింగళి నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు



## నేదురుమల్లి విగ్రహానికి స్థలం...

# కేటాయించండి-నారపరెడ్డి



**నెల్లూరు ఏప్రిల్ 21 సూర్య న్యూస్** ఉమ్మడి నెల్లూరు జిల్లా ప్రాంతానికి చెందిన మాజీ ముఖ్యమంత్రి కీ.శే. శ్రీ నేదురుమల్లి జనార్ధన్ రెడ్డి విగ్రహా ఏర్పాటుకు స్థలం కేటాయించాలని కలెక్టర్ ను మరియు నగర మున్సిపల్ కమిషనర్ ను కోరినట్లు సిటీ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కే సంజయ్ కుమార్, ప్రధాన కార్యదర్శి సుధీర్ తెలిపారు. నగర కాంగ్రెస్ అధ్యక్షుడు నారప రెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు గతంలో ఆంధ్ర రాష్ట్ర మంత్రిగా ముఖ్యమంత్రిగా (1990-92 ) పదవి బాధ్యతలు నిర్వహించి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ప్రజలకు ఎంతో సేవలు చేసిన



మహానుభావుడు, అనేకమంది విద్యార్థులకు, ఉన్నత విద్య అందించే లా ప్రోత్సహించడమే కాకుండా పలు సామాజిక సేవలు అందించారని, నాలుగు చట్టసభల్లో ప్రాతినిధ్యం వహించిన ఏకైక నెల్లూరు రాజకీయవేత్త, దేశ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ కమిటీ సభ్యులుగా ఎంతోమంది ని చట్టసభలకు పంపి రాష్ట్ర కేంద్ర మంత్రులుగా తీర్చిదిద్దిన రాజకీయ గురువు నేదుర మల్లి జనార్ధన్ రెడ్డి అని కిరణ్ కుమార్ రెడ్డి కొనియాడారు. అలాంటి గొప్ప వ్యక్తికి సిటీ పరిధిలోని కూడలిలో విగ్రహ ఏర్పాటుకు స్థలం కేటాయించడం సముచితమని,నెల్లూరు నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ ఇందుకోసం ప్రత్యేక చొరవ తీసుకోవాలని విగ్రహం ఏర్పాటుకు అయ్యే ఖర్చులను నెల్లూరు నగర కాంగ్రెస్ కమిటీ ఏర్పాటు చేయగలరని కాంగ్రెస్ పార్టీ తరఫున విజ్ఞప్తి చేస్తున్నట్లు కిరణ్ తెలిపారు కార్యక్రమంలో సిటీ ఉపాధ్యక్షులు ఇర్ఫాన్, రూరల్ ఇంచార్జ్ మల్లికార్జున్ రెడ్డి, ధనుంజయ్, సేవాదళ్ సుజాత, బద్రి, సమీర్,రాజశేఖర్ రెడ్డి, రసూల్, నూర్, చాంద్ భాషా,నెహెమ్యా, వరదా రెడ్డి, అంబేద్కర్,వెంకటేశ్వర రెడ్డి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల భూ సమస్యలకు శాశ్వత పరిష్కారమే ధ్యేయంగా...

# భూభారతి చట్టం -జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

### ధరణి పోర్టల్ తో రైతులు నష్టపోయారు -ఎమ్మెల్యే పాయం

**మణుగూరు ఏప్రిల్ 21 సూర్య న్యూస్:** భూ భారతి చట్టం ప్రజల భూ సమస్యలకు శాశ్వత పరిష్కారాలు చూపటమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అమల్లోకి తీసుకు వచ్చిందని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. సోమవారం మణుగూరులోని కిన్నెర కళ్యాణ మండపంలో స్థానిక తహశీల్దార్ రాఘవరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భూభారతి చట్టం -2025 అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూముల విషయంలో ఎలాంటి సమస్యలు ఏర్పడిన సంవత్సర కాలంలో పరిష్కరించుకోవడానికి ప్రభుత్వం భూభారతి చట్టం-2025 ద్వారా అవకాశం కల్పించిందన్నారు. భూ సమస్యలపై గతంలో కోర్టులను ఆశ్రయించే వారని నేడు కోర్టులను ఆశ్రయించకుండానే తహశీల్దార్, ఆర్డీవో, కలెక్టర్ స్థాయి అధికారులు సమస్యను పరిష్కరించడానికి అవకాశం కల్పించారని తెలిపారు. భూ సమస్యల విషయంలో దరఖాస్తు చేసుకున్న వ్యక్తి ఆ రోజు నుండి సంవత్సరకాలంలోపు సమస్యను పరిష్కరించడం జరుగుతుందన్నారు. కలెక్టర్ స్థాయిలో సమస్యను పరిష్కారం కానిపక్షంలో సిసిఎల్ఏ కు ఫిర్యాదు చేసుకోవచ్చని సూచించారు. ప్రస్తుతం మండల తహశీల్దార్ సబ్ రిజిస్టర్ అధికారులు రిజిస్ట్రేషన్ ప్రక్రియను కొనసాగిస్తున్నారని, ఇక నుండి చేసే రిజిస్ట్రేషన్ లను అన్ని పరిశీలించిన అనంతరమే రిజిస్ట్రేషన్ ప్రక్రియ ముగుస్తుందని తెలిపారు. గత ధరణిలో కొన్ని లోపాలుండడం వల్ల భూ సమస్యలు పరిష్కారం కాలేదని, ఇప్పుడు ప్రభుత్వం రూపొందించిన భూ భారతి చట్టంలో వాటిని సరి చేసిందన్నారు. భూ భారతిలో రెవెన్యూ రికార్డులను సరిగ్గా మెయింటెన్ చేస్తారని, ప్రతి సంవత్సరం భూముల రికార్డులను



తీసి ఆ ఫైళ్లను తహసీల్దార్ కార్యాలయంలో భద్రపరుస్తామన్నారు. ఇప్పుడు అమలు చేస్తున్న భూభారతి చట్టంలో సైతం ఎలాంటి లోపాలున్నా తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. భూమికి సంబంధించి ఏదైనా తప్పు జరిగితే సంబంధిత తహశీల్దార్ దృష్టికి తీసుకువెళ్లవచ్చని అక్కడ పరిష్కారం కాకపోతే ఆర్డీవోకు అప్పీలు చేసుకోవచ్చని అక్కడ కూడా న్యాయం జరక్కపోతే కలెక్టర్‌కు అప్పీలు చేసు కునే అవకాశం భూభారతిలో ఉందని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రైతులకు భూభారతి పోర్టల్ లో ఉన్న వివిధ అంశాలపై అవగాహన కల్పించారు.

**ధరణి వలన రైతులు నష్టపోయారు.. ఎమ్మెల్యే పాయం**

తప్పులు తడకగా ఉన్న ధరణి పోర్టల్ వలన రైతులు చాలా నష్టపోయారని, భూభారతి చట్టం సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతుందని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. గత ప్రభుత్వం రెవెన్యూ వ్యవస్థను రికార్డులను అస్తవ్యస్తం చేసిందని విమర్శించారు. వీఆర్వో వీఆర్ఏ వ్యవస్థను తొలగించి రెవెన్యూ వ్యవస్థను విచ్ఛిన్నం చేశారని ఆరోపించారు. రేవంత్ సర్కార్ తీసుకువచ్చిన భూ భారతి



చట్టంను ప్రతిపక్ష పార్టీల నేతలు కూడా రైతులకు మేలు చేసే విధంగా ఉందని వారినోటితోనే ఉచ్ఛరించారని తెలిపారు. ధరణితో అసలు రైతులు నష్టపోయి ప్రాణాల మీదకు తెచ్చుకున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. రైతులు కోర్టుల చుట్టూ, ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగకుండా నిర్దేశించిన గడువులోగా అధికారులు ఇంటికి వచ్చి విచారణ జరిపి సమస్యలు పరిష్కరిస్తారని తెలియజేశారు. ఈ చట్టం చాలా పకడ్బందీగా మంత్రులు సుదీర్ఘ ఆలోచనలతో భూ భారతి చట్టం రూపొందించారని తెలిపారు. ధరణి వలన అనేకమంది రైతులకు అన్యాయం జరిగిందన్నారు. రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో, మెడికల్ క్యాంపు, త్రాగునీరు, బోజనాలను ఏర్పాటు చేశారు. ఈ అవగాహన సదస్సులో భద్రాచలం ఆర్డీవో దామోదర్, సహాయ వ్యవసాయ అధికారి తాతారావు, ఎంపీడీఓ తేళ్ళూరి శ్రీనివాసరావు, ఎంపిఓ వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ మండల నాయకులు, కార్యకర్తలు, వామపక్ష పార్టీల నాయకులు, రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సీఎం చంద్రబాబు చిత్రపటానికి...

# డిఎస్సి అభ్యర్థులు పాలాభిషేకం

### ఇది మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వం మంత్రి సవిత

**సోమందేపల్లి ఏప్రిల్ 21సూర్య న్యూస్ :** కూటమి ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని ఇది చేతుల ప్రభుత్వం అని మంత్రి సవితమ్మ తెలిపారు. శ్రీ సత్య సాయి జిల్లా పెనుకొండ






నియోజకవర్గం సోమందేపల్లి మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, చిత్రపటం కు పాలాభిషేకం చేసిన డీఎస్సీ అభ్యర్థులు ఈ సందర్భంగా మంత్రి సవితమ్మ మాట్లాడుతూ విద్యా రంగంలో అనేక సంస్థలకు మంత్రి లోకేష్ స్వీకారం చుట్టాలన్నారు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన సందర్భంగా మెగా డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చారని మంత్రి సవిత తెలిపారు. ఈ విద్యా సంవత్సరంకు ముందుగానే డీఎస్సీ నిర్వహించి 16,347 ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేస్తామన్నారు.డీఎస్సీ అంటే చంద్రబాబు,చంద్రబాబు అంటే డిఎస్సీ అని రాష్ట్ర చరిత్రలో 1.80 లక్షల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందని మంత్రి తెలిపారు.రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి తొలి సంతకం చేశారని తెలిపారు.గత వైసీపీ ప్రభుత్వంలో ఎన్నికలకు మూడు నెలల ముందు డీఎస్సీ నోటిఫికేషన్ అంటూ హడావిడి చేసి నిరుద్యోగులను దగా చేశారన్నారు.ఇప్పటికే 26 జిల్లాల్లోనూ ఉచిత డిఎస్సి కోచింగ్ సెంటర్లు నిర్వహించామని తెలిపారు.ఉపాధ్యాయులకు కౌన్సిలింగ్ విధానం తెచ్చింది కూడా టిడిపి ప్రభుత్వమని, వైసీపీ ప్రభుత్వంలో ఉపాధ్యాయులను బార్లు, బ్రాందీ షాపుల దగ్గర కాపలా పెట్టారని మంత్రి సవిత తెలిపారు.ఈ కార్యక్రమంలో డీఎస్సీ అభ్యర్థులు, మాజీ జెడ్పిటిసి రంగేపల్లి రమణ,మండల కన్వీనర్ సిద్ద లింగప్ప, భాను కీర్తి,హిదూపురం పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి ఎన్.చంద్ర శేఖర్, రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ డి.వి ఆంజనేయులు, చకర్లపల్లి శ్రీరాములు, పట్టణ అధ్యక్షులు వడ్డే సూర్యనారాయణ, దండోరా రామాంజనేయులు,జనసేన నాగరాజు,దండోరా రామాంజినేయులు,పలువురు కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యల పరిష్కారమే...

# నా ప్రధమ కర్తవ్యం

### ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య

**జగ్గయ్యపేట ఏప్రిల్21 సూర్య న్యూస్ :** ప్రజల సమస్యల పరిష్కారం తన ప్రధమ కర్తవ్యమని స్థానిక ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) అన్నారు. సోమవారం పట్టణంలోని 7,8వ వార్డులను ఎమ్మెల్యేసందర్శించారు. వార్డులో నివసిస్తున్న ప్రజలను కలుసుకుని,వారి సమస్యలను విని పరిశీలించారు.మురుగు నీటి డ్రైనేజ్ వ్యవస్థ బాగా దెబ్బతిన్నదని, వర్షాకాలంలో నీటి నిల్వలు ఇళ్లలోకి వస్తున్నాయని, రహదారి పరిస్థితి అధ్వాన్నంగా మారిందని, గుంతలతో ప్రజలకు రాకపోకలు అసౌకర్యంగా మారాయని వార్డుల ప్రజలు ఎమ్మెల్యేకు విన్నవించారు.మంచినీటి సరఫరాలో సమస్యలు ఉండడం వల్ల తాగునీటి కోసం ప్రజలు ఇబ్బంది పడుతున్నారని వీధి విద్యుత్ దీపాలు పలు చోట్ల పని చేయకపోవడంతో రాత్రి సమయంలో భద్రతకు భంగం ఏర్పడుతోందని ఎమ్మెల్యేకు తెలిపారు.ఈ సమస్యలపై స్పందించిన ఎమ్మెల్యే వెంటనే అధికారులకు ఫోన్ చేసి సూచనలు ఇచ్చారు.మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి పెట్టి త్వరితగతిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ:ప్రజల సమస్యల పరిష్కారమే తన ప్రధమ కర్తవ్యం.ప్రభుత్వ పథకాలు అందరికీ చేరాలన్నదే తమ లక్ష్యమని అన్నారు. సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపించేందుకు కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, తొర్రగుంటపాలెం 8వ వార్డ్ ఇంచార్జ్ చిలుకూరి కార్తీక్ ,బోసు యాదవ్ ,చిలుకూరు వెంకటేశ్వర్లు, దేవిడ్, పబ్బతి నాని, మునుగంటి వెంకటేశ్వర్లు, సైదానాయుడు, బాణాల శ్రీనివాసరావు, తోట సతీష్, పూజల కొండ, సుంకరాచారి, రావెల్ల రమేష్, వెంకటాచారి, నంచర్ల పూర్ణచంద్రరావు, గోవింద్ మరియు ఇతర మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## విద్యుత్ చార్జీలు వెంటనే తగ్గించాలి: సిపిఎం

**సీతారామపురం ఏప్రిల్ 21 సూర్య న్యూస్** పెరిగిన విద్యుత్ చార్జీలను వెంటనే తగ్గించాలని మండల మండల సిపిఎం కార్యదర్శి కోడె రమణయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని పడమటి రొంపి దొడ్ల గ్రామంలోని ప్రజలతో కలిసి విద్యుత్ బిల్లులను చూపిస్తూ నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా కోడే రమణయ్య మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన ప్రతీ ప్రభుత్వం ప్రజలపై భారం మోపే విధంగా విద్యుత్ చార్జీలను పెంచుతున్నారే గాని తగ్గించి పేదలను ఆదుకున్న వారు లేరన్నారు. కరెంట్ బిల్లు వచ్చిందంటే పేదవాడు భయపడే పరిస్థితి వచ్చిందన్నారు. విద్యుత్ చార్జీలు కట్టలేక పేద ప్రజలు అంధకారంలో నివసించే పరిస్థితి దాపురించిందన్నారు. పెంచిన విద్యుత్ ఛార్జీలను ప్రభుత్వం తగ్గించి ప్రజలను ఆదుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.



# పిఎస్‌యు జాతీయ మహాసభలు జయప్రదం చేయండి

### పిఎస్ఎస్‌యు జిల్లా కార్యదర్శి సురేష్

**కర్నూలు ఏప్రిల్ 21సూర్య న్యూస్ :** ప్రగతిశీల విద్యార్థి సంఘం నాలుగో జాతీయ మహాసభలు కేరళ రాష్ట్రం త్రివేంద్రంలో మే 9 నుంచి 11వ తేదీ వరకు జరుగనున్నాయి జాతీయ మహాసభలు జయప్రదం చేయండి.కర్నూలులోని రాయలసీమ యూనివర్సిటీ లోని జాతీయ మహాసభలు కరపత్రలను విడుదల చేయడం జరిగింది. అనంతరం జిల్లా అధ్యక్షులు అయ్యన్న కార్యదర్శి సురేష్ మాట్లాడుతూ దేశంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నూతన జాతీయ విద్యా విధానం ఏకపక్షంగా అమలు చేస్తుందని అన్నారు. దీనికరణంగా ప్రభుత్వ విద్యా సర్వనాశనం అయ్యింది.అలాగే దేశంలోని ప్రభుత్వ ఆస్తిని, ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ సంస్థలకు కారు చౌకగా అమ్మేస్తుంది. ఇలాంటి నేపథ్యంలో బీజేపీ నుండి దేశాన్ని కాపాడుకోవాల్సిన భాధ్యత దేశంలోని విద్యార్థి,యువతపై వున్నదనిపేర్కొన్నారు. కావున ప్రభుత్వ విద్యను,దేశాన్ని కాపాడుకుందాం, నూతన జాతీయవిద్యా విధాన్ని రద్దు చేయాలనీ, దేశంలో బీజేపీ కి వ్యతిరేకంగా భవిష్యత్ ఉద్యమ ప్రణాళికను రూపొందించు



కోవడానికి ఈ మహాసభలు వేదిక అవుతుందని తెలిపారు. దేశావ్యాప్తంగా అన్ని రాష్ట్రాలనుండి 950 మంది ప్రతినిధులు హాజరు అవుతున్నారని అన్నారు.అలాగే జీవో నెంబర్ 77 ను తెచ్చి పిజీ, ఎం బి ఏ, ఎం సి ఏ లాంటి ఉన్నత చదువులలు చదవాలనే పేద మధ్యతరగతి విద్యార్థులకు స్కాలర్షిప్స్ రావడానికి రాకపోవడానికి కారణమైన జీవోరద్దు చేయాలని డిమాండ్ చేశారు. 32మంది బలిదానం వల్ల సాధించుకున్న విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రయివేట్ పరంకాకుండా ఆపాలని కోరారు.విభజన హక్కు చట్టంలో పొందవలసిన విధంగా సెయిల్ ఆధ్వర్యంలో కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమ నిర్మిం చడం వల్ల వెనుక బడిన రాయలసీమ జిల్లాలో నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు లభించి వలసలు ఆగుతాయని పేర్కొన్నారు. భవిష్యత్తులో విద్యారంగా నిరుద్యోగ సమస్యల కోసం పిఎస్‌యు చేసే పోరాటలకు విద్యార్థులు, నిరుద్యోగ యువత సిద్ధం కావాలని పిలుపునీచ్చారు.ఈ కార్యక్రమంలో నాయకులు వేణు సూర్య తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనుల జీవనోపాదులను

# మెరుగుపరచండి

### అటవీ ఉత్పత్తులపై అవగాహన పెంపొందించండి

### జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**నంద్యాల ఏప్రిల్ 21సూర్య న్యూస్ :** జిల్లాలోని 14 మండలాలలోని 45 నివాసిత గిరిజన ప్రాంతాల గిరిజనుల జీవనోపాదులపై దృష్టి సారించి అభివృద్ధి చేసేందుకు



సహకరించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి వ్యవసాయ శాస్త్రవేత్తలను సూచించారు. సోమవారం ప్రాంతీయ పరిశోధన కేంద్రంలో శాస్త్రీయ పద్ధతిలో తేనెటీగల పెంపకంపై ఏడు రోజుల శిక్షణా కార్యక్రమ ప్రారంభోత్సవంలో కలెక్టర్ పాల్గొన్నారు. వ్యవసాయ పరిశోధన అసోసియేట్ డైరెక్టర్ ఆఫ్ రీసర్చ్ డాక్టర్ ఎం జాన్సన్, ఏడిఆర్సి డిడి చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ అనాది కాలం నుండి గిరిజన తాండ ప్రాంతాలలో గిరిజనులు వారసత్వ సంపదగా అటవీ మార్గాన్ని ఎంచుకొని అటవీ ఉత్పత్తులను సేకరించి విక్రయించుకోవడం జరుగుతుం దన్నారు. ఇప్పుడిప్పుడే తమ జీవనసరళి మార్చుకొని సమాజంలోకి అడుగుపెడుతున్న నేపథ్యంలో చేయూతనిచ్చి వారి జీవనోపాదులను పెంపొందించేందుకు కృషి చేయాలన్నారు. తాను ఇప్పటివరకు జిల్లాలో 12 గూడెంలలో పర్యటించి వారి స్థితిగతులను తెలుసుకున్నారు . జిల్లాలో గిరిజనుల అభివృద్ధికి నన్నారి మొక్కల పెంపకం, నన్నారి తయారు చేసే యంత్రాలను ఆత్మకూరులో ఏర్పాటు చేసి తద్వారా గిరిజనులు అధిక ఆదాయం పొందడం జరిగిందన్నారు. ఇదే తరహాలో శాస్త్రీయ పద్ధతిలో తేనెటీగల పెంపకాన్ని చేపట్టినట్టయితే నాణ్యమైన తేనెతో పాటు తేనెటీగల వలన వచ్చేటువంటి వివిధ ఉత్పత్తులను కూడా మార్కెటింగ్ చేసి అధిక లాభాలను పొందవచ్చు అన్నారు. శాస్త్రీయ పద్ధతిలో తేనెటీగల పెంపకాన్ని సమూహంగా వన్ దన్ వికాస కేంద్రాల ద్వారా చేపట్టినట్లయితే భవిష్యత్తులో నంద్యాల జిల్లా నుంచి తయారుచసిన ఈ తేనెను రాష్ట్ర మొత్తం కూడా సరఫరా చేసేందుకు మంచి వనరులు ఉన్నాయన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో అనుభవజ్ఞు చెప్పిన శాస్త్రీయ సలహాలను పాటించి తేనెటీగల పెంపకాన్ని చేపట్టి తమ స్థితిగతులను మెరుగుపరుచుకోవాలని కలెక్టర్ కోరారు. అసోసియేట్ డైరెక్టర్ ఆఫ్ రిసెర్చ్ డాక్టర్ ఎం జాన్సన్ మాట్లాడుతూ ఈ ఏడు రోజుల శిక్షణా కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం చెంచులకు జీవనోపాధి కల్పించుటలో భాగంగా శాస్త్రీయ పద్ధతిలో తేనెటీగల పెంపకం అనే శిక్షణ కార్యక్రమాన్ని నంద్యాల జిల్లా బండి ఆత్మకూరు మండలం నారపురెడ్డి కుంట గ్రామానికి చెందిన చెంచులకు ప్రత్యేకంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. శాస్త్రీయ పద్ధతిలో తేనెటీగల పెంపకం చేపట్టడం వలన అధిక ఆదాయాన్ని పొందడమే కాకుండా వారి యొక్క స్థితిగతులను కూడా మెరుగుపరచుకోవడం సాధ్యమవుతుందని తెలిపార. ఈ శిక్షణ కార్యక్రమం ప్రధానంగా ప్రస్తుతం అవలంబిస్తున్నటువంటి తేనే తీయుట పద్ధతుల కంటే కూడా నాణ్యమైన మరియు అధిక తేనె ను పొందవచ్చ న్నారు.ఏడిఆర్సి డిడి కె. చెన్నయ్య నాణ్యమైన తేనె లభ్యత అనేది ప్రశ్నార్ధకంగా ఉన్న పరిస్థితులలో ఇటువంటి శిక్షణ కార్యక్రమాలు తేనె తీగల పెంపకందార్లకు ఎంతగానో దోహదం చేస్తాయని తెలిపారు.ఈ సందర్భంగా నల్లమల హనీ బీ పార్క్ బలపనూరు గ్రామం వారు ఏర్పాటు చేసినటువంటి స్టాల్స్ ను సందర్శించి తేనెటీగల పెట్టెల నుండి తేనెను తీసేటువంటి విధానాన్ని తిలకించడం జరిగింది ఈ కార్యక్రమంలో నారపురెడ్డి కుంట గ్రామానికి చెందిన చెంచులు, నంద్యాల ప్రాంతీయ పరిశోధన స్థానం శాస్త్రవేత్తలు మరియు బోధనా మరియు బోధ నేతర సిబ్బంది పాల్గొన్నారు.

## మాదిగల పోరాటం చేసిన...

# మందకృష్ణ మాదిగకి ధన్యవాదాలు

### ఎస్సీ ఉపకులాలకు వర్గీకరణ ఆర్డినెన్సు సాధించిన శుభపరిణామం

### వర్షం వ్యక్తం చేసిన ఎస్సీ ఎస్టీ ఉపకులాలు సభ్యులు

**నెల్లూరు ఏప్రిల్ 21 సూర్య న్యూస్ :** పద్మశ్రీ మందకృష్ణ మాదిగ 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాట ఫలితంగా ఎస్సీ ఉపకులాలకు వర్గీకరణ ఆర్డినెన్సు సాధించిన శుభ తరుణంలో





ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి ఎంఈఎఫ్ ఆధ్వర్యంలో ఎంఎంఎస్ ఎంఎల్ఎఫ్ విహెచ్పిఎస్ కలసి కావలి పట్టణంలో విజయోత్సవ ర్యాలీ డప్పులతో, జండాలతో కళ కళ లాడింది..బాబా సాహెబ్ అంబేడ్కర్ మరియ జగ్జీవన్ రామ్ కి పూలమాలల అలంకరణ, మంద కృష్ణ మాదిగ ఫోటో కు పాలాభిషేకం ఘనంగా నిర్వహిం చడమైనది. తదనంతరం కేక్ కోసి అందరూ పంచుకొని సంబరాలు చేసుకున్నారు. .ఈ కార్యక్రమానికి ఎం ఎస్ పి కావలి నియోజకవర్గ అధ్యక్షుడు అక్కిలిగుంట యేసు మాదిగ నాయకత్వం వహించగా ఎంఎస్పి నాయకులు గోచిపాతల వెంకటేశ్వర్లు జాతీయ నాయకులు మంద వెంకటేశ్వర్లు మాదిగ, ఎంఈఎఫ జిల్లా అధ్యక్షుడు కొప్పర్తి కొండయ్య ఎం ఎల్ ఎఫ్ రాష్ట్ర నాయకులు గౌడపేరు కొండయ్య మాదిగ ముఖ్య అతిథులుగా విచ్చేసి గత 30 సంవత్సరాలుగా ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని నడిపించడంలో మంద కృష్ణ మాదిగ ఎదుర్కొన్న కష్టాలు, సాధించిన విజయాల గురించి తెలియజేశారు.. ఎస్సీ వర్గీకరణ తీర్పును అందించిన సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తులకు ,అందుకు సహకరించిన కేంద్ర ప్రభుత్వానికి. ఆర్డినెన్సు తో ఎస్సీ కులాలకు న్యాయం చేసిన రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు..ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు చేవూర ఎంఎస్పి నాయకులు జానకి మాల , ఎమ్మార్పీఎస్ టౌన్ అధ్యక్షుడు మంద మహేష్..కత్తి శివయ్య, చేవూరి వరప్రసాద్ కావలి నియోజకవర్గ ఎం ఈ ఎఫ్ సీనియర్ నాయకులు సీతారామయ్య, ఓరుపల్లి సుధాకర్, మందభాస్కర్,రాధయ్య,సుకుమార్ ,చంద్రశేఖర్ శ్రీహరి,రమణయ్య, చినరాములు రాఘవులు,సింగయ్య .కావలి నియోజకవరం లోని పరిసర గ్రామాలైన అరుంధతిపాలెం,ముసునూరు,జమ్మలపాలెం, ఆర్ సి పాలెం, కొత్తపల్లి, సర్వాయపాలెం, బోగోలు దగదర్తి,అల్లూరు మండలాలు మరియు కావలి పట్టణం నుండి విచ్చేసిన ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి వీహెచ్పీఎస్ కార్యకర్తలు నాయకులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

## హెల్మెట్ లేకుండా, మద్యం తాగి,వాహనాలు నడిపితే

# కఠిన చర్యలు తప్పవు : ఎస్.ఐ రమేష్ బాబు



**సోమందేపల్లి ఏప్రిల్ 21 సూర్య న్యూస్** మండల కేంద్రంలోని వై జంక్షన్ లో వాహనాలు తనిఖీ చేస్తూ హెల్మెట్ లేకుండా, మద్యం సేవించి, వాహనాలు నడిపే వారికి,డ్రైవింగ్ లైసెన్స్, ఆర్.సి,లేకుండా వాహనాలు నడిపే వారికి జరిమానాలు,వేయడం జరిగింది.అలాంటి వాహనాలు నడిపే వారిపై కఠిన చర్యలు తప్పవని,వారికి అవగాహన కల్పించడం జరిగిందని,సుమారు 15 వేల నుండి,5 వేల రూపాయలు జరిమాన విధించడం జరిగిందని ఎస్సై రమేష్ బాబు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏ.ఎస్.ఐ నారాయణస్వామి, జగన్ నాయక్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# బోడెవాండ్లపల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడుగా వైకాపా రవి

### చెవిరెడ్డి మోహిత్ రెడ్డి గెలుపు కోసం అహర్నిశలుగా కృషి చేస్తానంటూ వ్యక్తం...వైకాపా రాష్ట్ర విద్యార్థి విభాగం ఉపాధ్యక్షులు డా ఓబుల్ రెడ్డి సన్మానం

**చిన్నగొట్టిగల్లు ఏప్రిల్ 21 సూర్య న్యూస్** చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, మోహిత్ రెడ్డి ఆదేశాల మేరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బోడెవాండ్లపల్లి పంచాయతీ గ్రామ కమిటీ అధ్యక్షుడిగా రవి ని నియమించారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం బోడెవాండ్లపల్లి పంచాయతీలో గ్రామస్థాయి నుంచి పార్టీ క్యాడర్ను బలోపేతం చేస్తానట్లు తెలిపారు. చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, మోహిత్ రెడ్డి ఆదేశాల మేరకు పార్టీ గెలుపు కోసం అహర్నిషలుగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. తనపై నమ్మకంతో






ఎర్రవారి పాళెం మండలం బోదేవాండ్లపల్లి గ్రామానికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు చెవిరెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ కమిటీ అధ్యక్షుడిగా ఎన్నికైన రవికి పలువురు తమ అభినందనలు తెలిపారు. బోదేవాండ్లపల్లి గ్రామంలో అధ్యక్షుడు రవి నాయకత్వంలో పార్టీ గెలుపు కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని పలువురు పేర్కొన్నారు. అలాగే వైయస్ఆర్ విద్యార్థి విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు గా ఎన్నికైనా సందర్భంగా డా.బి.ఓబుల్ రెడ్డికి శాలువా, పూలమాల తో సత్కరించి శుభాకాంక్షలు తెలుపుతున్న ఎర్రవారిపాళ్యం మండలం యువజన విభాగం నేతలు బొకే వెంకటరమణ నాయక్,సుబ్బు నాయక్,రెడ్డి ,వెంకటేష్ నాయక్, సాగర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ర్యాలీ జగన్మోహిని కేశవ స్వామికి భక్తులు విరాళం

**ఆత్రేయపురం ఏప్రిల్ 21 సూర్య న్యూస్:** ఐదు బుధవారాలు ఐదు ప్రదక్షిణాలు చేస్తే చాలు కోరిన కోర్కెలు తీర్చే కలియుగ దైవం ప్రముఖ పుణ్యక్షేత్రం స్వయంభు శ్రీ జగన్మోహిని కేశవ స్వామి ఆలయానికి భక్తులు విరాళం అందజేశారు. విశాఖపట్నంకి చెందిన సూరే శ్రీనివాసన్,




వసుంధర రాణి దంపతులు ఇద్దరూ కలిసి స్వామివారిని దర్శించుకుని జగన్మోహిని కేశవ గోపాల స్వామి వారిని దర్శించుకొని అన్నదాన పథకమునకు రూ.5,116 లు విరాళంగా ఆలయ అధికారులకు అందజేశారు. ఆలయ ఈవో భాగవతుల వెంకటరమణమూర్తి దాతలకు స్వామి వారి చిత్రపటం, చరిత్ర పుస్తకం ఇచ్చి సత్కరించారు. అర్చక స్వాములు,ఆలయ సూపర్డెంట్ శ్రీను పాల్గొన్నారు.

## నిందితులు తరచూ...

# న్యాయవాదులను సంప్రదించాలి

### జిల్లా న్యాయాధికారి సంస్థ కార్యదర్శి శివప్రసాద్ యాదవ్


**హిందూపురం ఏప్రిల్ 21 సూర్య న్యూస్** కేసుల వివరాలను తెలుసుకొనేందుకు ఉపకారాగారంలో ఉన్న నిందితులు తరచూ న్యాయవాదులను సంప్రదించుకునే అవకాశం



ఉందని జిల్లా న్యాయ అధికారి సంస్థ కార్యదర్శి శివప్రసాద్ యాదవ్ సూచించారు. బంధువుల ద్వారా న్యాయవాదులకు సమాచారం అందించి కలుసుకోవచ్చన్నారు. సోమవారం స్థానిక ఉపకారాగారాన్ని ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఉపకారాగారంలో ఉన్న నిందితులు, ఎప్పటినుంచి కారాగారంలో ఉంటున్నారు, ఎలాంటి నేరాలు చేశారు, న్యాయవాదులు ఉన్నారా, వైద్య సదుపాయం, బోధన పదార్థాల నాణ్యత తదితర అంశాలను నిందితులతో నేరుగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ఉపకారాగారంలో 18 ఏళ్ల లోపు, 70 సంవత్సరాలు పైబడిన నిందితులు ఉంటే వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. అదే విధంగా ఉపకారాగారంలో అధికారులు, సిబ్బంది కుల వివక్ష ప్రదర్శిస్తుంటే తెలియజేయాలని, జైళ్లలో కుల వివక్షకు తావు లేదన్నారు. ఇకపోతే నిందితులు తరచూ బంధువులను కలుసుకుంటున్నారా, కేసుల విషయాలను చర్చిస్తున్నారా అన్న అంశాలపై న్యాయమూర్తి ఆరా తీశారు. కేసుల విషయంపై తరచూ న్యాయవాదులను సంప్రదించి తెలుసుకోవాలన్నారు. అర్హత ఉన్న నిందితులు దరఖాస్తు చేసుకుంటే పరిశీలించి ఉచిత న్యాయ సహాయం అందించేందుకు చర్యలు తీసుకుంటామని శివప్రసాద్ యాదవ్ తెలిపారు. అదేవిధంగా దీర్ఘకాలిక జబ్బులతో బాధపడుతున్న నిందితులు కూడా సమాచారాన్ని అధికారులకు తెలియజేయాలని సూచించారు. ఇందులో భాగంగా ఇరువురు నిందితులు వైద్య పరంగా తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు న్యాయమూర్తి దృష్టికి తీసుకెళ్లగా వెంటనే మెరుగైన చికిత్సలు చేయించేందుకు చర్యలు తీసుకోవాలని ఉపకారా గార అధికారి హనుమప్పకు సూచించారు.ఈ కార్యక్రమంలో న్యాయవాదులు కళావతి, సంతోషి కుమారి, మురళి, లోక్ అదాలత్ సిబ్బంది హేమావతి తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదానం

**పులివెందుల ఏప్రిల్ 21సూర్య న్యూస్:** అలియాన్స్ ఫర్ పాస్టర్స్ డెవలప్మెంట్, పులివెందుల, ద్వారా పాస్టర్ డేవిడ్ ఆధ్వర్యంలో సోమవారం 100 మందికి అన్నదానం



చేశారు. ఇప్పట్ల వద్ద గల లీలావతి వృద్ధాశ్రమం, పులివెందుల పట్టణంలోని దివ్యాంగుల ఆశ్రమం, నిరాశ్రయ వసతిగృ హం, లింగాల దీనబంధు ఆశ్రమంలో అన్న దాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానవ సేవే మాధవ సేవ నిస్వార్థ సేవలతోనే ఎనలేని కీర్తి ప్రతిష్టలు లభిస్తాయని అన్నారు. మానవతా దృక్పథంతో సేవలు చేసినప్పుడే పుణ్యప్రాప్తి కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయన్స్ ఫర్ పాస్టర్స్ డెవలప్మెంట్ అధ్యక్షులు ఆర్ ప్రశాంత్, వైస్ ప్రెసిడెంట్. ఉదయ్ కిరణ్, సెక్రటరీ దేవరాజ్, ట్రెజరర్. కృప రాజ్, నెంబర్ డేవిడ్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నేతాజీ పురపాలక సంఘ

# పాఠశాల వార్షికోత్సవం

**హిందూపురం ఏప్రిల్ 21 సూర్య న్యూస్:** స్థానిక పట్టణంలో ఉన్న నేతాజీ మునిసిపల్ ఉన్నత పాఠశాల యొక్క వార్షికోత్సవాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో





ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా మునిసిపల్ చైర్ పర్సన్ డి.ఈ. రమేష్ కుమార్ హాజరయ్యారు.ఈ సందర్భంగా మునిసిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు చదువుతో పాటు క్రమశిక్షణతో కలిగిన విలువలను ఉపాధ్యాయులు బోధిస్తారని, ప్రతి విద్యార్థి భవిష్యత్ లో అగ్రస్థానంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తెలియజేశారు. ఉపాధ్యాయుల సిబ్బంది అందరూ మునిసిపల్ చైర్ పర్సన్ కి పూలమాలలు, శాలువాలతో సన్మానం చేసి మెమోంటోని బహుకరించారు.అనంతరం ఆటల పోటీలలో విజయం సాధించిన విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేసారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ నాగేంద్రమ్మ, వార్డు ఇంచార్జ్ మోదా శివ, విద్యా కమిటీ చైర్మెన్ పాండురంగ, వైస్ చైర్మెన్ రేష్మా, ఉపాధ్యాయునీ, ఉపాద్యాయులు కృష్ణ మోహన్, సువర్చల, నాగప్ప , విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రత్యేక పూజలందుకున్న వైష్ణవి దేవి



**చౌడేపల్లి ఏప్రిల్ 21 సూర్య న్యూస్ :** మండలం లోని పుదిపట్లలో వెలసివున్న వైష్ణవీ దేవి ఆలయం లో సోమవారం ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అర్చకు రాలు శ్రావణి ఉదయాన్నే ఆలయం లోని ఆంజనేయ స్వామి వారిని,వైష్ణవి దేవి అమ్మ వారిని ప్రత్యేకంగా అలంకరించి పంచామృతా భిషేకాలు చేశారు.అశేష సంఖ్య లో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు.ఆమ్మవారిని దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమం లో ఆలమ నిర్మాణ దాత వినోద్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పెళ్లిరోజు సందర్భంగా అభాగ్యులకు

# అన్నదాన కార్యక్రమం

### : రజిని ట్రస్టు రక్త బంధం ట్రస్టు

**ధర్మవరం ఏప్రిల్ 21 సూర్య న్యూస్:** పట్టణం కి చెందిన రజిని ట్రస్టు, రక్త బంధం ట్రస్టు నాగరాజు, కిరణమ పెళ్లిరోజు సందర్భంగా ధర్మవరం రైల్వే స్టేషన్ చుట్టుపక్కల నిరాశ యాత్రీకులకు అన్నదానము చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో నాగరాజు మాట్లాడుతూ రోజున మా పెళ్లిరోజు సందర్భంగా అభాగ్యులకు అన్నదానంచేయడం జరిగింది అలాగే ప్రతిరోజు ఏదో కార్యక్రమం చేయడం చాలా సంతోషంగా ఉంది.ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు జయ ప్రకాష్, మాట్లాడుతూ మన ఇంట్లో జరిగే ఫంక్షన్లకు కానీ వర్ధంతి కానీ మనకు ఉన్నదాంట్లో ఇలాంటి కార్యక్రమాలుచేయడం చాలా సంతోషకరమని





తెలియజేశారు ట్రస్ట్ సభ్యులు ఉదయ్ కుమార్, మాట్లాడుతూ అన్నదానము రక్తదానం చేయాలనుకున్నవాళ్లు9391553146,9731135903 ఫోన్ నెంబర్ సంప్రదించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు, సమాజ సేవకులు నాగరాజు, జయ ప్రకాష్, ఉదయ్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

# బాష్యం స్కూల్ నందు కల్చరల్ డే కార్యక్రమం







**దేవరపల్లి ఏప్రిల్ 21సూర్య న్యూస్**

భాష్యం స్కూల్ నందు కల్చరల్ డేను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా భాష్యం జోనల్ ఇంచార్జ్ వి.ఆంజనేయులు మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతోపాటుగా సహపాఠ్య కార్యక్రమాలైన క్విజ్, వక్తృత్వం, స్పెల్ బీ వంటి పోటీలు మరియు క్రీడలు, నృత్యం, యోగా వంటి పాఠ్యేతర కార్యక్రమాలలో విద్యార్థులను భాగస్వామ్యులను చేయడం లో గత పది సంవత్సరాలుగా సహకరిస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలియజేసారు . వివిధ పోటీలలో ప్రతిభ కనబరచిన విద్యార్థు లకు బహుమతులను ప్రదానం చేసారు.అనంతరం విద్యార్థు లు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.ఈ కార్యక్రమంలో భాష్యం స్కూల్ ప్రిన్సిపల్ పి.పేరయ్యానాయుడు, చాంప్స్ ప్రిన్సిపల్ షేక్ షబానా ఉపాధ్యాయులు, ఉపాద్యాయేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# సాంకేతిక పరిజ్ఞాన ఘనత సీఎం బాబుదే

**మండల క్లస్టర్ ఇంచార్జ్ కొట్టే శివ కుమార్...మన మిత్ర వాట్సప్ లతోనే ప్రభుత్వ సేవలు**

**చిన్నగొట్టిగల్లు ఏప్రిల్ 21 సూర్య న్యూస్:** సాంకేతిక పరిజ్ఞానాన్ని సామాన్యుని కూడా అందించిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దేనని క్లస్టర్



ఇన్చార్జ్ కొట్టే కుమార్ అన్నారు. సోమవారం క్లస్టర్ ఇంచార్జ్ కొట్టే శివకుమార్ ఆధ్వర్యంలో మన మిత్ర వాట్సప్ ద్వారా ప్రభుత్వ సేవల పై అధికారులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కొట్టే శివకుమార్ మాట్లాడుతూ సామాన్యుడు కూడా ఒక్క వాట్సాప్ 95523 00009 నెంబర్ తో ప్రభుత్వ సేవలను అందుకోవడం చారిత్రాత్మకమన్నారు. ఒకప్పుడు సామంతులకే పరిమితమైన సాంకేతిక పరిజ్ఞానం, నేడు మారుమూల గ్రామాలలో ఉన్న సామాన్యులకు కూడా అందుబాటులోకి తీసుకొచ్చిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దేనని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న హైదరాబాదును కూడా హైటెక్ సిటీని చేసి సాంకేతిక రంగం లో విప్లవాత్మకమైన సంస్కరణలతో మారుమూల ప్రాంతాలకు కూడా పరిజ్ఞానాన్ని అందించారని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఒక విజన్ ఉన్న నాయకుడని ఆయన కృషి తోనే యువతకు, రాష్ట్రానికి భవిష్యత్తు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమం లో ఈవోపీఆర్ ది సోమశేఖర్ రెడ్డి సతీష్ కుమార్ విజయ్ కుమార్ అనంత చంద్రశేఖర్ గురుమూర్తి మురళి సురేంద్ర రామకృష్ణారెడ్డి మల్లీ వెంకటరెడ్డి వెంకీ నాగభూషణ చిట్టి చెంగయ్య వెల్ఫేర్ అసిస్టెంట్ ఆలీ ఖాన్ స్వచ్ఛభారత్ గిరి మల్లీ ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### శ్రీనివాసులు పుట్టినరోజు సందర్భంగా అభాగ్యులకు

# అన్నదాన కార్యక్రమం

**ధర్మవరం ఏప్రిల్ 21 సూర్య న్యూస్** పట్టణంకి చెందిన రజిని ట్రస్టు, రక్త బంధం ట్రస్టు ఆధ్వర్యంలో ధర్మవరం పట్టణం కి చెందిన శ్రీనివాసులు అనంతపూర్ శ్రీకృష్ణ మౌనిక





మెడికల్ ఏజెన్సీ పుట్టినరోజు సందర్భంగా ధర్మవరం రైల్వే స్టేషన్ చుట్టుపక్కల నిరాశ యాత్రీకులకు అన్నదానము చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కేతా లోకేష్ మాట్లాడుతూ రోజున మా మిత్రులు ఆపదలో ఆపద్బాంధవుడు మంచికి మారుపేరు శ్రీనివాసులు పుట్టినరోజు సందర్భంగా అభాగ్యులకు అన్నదానంచేయడం గొప్పదానం ఇలాంటి కార్యక్రమాలు చేయడం చాలా సంతోషంగా ఉంది. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు కన్నా వెంకటేష్,మాట్లాడుతూ మన ఇంట్లో జరిగే ఫంక్షన్లకు కానీ వర్ధంతి కానీ మనకు ఉన్నదాంట్లో కొంతైనా పేదవారికి పంచడం చాలా సంతోషకరమని తెలియజేశారు ట్రస్ట్ సభ్యులు శంకర, మాట్లాడుతూ అన్నదానము రక్తదానం చేయాలనుకున్నవాళ్లు 9391553146, 9731135903 ఫోన్ నెంబర్ సంప్రదిం చాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు, సమాజ సేవకులు కేతా లోకేష్, కన్నా వెంకటేష్, శంకర్,తదితరులు పాల్గొన్నారు.

### రాష్ట్ర అభివృద్ధి,సంక్షేమం...

# కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం

**- మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి**

**సూళ్లూరుపేట ఏప్రిల్ 21 సూర్య న్యూస్:** రాష్ట్ర అభివృద్ధి సంక్షేమ కూటమి ప్రభుత్వం తోనే సాధ్యమవుతుందని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అన్నారు. ఆదివారంసూళ్లూరుపేట నియోజక వర్గం నాయుడుపేట మండలంలోని



పుదురీరులో జరిగిన కార్యక్ర మంలో మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి సమక్షంలో వైసీపీ నేత,మాజీ పుదూరు సర్పంచ్ గోనుపల్లి గురుమూర్తి, ఎస్ జె జువెలరీస్ అధినేత పొట్లపూడి రాజేష్ తో పాటు పలువురు వైసీపీ నేతలు తెలుగుదేశం పార్టీలో ఈ సందర్భంగా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి వారికి తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. తొలుత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన సందర్భంగా భారీ కేక్ కట్ చేసి పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ ఆధ్వర్యంలో పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు మంత్రి ఆనం రామనారాయణ రెడ్డికి శాలువాలు కప్పి పుష్ప గుచ్చాలు అందజేసి ఘనంగా సన్మానించారు. అనంతరం మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడారు. సామాన్య రైతు కుటుంబంలో జన్మించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దేశ రాజకీయాల్లో అగ్ర స్థానంలో ఉంటూ ఎన్నికల హామీలను 90 శాతం అమలు చేశారని తెలియజేశారు. సేవ చేయడానికి మాత్రమే రాజకీయాల్లోకి రావాలని తెలిపారు. భయపడి రాజకీయాలు చేయబోమన్నారు. వాలంటీర్ లు లేకుండా ప్రతి నెల ఒకటవ తేదీ పెన్షన్లు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. 68 లక్షల కుటుంబాలకు ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వం 10.50 లక్షల కోట్ల రూపాయల అప్పులు చేసి వెళితే వాటిని అధిగమించి అభివృద్ధి,సంక్షేమ పథకాలను కొనసాగిస్తున్నామని తెలియజేశారు. రాష్ట్రంలో మత సామ్రాజ్యానికి ప్రతిగా పరిపాలన సాగిస్తున్నట్లు తెలిపారు. తిరుపతి నెల్లూరు జిల్లాలకు సాగు తాగునీటి అందించేందుకు కండలేరు జలాశయం నుండి నీటిని విడుదల చేసేలా ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. సూళ్లూరుపేట నియోజకవర్గ అభివృద్ధికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. నూతనంగా పార్టీలో చేరిన పొట్లపూడి రాజేష్ మాట్లాడుతూ తాను ఏ పార్టీలో ఉన్న నిబద్ధతతో పనిచేశానని తెలిపారు. మాజీ ఎంపీ సూళ్లూరుపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి నెలవల సుబ్రహ్మణ్యం,ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ ఆధ్వర్యంలో సీనియర్ నాయకుల సహకారంతో పార్టీ పటిష్టతకు పని చేస్తామని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నరసింహ యాదవ్ నాయుడుపేట మండల పార్టీ అధ్యక్షులు సన్నారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి పట్టణ పార్టీ అధ్యక్షుడు షేక్ రఫీ, తెలుగుదేశం పార్టీ నాయకులు పసల గంగా ప్రసాద్,సంచి కృష్ణయ్య, విజయ్ కుమార్ నాయుడు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

# మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో

**19 సంవత్సరాల నుండి ఉద్యోగ భద్రత కరువైంది ..ఉద్యోగ భద్రత కల్పించాలని కలెక్టర్ కు వినతి పత్రం**

**రాజమహేంద్రవరం ఏప్రిల్ 21 సూర్య న్యూస్:** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో సుమారు 19 సంవత్సరాల నుండి విధులు నిర్వహిస్తున్నప్పటికీ ఉద్యోగ భద్రత కరువైందని, దేశంలోనే ఉపాధి హామీ పథకము ఆంధ్రప్రదేశ్ మొదటి స్థానంలో నిలబెట్టడంలో ఫీల్డ్ అసిస్టెంట్ల కృషి కీలకమైనదని క్షేత్ర సహాయకుల సంక్షేమ సంఘం(ఫీల్డ్ అసిస్టెంట్)రాష్ట్ర కోశాధికారి డి. సూర్యచంద్ర పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం స్థానిక కలెక్టర్ కార్యాలయంలో పి.జి. ఆర్.ఎస్ లో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్లకు ప్రస్తుతము ఇస్తున్న వేతనం రూ.5745 మాత్రమేనని చాలీచాలని జీతంతో కుటుంబాన్ని పోషించడం చాలా కష్టతరంగా ఉందని ఆయన





ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వము, ప్రభుత్వ అధికారులు స్పందించి ఫీల్డ్ అసిస్టెంట్ యొక్క కష్టాలను గుర్తించి కనీస వేతనం రూ .26,000 చెల్లించాలని కోరారు. సుమారు 2019 నుంచి పనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్ లను రెగ్యులర్ చేయాలని ఎఫ్ ఎ ఎస్ ఎం జె ఎం ల అందరికీ ఎఫ్ టి ఈ లను వర్తింప చేయాలన్నారు. అర్హత అనుభవం కలిగిన ఫీల్డ్ అసిస్టెంట్లకు పదోన్నతి కల్పించాలని కోరుతున్నామని జాతీయ ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### ప్రజల సమస్యల పరిష్కారం పట్ల అధికారులు

# చొరవ చూపాలి

**మంత్రి సవితమ్మ అధికారులకు ఆదేశం**

**సోమందేపల్లి ఏప్రిల్ 21 సూర్య న్యూస్** మండల అధికారుల తో సమీక్ష సమావేశం నిర్వహించిన బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మ,ఈ సందర్భంగా మంత్రి





సవితమ్మ మాట్లాడుతూ ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు, గ్రామ స్వరాజ్యం తోనే గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి సాధ్యం అని ముఖ్యమంత్రి కలలు సాకారం కావాలంటే ముఖ్యంగా మండల అధికారుల సహాయ సహకారాలు ఎంతో అవసరం అని మండల అధికారులందరూ కలిసి కట్టుగా వుండి మండల అభివృద్ధికి తోడ్పాటు అందించాలని చెప్పారు. గ్రామాల్లో అభివృద్ధికి రాజకీయ నాయకులు కూడా అధికారులకు తోడ్పాటు అందించాలని తెలిపారు. ప్రజలకు అవసరమైన విషయాలు గురించి చర్చించాలని, అధికారులు ప్రజా సమస్యల పరిష్కారం పట్ల శ్రద్ధ చూపాలని మంత్రి సవితమ్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలం లోని అన్ని శాఖల అధికారులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

### దివ్యాంగుల పునరావాస కేంద్రం ద్వారా

# రూ.8,500 వీల్ కుర్చీ పంపిణీ

**విభిన్న ప్రతిభావంతుల అభివృద్ధి సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది:జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు**

**రాజమహేంద్రవరం( సిటీ) ఏప్రిల్ 21సూర్య న్యూస్:** విభిన్న ప్రతిభావంతుల అభివృద్ధి సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆ దిశగా పలు కార్యక్రమాలను వారి



సంక్షేమానికి అమలు చేస్తోందని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పిజి ఆర్ఎస్ సమావేశ మందిరం లో విభిన్న ప్రతిభావంతురాలు అయిన మల్లిం వెంకటేశ్వరి కి ఉమా ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో జిల్లా దివ్యాంగుల పునరావాస కేంద్రం ద్వారా రూ.8,500 విలువ చేసే వీల్ కుర్చీ పంపిణీ జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జేసీ చిన్న రాముడు మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతుల స్వతంత్రతను, జీవన నాణ్యతనుమెరుగుపరచడానికి విద్యను అభ్యసించేందుకు, వారి కాళ్ళపై వారు ఆర్థికంగా నిలబడడం కోసం ఉపకరణాలు ఎంతగానో దోహదపడతాయన్నారు. ఉప కరణాల పంపిణీ ద్వారా వారికి అవసరమైన సహాయక పరికరాలను అందించడం శుభ పరిణామమన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ టీ సీతారామమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ మద్యం కేసు లో ముగ్గురు అరెస్ట్

**హిందూపురం ఏప్రిల్ 21సూర్య న్యూస్ :** డిప్యూటీ కమీషనర్, అనంతపురం ఆదేశాల మేరకు ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్, హిందూపూర్ స్టేషన్ పరిధిలోని నంది సర్కిల్, హిందూపూర్ పట్టణం నందు గొల్ల మారుతీ, నారాయణ,



రాజు, అను వారు అంబేద్కర్ నగర్, హిందూపూర్ కు చెందిన ముగ్గురు వ్యక్తుల మీద రెండు కేసులు నమోదు చేసి, వారి వద్ద నుండి కర్ణాటక రాష్ట్రము నకు చెందిన 240 హయవార్డ్స్ విస్కీ సుమారు( 25 లీటర్లు) మద్యం ను స్వాధీన పరచుకొని రిమాండ్ కు పంపడమైనది. ఈ కార్యక్రమం నందు ఎస్ఐలు పృథ్వీ,ఫరూక్, నారాయణ స్వామి, హెడ్ కానిస్టేబుల్స్ నరసింహ,వెంకటేష్, రమణ,సతీష్, కానిస్టేబుల్స్ అంజి, సురేష్, రవీంద్ర, కుమార్, రంగదామా, శివ, సుధాకర్ రెడ్డి, ఉష్మాన్, విశాలాక్షి,తదితరులు పాల్గొన్నారు.

### పిడిఎస్‌యూ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో...

# ధర్నా కార్యక్రమం

**హిందూపురం ఏప్రిల్ 21సూర్య న్యూస్** ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ముందస్తు ప్రచారాలు అడ్మిషన్లు నిర్వహిస్తున్న శ్రీ చైతన్య పాఠశాల పైన చర్యలు తీసుకోవాలి అనిచైతన్య పాఠశాల ముందు ధర్నా నిర్వహించడం జరిగింది ఈ సంద ర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ముందస్తు ప్రచారాలు అడ్మిషన్లు నిర్వహిస్తూ యూకేజీ




నుండి పదవ తరగతి వరకు 22 వేల రూపాయలు నుంచి 34 వేల వరకు ఫీజులు వసూలు చేస్తూ ఈ పాఠశాలలోనే పాఠ్యపుస్తకాలు మరియు ఇతర సమగ్రి కొనాలి అని నిబంధన పెట్టి 5000 నుంచి 9000 వరకు మరో రూపంలో ఫీజులు వసూలు చేస్తున్నారు. సంవత్సరం పూర్తికాక ముందే వచ్చే సంవత్సరానికి సంబంధించి పాఠ్యపుస్తకాలు కొనాలని విద్యార్థి తల్లిదండ్రులను ఒత్తిడి చేస్తున్నారు. ఈ రకంగా విద్యార్థులకు కల్పించాల్సిన సౌకర్యాలు కల్పించకుండా వేల రూపాయల ఫీజులను వసూలు చేస్తున్నారు. చైతన్య పాఠశాలలోనే కొత్తగా సి బ్యాచ్ ని ప్రారంభించి ఫీజులు బాగా కట్టే విద్యార్థులను ఎంపిక చేసుకుని ఈ పాఠశాలలోనే సపరేటుగా నాలుగు గదులలో తరగతులు నిర్వహిస్తు ఈ సి బ్యాచ్ విద్యార్థులకు ఆరో తరగతికి నుంచి తొమ్మిదవ తరగతి వరకు 48000 నుంచి 63000 వరకు ఫీజులో పెట్టి కొత్త వ్యాపారాన్ని ప్రారంభించారు దానితోపాటు విద్యార్థుల తల్లితండ్రుల్ని ఆకర్షితమైన పేర్లు పెట్టి అధిక ఫీజులు వసూలు చేస్తున్నారు. కనుక ఈ యాజమాన్యం ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నది కనుక ఈ పాఠశాల పైన శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశాము లేనిపక్షంలో పెద్ద ఎత్తున పోరాటం నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యూ జిల్లా కార్యదర్శి బాబావలి పి డి ఎస్ యూ జిల్లా సహాయ కార్యదర్శి భగత్ నందీశ్,పట్టణ నాయకులు రాజు, దిలీప్,నరేష్,అక్షయ్ కుమార్, నరేంద్ర, లోకేష్, ప్రవీణ్ తిప్పేస్వామి,వీరేష్ పాల్గొన్నారు.

# అక్రమ కేసులు సరైన పద్ధతి కాదు

**కూటమి ప్రభుత్వం పాపాలను ప్రజలు నాలుగు సంవత్సరాలు మొయ్యాలి**

**నెల్లూరు ఏప్రిల్ 21 సూర్య న్యూస్** నగరంలోని వైఎస్ఆర్సిపి జిల్లా పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించిన ఉదయగిరి నియోజకవర్గ సమన్వయకర్త శ్రీ మేకపాటి రాజగోపాల్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లా పార్టీ అధ్యక్షులు కాకాని గోవర్ధన్ రెడ్డి గని అక్రమ కేసులు పెట్టి అరెస్టు వారిని తీసుకొని ఇబ్బంది పెట్టాలని చూస్తున్నారు. కూటమి నేతలు తమ పలుకుబడిన ఉపయోగించి కోర్టులో బెయిల్ కూడా రాకుండా ప్రయత్నాలు చేస్తున్నారు అని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ప్రజలకు పాలన అందించడం మానేసి వైఎస్ఆర్ సీపీ నాయకులను అక్రమ కేసులతో వేధించడమే పనిగా పెట్టుకున్నారు అని తెలిపారు. కాకాని గోవర్ధన్ రెడ్డి రైతుల సమస్యల పైన, ఫీజు రియంబర్స్మెంట్ , ఇతర ప్రజా సమస్యలపై బలంగా తన గొంతు వినిపిస్తున్నాడని ఆయనపై అక్రమ కేసులు పెట్టడం జరిగింది. ఇదేవిధంగా ప్రతి ఒక్కరు గొంతు నొక్కాలని కూటమి నాయకులు ప్రయత్నిస్తున్నారు అన్నారు. ఇది సరైన పద్ధతి కాదు, మా అన్నగారైన మేకపాటి రాజమోహన్ రెడ్డి మొదటిసారి ఉదయగిరి శాసనసభ్యునిగా ఎన్నికైన సందర్భంగా అప్పటి ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు శాసనసభ్యుడు అంటే రాజమోహన్ రెడ్డి లా ఉండాలని మెచ్చుకున్నారు. పార్టీలు చూడకుండా ఒక కాంగ్రెస్ ఎమ్మెల్యేగా ఉన్న మా అన్నను తెలుగుదేశం ముఖ్యమంత్రిగా ఉన్న రామారావు మెచ్చుకోవడం జరిగింది. అటువంటి




రాజకీయాలను వదిలేసి ఎదుటి పార్టీ వ్యక్తులను ఇబ్బంది పెట్టడం పనిగా పెట్టుకుని ఇప్పుడు చంద్రబాబు ప్రవర్తిస్తున్నారు అని చెప్పారు. ఎన్నికల ముందు అలివి గాని హామీలతో మేనిఫెస్టో ప్రకటించి సూపర్ సిక్స్ పథకాలను టు ప్రజలును నమ్మించి అధికారం చేపట్టిన చంద్రబాబు గెలిచిన తర్వాత సూపర్ సిక్స్ పథకాలు ఏవయ్యా అంటే ఆకాశం వైపు చూసి పథకాలు ఎలా అమలు చేయాలో అర్థం కావడం లేదు, భయం వేస్తుంది చెప్తున్నారు తప్ప ఇచ్చిన హామీలను నెరవేర్చే ఆలోచన చేయడం లేదు. చంద్రబాబు ప్రజలనే కాకుండా కుటుంబ సభ్యులను కూడా మోసం చేసిన వ్యక్తి, రామారావు కుటుంబ సభ్యులను ఎలా మోసం చేశాడో, దూరం పెట్టాడో మనం చూశాం. చంద్రబాబు 2014 బి19 మధ్యలో నేను చెప్పిన హామీలు ఏవి నెరవేర్చకపోయినా మళ్లీ నన్ను ఇప్పుడు నన్ను ఓటేశారు కదా అని ఆలోచనలో ఉన్నాడు. ఆయన ఇచ్చిన హామీలు నమ్మి మనిషి ఎంతో కొంత మారి ఉంటాడు అనే ఉద్దేశంతో ఓట్లు వేసి గెలిపించుకొని ముఖ్యమంత్రి చేసుకున్నందుకు ఈరోజు ఈ శిక్ష అనుభవిస్తున్నాం. ఇంకో నాలుగు సంవత్సరాలు అనుభవించాల్సిందే కానీ ఇప్పటినుండి అయినా ఆయన మాది ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చకపోతే ఇదేవిధంగా అక్రమ కేసులు, గొడవలు చేస్తూ అందరిని భయపెట్టాలనుకుంటే కుదరదు. ఇప్పటికైనా ఆయన మారి సరైన పాలన చేస్తాను ఆశిస్తున్నాం.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

# మజ్జిగ పంపిణీ కార్యక్రమం

**రాయదుర్గం ఏప్రిల్ 21 సూర్య న్యూస్** సూర్య సేవా సమితి సభ్యులను అభినందించిన మాజీ మున్సిపల్ చైర్మన్ లు రాయదుర్గం పట్టణం సూర్య సేవ సమితి ఆధ్వర్యంలో



ఏర్పాటు చేసిన మజ్జిగ పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేసినందుకు చాలా ఆనందంగా ఉందని మాజీ మున్సిపల్ చైర్మన్ లు గాజుల వెంకటేశులు, మహబూబ్ పీరా, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ టంకశాల హనుమంతు ఆశాభావం వ్యక్తం చేశారు.ఇలాంటి మంచి కార్యక్రమం ఏర్పాటు చేసినందుకు సూర్య సేవా సమితి సభ్యులందరికీ పేరు పేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు.ఈ కార్యక్రమం ప్రభుత్వ విప్ కాల్వ శ్రీనివాసులు ప్రారంభోత్సవం చేసినందుకు సంతోషం వ్యక్తం చేశారు. సూర్య సేవా సమితి సభ్యులు భవిష్యత్తులో మరిన్ని మంచి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాలని వారు తెలిపారు. కార్యక్రమంలో ప్రెసిడెంట్ పసుపులేటి వెంకటేష్ ఆధ్వర్యంలో, బిసా శ్రీనివాసులు,తాయి రాజశేఖర్,సి. మల్లికార్జున, పామిడి తిప్పే స్వామి, డాక్టర్ షబ్బీర్, హిందీ ఉపాధ్యాయులు సురేష్, బత్తుల తిప్పేస్వామి ,కనికే నిదానంద సహకారంతో మజ్జిగ పంపిణీ కార్యక్రమం జరిగింది.

### ఉర్దూ పాఠశాలని ఎంపీయుపి పాఠశాలల్లో

# విలీనం చేయవద్దు

**ఉర్దూ పాఠశాలని యధావిధిగా కొనసాగించాలి**

**ఉర్దూ పాఠశాల చైర్మన్ పఠాన్ షానావాజ్**

**నెల్లూరు ఏప్రిల్ 21 సూర్య న్యూస్** జిల్లాలోని ఏఎస్ పేట మండల కేంద్రంలో ఉన్న ఉర్దూ పాఠశాలను ఎంపీయూపీ పాఠశాలలో విలనం చేయవద్దని కోరుతూ సోమవారం ప్రజా



సమస్యల పరిష్కార వేదికలో నెల్లూరు జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ కు ఉర్దూ పాఠశాల చైర్మన్ పఠాన్ షానావాజ్, పఠాన్ సందాని ఖాన్, ఎస్ ఎం బాషా అలియాస్ గండువారిపల్లి భాష పలువురుతో కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఉర్దూ పాఠశాల చైర్మన్ పఠాన్ షానావాజ్ మాట్లాడుతూ ఎఎస్ పేట మండల కేంద్రంలో ఉన్న ఉర్దూ పాఠశాలని ఎంపీయూపీ పాఠశాలలో విలనం చేయవద్దని.. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్ కు వినతి పత్రాన్ని అందించడం జరిగిందన్నారు. ఉర్దూ పాఠశాలను ఎంపీయూపీ పాఠశాలలో విలీనం చేయడం వలన ఉర్దూ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు అందరూ ఎంతో నష్టపోతారని.ఈ పాఠశాల కనీసం 70సంవత్సరాల నుండి ఎంతోమంది విద్యార్థులకు ఎన్నో రంగాలలో రాణించే విధంగా తీర్చిదిద్దిందని,అలాగే ముస్లిమ్స్ జనాభా ఎక్కువ ఉన్న ఏఎస్ పేటలో ఉర్దూ పాఠశాల ఎంతో అవసరం అన్నారు.ఉన్నత అధికారులు ఈ విషయంపై స్పందించి.. ఉర్దూ పాఠశాలని విలనాన్ని ఆపి.. యధావిధిగా ఉర్దూ పాఠశాలను కొనసాగే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

### తాగునీరు సమస్య పరిష్కరించాలని తెలుగుదేశం పార్టీ

# ఎమ్మెల్యే జేసి అస్మిత్ రెడ్డి ఆదేశం

**యాడికి ఏప్రిల్ 21 సూర్య న్యూస్** మండలం లోని పలు కాలనీలలో తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి సోమవారం ఉదయం తాగునీరు అందటం లేదని సమస్య




పరిష్కరించాలని డి,ఈ రాంగోపాల్ రెడ్డి, క్లాస్ 1 కాంట్రాక్టర్ హరి నాథ్ రెడ్డి నిఆదేశించారు.ఎమ్మెల్యే ఆదేశాలతో ఉదయం 5 గంటల నుండి రాంగోపాల్ రెడ్డి, హరినాథ్ రెడ్డి మండల కన్వీనర్ రుద్రమ నాయుడు, పట్టణ అధ్యక్షులు వెలిగండ్ల ఆదినారాయణ, పంచాయతీ వాటర్ మెన్ లు కాలనీలో కలియతిరిగి అప్పటికప్పుడే రాఘవేంద్ర కాలనీ, నారాయణ స్వామి కాలనీలకు నీళ్లు విడుదల చేసి స్థానికులతో మాట్లాడారు. చాలా రోజుల తర్వాత ఇలా కాలనీలలోకి అధికారులు నాయకులు వచ్చి, కాలనీవాసులను పలకరించడంతో ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆర్ డబ్ల్యు ఎస్ డి ఈ రాంగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ఇప్పటినుండి పగటిపూట మాత్రమే పైపులైన్లకు నీటిని వదులుతామన్నారు. రోజు మార్చి రోజు ప్రతి కాలనీకి నీళ్లు అందేటట్లు చూస్తామని స్థానిక ప్రజలకు తెలిపారు. వాటర్ మెన్లు కూడా సమన్వయంతో పనిచేసి అన్ని కాలనీలకు రోజు మార్చి రోజు నీళ్లు విడుదల చేయాలన్నారు.పనిచేయని వాటర్ మెన్లను ఎమ్మెల్యే ఆదేశాలతో తొలగిస్తామని ఈ సందర్భంగా వాటర్ మెన్ లను హెచ్చరించారు. పట్టణంలో ఎక్కడ నీటి సమస్య ఉన్న తెలియజేస్తే వెంటనే పరిష్కరిస్తామని డి ఈ తెలిపారు. కార్యక్రమంలో డీ ఈ రాంగోపాల్ రెడ్డి, క్లాస్ 1 కాంట్రాక్టర్ హరినాథ్ రెడ్డి, మండల కన్వీనర్ గొర్తి రుద్రమ నాయుడు, పట్టణ అధ్యక్షులు వెలిగండ్ల ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

### ఫీల్డ్ అసిస్టెంట్ ఈరన్న కుటుంబానికి ఐదు లక్షల చెక్కును అందించిన

# వైకాపా జిల్లా అధ్యక్షులు ఎస్వీ మోహన్ రెడ్డి

**ఆలూరు (రూరల్) ఏప్రిల్ 22 సూర్య న్యూస్:** మండల పరిధిలో ని అరికేర గ్రామంలో కొన్ని రోజుల క్రితం కూటమి నాయకుల చేతిలో హత్య కు గురైన ఫీల్డ్ అసిస్టెంట్ కురువ





ఈరన్న కుటుంబానికి వైస్సార్సీపీ అధ్యక్షులు వైస్ జగన్ మోహన్ రెడ్డి సహకారంతో 5 లక్షల చెక్కును కురువ ఈరన్న కుటుంబానికి వైకాపా జిల్లా అధ్యక్షులు ఎస్ వి మోహన్ రెడ్డి ,ఆలూరు ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి , పత్తికొండ మాజీ శాసనసభ్యులు శ్రీదేవి,జిల్లా మహిళా అధ్యక్షురాలు శశికళ కృష్ణమోహన్, సీనియర్ నాయకులు తెర్నేకల్లు సురేందర్‌రెడ్డి,వైస్సార్సీపీ నాయకులు అందరు కలిసి అందించారు.కురువ ఈరన్న కుటుంబానికి వైస్సార్సీపీ పార్టీ అన్ని విధాలుగా తోడుగా ఉంటుందన్నారు .కూటమి ప్రభుత్వం తరుపున కర్నూల్ ఎంపీ నాగరాజు అరికేర గ్రామానికి వచ్చి కురువ ఈరన్న భార్య కు కూటమి ప్రభుత్వం తరుపున అంగన్వాడీ ఆయా పోస్ట్ ఇస్తామని చెప్పి ఇవ్వలేదని దుయ్యబట్టారు. ఇంకోసారి కూటమి నాయకులు మా వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు జోలికి వస్తే తాము కాని తమ నాయకులు కాని చూస్తూ ఉరుకోరని హేచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఆలూరు వైస్సార్సీపీ మండల కన్వీనర్ కురువ మల్లికార్జున, జడ్పీటీసీ లు, ఎంపీపీ లు, కో కన్వీనర్ లు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా కార్యవర్గ సభ్యులు, పార్టీ అనుబంధ సభ్యులు, సర్పంచ్ లు, ఎంపీటీసీ లు,వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం చేయండి ప్రాణాలను కాపాడండి

**మహానంది ఏప్రిల్ 21 సూర్య న్యూస్** మండలం లో తమ్మడపల్లె గ్రామంలో రక్తదాన శిబిర కార్యక్రమం నిర్వహించడం జరిగింది. వ్యవసాయ కళాశాల అసోసియేట్ డాక్టర్ ,డీన్. వి.జయలక్ష్మి మాట్లాడుతూ ఎన్.ఎస్.ఎస్ విద్యార్థులు తో ప్రత్యేక శిబిరంలో భాగంగా రక్తదాన శిబిరం మరియు అవగాహన ర్యాలీ తవడపల్లె గ్రామంలో నిర్వహించడం జరిగింది. ఎన్ .ఎస్ .ఎస్ 20 మంది విద్యార్థులతో తమ్మడపల్లె గ్రామంలో ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మహేశ్వర్ రెడ్డి ముఖ్యఅతిథిగా డాక్టర్ వి. జయలక్ష్మి పాల్గొనడం జరిగింది. రక్తదానం అనేది ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత రక్తం అందక ప్రాణాలు పోతున్న సమయంలో ఇది నిజంగా ప్రాణా దాయకం రక్తదానం ద్వారా శరీరంలో ఐరన్ స్థాయి నియంత్రణతో పాటు గుండె ఆరోగ్యాన్ని పెరుగుపరుచుకోవచ్చు. అని ర్యాలీలో విద్యార్థులు గ్రామస్తులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తుల సహకారంతో రక్తదాన శిబిరం కార్యక్రమం విజయవంతం చేశామని తెలిపారు.





### వృద్ధుల ఆరోగ్యం కాపాడే భాద్యత...

# ప్రభుత్వానికి లేదా...

**రంగరాయ మెడికల్ కాలేజ్ మార్నింగ్ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు ఆవేదన**

**కాకినాడ బ్యూరో ఏప్రిల్ 21సూర్య న్యూస్** గత ముప్పేయ్ ఏళ్లుగా ఈ మెడికల్ కళాశాల మైదానాన్ని తమ సొంత నిధులు వెచ్చించి వ్యాయామానికి తగిన విధంగా తీర్చుదిద్దుకుని



ఉదయం సాయంత్రం రెండుపూటలా నడక ద్వారా తమ ఆరోగ్యం కాపాడు కోవటం జరుగుతుందని అయితే గత కొంత కాలంగా ఆర్. ఎమ్ సి వాకింగ్ ట్రాక్ లోకి తమను అనుమతించడం లేదని ప్రముఖ అడ్వకెట్ మర్ల నరసింహరావు పేర్కొన్నారు.సీనియర్ సిటిజన్లుగా తమ ఆరోగ్యాన్ని కాపాడే బాధ్యత ప్రభుత్వానికి ఉందని అందుకు అనుగుణంగా తమకు అనుకులంగా ఉన్న సౌకర్యాలు తమకు అందకుండా చేయడం పాలకులు వైఫల్యమే అన్నారు. ఎవరో ఆకతాయిలు చేసిన పనికి తమను బాధ్యులను చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. గత ముప్పై ఏళ్ళ క్రితం ఈ మైదానం చెత్తా చేదారం తుప్పలతో కూడి ఉండేదాని దానిని సీనియర్ సిటీజన్లు నిధులు సేకరించి వాకర్స్ కు ఉపయోగపడే విధంగా తీర్చిదిద్దడం జరిగిందని అన్నారు. ఇప్పటికే అనేక రకాల రోగాలతో సతమతం అవుతూ ఉన్నారని అటువంటి వారు శరీరశ్రమ ద్వారా వ్యాయామం చేస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకునే క్రమంలో ఈ ఆర్ ఎమ్ సి గ్రౌండ్ ఎంతో ఉపయోగంగా ఉండేదాని దానిని మూసేసి వృద్దులకు అనుమతులు నిరాక రించడం దారుణం అన్నారు. ఇప్పటికైనా ఎంపీ, ఎమ్మెల్యే, ఆర్ ఎమ్ సి ప్రిన్సిపాల్ స్ప దించి తిరిగి అనుమతులు అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మెకా శ్రీనివాస్, గన్ని చౌదరి, పుట్టా సోమన్న, సత్తిరాజు, మార్ని శివ, గోలి శ్రీనివాస్, పాలచర్ల భద్రి, మల్లిపూడి భద్ర రావు, ఉప్పలపాటి రామకృష్ణ, బాష్యం గోవిందరాజు తదితరులు ఉన్నారు.

### జనవాసాలకు అడ్డంగా ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫార్మర్‌ని

# వేరేచోటికి మార్చాలి

**కౌతాళం ఏప్రిల్ 21 సూర్య న్యూస్:** మండల పరిధిలో ని ఏరిగేరి గ్రామంలో ఎస్సీ మాల కాలనీ మెయిన్ రోడ్ లో ప్రమాదకరంగా విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ఉంది ఫ్యూజ్ బాక్స్ వైర్లు



చేతికి అందేవిధంగా ఉండడంతో మహాశివరాత్రి సందర్భంగా శ్రీ పులిగట్టు ఆంజనేయ స్వామి రథోత్సవం, వినాయక చవితి, మొహరం పండుగలు మరియు పెళ్లిల ఊరేగింపు సమయంలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని గుమ్మిగుడి ఉంటారు ఏ ప్రమాదం జరుగుతుందోనని ప్రజలు భయాందోళన చెందుతున్నారు ట్రాన్స్ఫార్మర్లను ఆనుకుని త్రాగునీటి కొళాయి ఉండడంతో మహిళలు చాలా ఇబ్బందులు పడుతున్నారు పలుమార్లు వైర్లు షార్ట్ సర్క్యూట్ తో కావడంతో నిప్పురవ్వలు ఎగిసిపడుతున్నాయని మూగ జీవులైన కోతులు,కుక్కలు,పశువులు మృతి చెందిన ఘటనలు ఉన్నాయని జనవాసాలలో పెద్ద ఇనుప ట్రాన్స్ఫర్ అత్యంత ప్రమాదకరంగా ఉందని దీనిని వేరే చోటికి మార్చాలని కౌతాళం ఎలక్ట్రికల్ ఏఈ నరసన్న తెలుగుదేశం పార్టీ నాయకులు రామలింగ , బసవరాజు ,గిడ్డయ్య తెలియజేశారు. సానుకూలంగా స్పందించిన ఎఇ వెంటనే ట్రాన్స్ఫార్మర్ ని పరిశీలించి వేరే చోటికి మారుస్తామని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు వీరేష్,అంజి,నాగరాజు,వీరేష్, ఈరన్న, హనుమంతు, నరసింహులు, మరియు కాలనీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

### వీధిసుబ్రహ్మణ్యం కేసును

# సీట్‌కు అప్పగించాలి

**విశ్రాంత డి జి పి ఏ.బి వెంకటేశ్వరరావు డిమాండ్**

**కాకినాడ /పెద్దపూడి బ్యూరో ఏప్రిల్ 21 సూర్య న్యూస్** వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబు దగ్గర డ్రైవర్ గా పనిచేసిన దళిత యువకుడు వీధి సుబ్రహ్మణ్యాన్ని హత్య చేసి డోరు డెలివరీ చేసిన



కేసును సీట్ తో తిరిగి సమగ్ర విచారణ జరిపించాలని విశ్రాంత డిజిపి ఏబీ వెంకటేశ్వర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఉదయం పెదపూడి మండలం జిమామిడి గ్రామంలో ఉన్న సుబ్రహ్మణ్యం కుటుంబ సభ్యులను కలసి ఆయన వివరాలు సేకరించారు. వారితో కలిసి కాకినాడ వచ్చి జిల్లా కలెక్టర్, కలిసి బాధిత కుటుంబానికి ఇంకా అందవలసిన ఆర్థిక సహాయం గూర్చి చర్చించారు. జిల్లా ఎస్పీని కలిసి కేసు పురోగతిపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ అప్పటి ఎస్.పి,ఇన్చార్జి, డి.ఎస్.పి రెగ్యులర్ డి.ఎస్.పి,మరియు టూ టౌన్, సర్పవరం స్టేషన్ హౌస్ ఆఫీసర్లు సక్రమంగా కేసు విచారణ చేయిపట్టలేదని అప్పటి ఛార్జ్ సీటు చూస్తే తేటతెల్లమైందన్నారు. ఈ కేసును సిట్ కప్పగించి మొదటి నుంచి దర్యాప్తు చేసి దోషులను గుర్తించిఅరెస్టు చెయ్యాలన్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఆయన వెంట రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (అంబేద్కర్) రాష్ట్ర అధ్యక్షులు పిట్టా వరప్రసాద్, సుబ్రహ్మణ్యం తల్లిదండ్రులు వీధి సత్యనారాయణ, వీధి నూకరత్నం,తమ్ముడు వీధి నవీన్ కుమార్, ఆర్పిఐ పార్టీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పిల్ల శ్రీనివాసరావు, చైతన్య ఆర్గనైజేషన్ అధ్యక్షులు కడలి సత్యమూర్తి, కడలి కిషోర్, కోడి కత్తి శీను తదితరులు పాల్గొన్నారు.

# యువత క్రీడల్లో రాణించాలి

**క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు నగదు బహుమతి అందించిన**

**తెదేపా నాయకుడు జాకీర్, జనసేన కన్వీనర్ అశోక్**

**హొళగుంద ఏప్రిల్ 21 సూర్య న్యూస్:** యువత చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని తెలుగుదేశం పార్టీ నాయకుడు జాకీర్, జనసేన కన్వీనర్ అశోక్ అన్నారు. హొళగుంద లో



నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు నగదు బహుమతి క్రికెట్ టోర్నమెంట్లో విజేతగా నిలిచిన జట్టుకు తెదేపా నాయకుడు జాకీర్ 5000 రూపాయలు, రెండవ స్థానంలో నిలిచిన జట్టుకు జనసేన మండల కన్వీనర్ అశోక్ 3000 రూపాయలు నగదు బహుమతి అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని అన్నారు.మండల స్థాయిలోనే కాక జిల్లా స్థాయిలో రాష్ట్రస్థాయిలో జాతీయస్థాయిలో క్రీడల్లో రాణించి మండలానికి గుర్తింపు తేవాలన్నారు. యువతను ప్రోత్సహిస్తూ, క్రికెట్ టోర్నమెంట్ కు నగదు బహుమతి అందించి ప్రోత్సహించినందుకు క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహకులు, క్రీడాకారులు తెదేపా నాయకుడు జాకీర్, జనసేన మండల కన్వీనర్ అశోక్ లకు ధన్యవాదాలు తెలిపారు.

# కర్ణాటక మద్యం పట్టివేత

**రాయదుర్గం ఏప్రిల్ 21 సూర్య న్యూస్** డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ఎక్సైజ్ అనంతపురం వారి ఆదేశాల మేరకు కర్ణాటక అక్రమ మద్యం పై దాడులు నిర్వహించగా రాయదుర్గం మండలం గ్రామ దాట్ల లో అక్రమంగా కర్ణాటక మద్యం విక్రయిస్తున్న తలారి




శారదమ్మ అనే మహిళను అదుపులోకి తీసుకొని ఆమె నుంచి మొత్తం 32 కర్ణాటక మద్యం టెట్రా ప్యాకెట్లు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేయడమైనది. రాయదుర్గం ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో ఎవరైనా కర్ణాటక మద్యం అమ్మిన, రవాణా చేసిన,కలిగి ఉన్న కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలియజేయడమైనది. దాడులలో ఎస్సై పవన్ సిబ్బంది హరి, సోము, లాలు, కవీంద్ర తదితరులు పాల్గొన్నారు.


### రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రివర్యులు నిమ్మల రామానాయుడు

# మర్యాదపూర్వకంగా కలిసిన శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ

**రాజమహేంద్రవరం (సిటీ)ఏప్రిల్ 21 సూర్య న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రివర్యులు నిమ్మల రామానాయుడు రాజమండ్రి పర్యటనకు విచ్చేసిన సందర్భంగా వారిని రాజమండ్రి ఆర్ %౮% బి గెస్ట్ హౌస్ నందు మర్యాదపూర్వకంగా కలిసిన రాజానగరం నియోజకవర్గం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ ఈ సందర్భంగా పలు కీలక అంశాలపై మంత్రిగారితో చర్చించారు.వీరితో పాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక మరియు సినిమాటోగ్రఫీ మంత్రివర్యులు కందుల దుర్గేష్ రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్, రాజమండ్రి రురల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి, ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాల ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం,రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి , బిజెపి జిల్లా అధ్యక్షులు పిక్కి నాగేంద్ర, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు



కే.ఎస్.జవహర్, పశ్చిమ గోదావరి జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు కోటికలపూడి గోవిందరావు, నిడదవోలు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ బూరుగుపల్లి శేషారావు



పాల్గొన్నారు. తదితర పార్టీ నాయకులు పాల్గొన్నారు.

సూర్య



### ప్రజా అభివృద్ధి ధ్యేయంగా ముందుకు సాగిపోతున్న

# కూటమి ప్రభుత్వం

**2.10 కోట్ల రూపాయలతో పూర్తి చేసిన అభివృద్ధి పనులను ప్రారంభోత్సవం చేసిన ఎంపీ పురుందేశ్వరి,ఎమ్మెల్యే గోరంట్ల**

**రాజమహేంద్రవరం (రూరల్) ఏప్రిల్ 21సూర్య న్యూస్:** ప్రజా సంక్షేమమే లక్ష్యంగా, అభివృద్ధి ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగిపోతుందని రూరల్ శాసనసభ్యులు గోరంట్ల








బుచ్చయ్య చౌదరి, రాజమహేంద్రవరం పార్ల మెంట్ సభ్యురాలు దగ్గుబాటి పురం దేశ్వరి పేర్కొన్నారు. కొంతమూరు పంచాయితీ కొంతమూరు, కోల మూరు, రాయుడుపాకల ప్రాంతాల లో 2.10 కోట్ల రూపాయలతో నూతనంగా నిర్మాణం పూర్తి చేసిన అనేక సి.సి రోడ్లను మరియు అభివృద్ధి కార్యక్రమాలను ముఖ్య అతిథిగా పాల్గొని ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి, రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి ప్రారంభోత్సవం చేశారు. ఆ సందర్భంగా ఎంపీ పురందేశ్వరి మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో అభివృద్ధి ఆగిపోయి పల్లె ప్రాంతాలు కుంటి పడిపోవడం మనమందరం చూసామని, మన కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అభివృద్ధి ఏ విధంగా జరుగుతుందో ఈరోజు కొంతమూరు గ్రామంలో జరిగే ప్రారంభోత్సవాలే నిదర్శనమని, జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా రూరల్ నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి చేయడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే గోరంట్ల మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు సారధ్యంలో ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సూచనలతో గ్రామాలు అభివృద్ధి వైపు పరుగులు తీస్తున్నాయని, దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న అనేక పనులను కూటమి ప్రభుత్వం పూర్తి చేస్తుందని, ఈరోజు 2.10 కోట్ల రూపాయలతో నూతన నిర్మాణం చేసిన అనేక సీసీ రోడ్లను ప్రారంభించామని తెలిపారు. గ్రామంలో ప్రధాన సమస్య మెయిన్ డ్రైనేజీ నిర్మించాల్సి ఉందని జంగాలపల్లి కాలనీ నుండి మెయిన్ రోడ్డు వరకు ఆక్రమణలు తొలగించి 2 కోట్ల రూపాయలతో మెయిన్ డ్రైనేజీ నిర్మించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేశామని, వర్షాకాలం నాటికి పూర్తి చేస్తామని తెలిపారు. అలాగే 3.82 కోట్ల రూపాయలతో అనేక సీ.సీ రోడ్లు, డ్రైన్లు నిర్మించేందుకు, ప్రతిపాదనలు సిద్ధం చేశామని త్వరలోనే పనులు మొదలు పెడతామని అన్నారు. కొంతమూరు ప్రాంతమంతా శరవేగంగా అభివృద్ధి చెందుతుందని, ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. అనంతరం రేపు పార్లమెంట్ సభ్యురాలు దగ్గుబాటి పురందేశ్వరి వారి జన్మదిన సందర్భంగా కేక్ కటింగ్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏ.ఎం.సీ చైర్మన్ మార్ని వాసుదేవ్, మండల తెదేపా అధ్యక్షులు మచ్చేటి ప్రసాద్, రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి మజ్జి పద్మావతి, జిల్లా బిజెపి అధ్యక్షులు పి.నాగేంద్ర, దండమూడి ప్రసాద్, పిన్నమరెడ్డి ఈశ్వరుదు, కురుకూరి కిషోర్, నారాయణ గౌడ్, ఆకుల శ్రీధర్, పి.ఆర్ డి.ఈ రవి, ఎంపీడీవో డి.శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, దండమూడి ప్రమీల, తాడేపల్లి నాగరాజు, వడ్డీ రామకృష్ణ, యానాపు యేసు, శివ, గోకా శ్రీను, బత్తిన రత్న రాజు తదితరులు పాల్గొన్నారు.

## త్రైమాసిక లక్ష్యాల ప్రణాళికను అమలు చేయాలి

**పంటల సాగు,సాంకేతికత, నీటి సంరక్షణ అంశాల్లో సమగ్రాభివృద్ధి తో ఆదర్శ గ్రామాన్ని తీర్చిదిద్దాలి**

**పీపీపీ మోడ్ లో జిల్లా టూరిజం అభివృద్ధికి చర్యలు తీసుకోవాలి:జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**

**కర్నూలు ఏప్రిల్ 21సూర్య న్యూస్ :** అన్ని శాఖలు త్రైమాసిక లక్ష్యాలు, సాధన తో ప్రణాళికను రూపొందించుకుని అమలు చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా జిల్లా అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో కలెక్టర్ ల కాన్ఫరెన్స్ లో చర్చించిన అంశాలపై త్రైమాసిక కార్యాచరణ ప్రణాళిక అమలుచేసే అంశంపై అన్ని శాఖల జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ





ఆయా శాఖలు అమలు చేస్తున్న అన్ని కార్యక్రమాలను ఏప్రిల్,మే, జూన్ మాసాల వారీగా లక్ష్యాలను నిర్దేశించుకుని, వాటిని సాధించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వ్యవసాయంలో పంటల సాగు, ఆధునిక వ్యవసాయ విధానాలు, డ్రిప్ ఇరిగేషన్, డ్రోన్ టెక్నాలజీ, ఫామ్ పాండ్లు, చెక్ డ్యాం లు, ఇతర నీటి సంరక్షణ పనుల నిర్మాణం తదితర అన్ని అంశాలను ఒకే చోట అమలు చేసేలా ఒక గ్రామాన్ని గుర్తించి, ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలని అగ్రికల్చర్, హార్టికల్చర్, ఏపీఎంఐపి, డ్వామా అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పది రోజుల్లో లోపల ఎందుకు సంబంధించిన ప్రతిపాదనలను రూపొందించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.సిసి ఆర్ సి కార్డులను త్వరితగతిన జారీ చేయాలని, సాయిల్ టెస్టింగ్ లో సాంకేతికత అమలుపై దృష్టి పెట్టాలని సూచించారు. పశు కిసాన్ క్రెడిట్ కార్డుల జారీ, పశు గ్రాస విత్తనాల పంపిణీ కార్యక్రమాలను లక్ష్యాల్లో చేర్చాలని పశు సంవర్ధక శాఖ జేడీని ఆదేశించారు.టమోటా ప్రాసెసింగ్ యూనిట్ ను అక్టోబర్ లోపు పూర్తి అయ్యేలా, వేగవంతంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఏపీఎంఐపీ పిడిని ఆదేశించారు.. బనవాసిలో టెక్స్టైల్ పార్క్ కు సంబంధించి తదుపరి చర్యలపై రాష్ట్రస్థాయిలో ఫాలో అప్ చేయాలని ఏపీఐఐసి, చేనేత జౌళి శాఖల అధికారులను ఆదేశించారు. టెక్స్టైల్ పార్క్ లో సైట్ డెవలప్మెంట్ చేసేందుకు కావలసిన మౌలిక వసతుల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ఏపీఐఐసీ జడ్ఎం ను ఆదేశించారు.. దూపాడు, పాణ్యం రైల్వే లైన్ కు సంబంధించి త్వరితగతిన తదుపరి చర్యలు తీసుకోవాలని ఏపీఐఐసీజెడ్ ఎం ను ఆదేశించారు.విద్యుత్ శాఖకు సంబంధించి పి ఎం సూర్య ఘర్ లక్ష్యాలను త్వరితగతిన సాధించాలని ఎస్ ఈ ని ఆదేశించారు.. విద్యుత్ సరఫరా లో ఏమైనా సమస్యలు ఉన్నాయని కలెక్టర్ ఎస్ ఈ ని ఆరా తీశారు. ఎన్ఆర్ఈజీఎస్ కింద సిసి రోడ్ల నిర్మాణంతో పాటు నీటి సంరక్షణ పనులు తదితర పనులను చేపట్టే విధంగా లక్ష్యాలను రూపొందించుకోవాలని డ్వామా పిడిని ఆదేశించారు.జిల్లాలో పిపిపి మోడ్లో పర్యాటక అభివృద్ధి సాధించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా టూరిజం అధికారి,కర్నూలు మున్సిపల్ కమిషనర్ను ఆదేశించారు. ఏ ఏ ప్రదేశాల్లో పర్యాటక అభివృద్ధికి వీలవుతుందో ఆ వివరాలను తనకు సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. సాంఘిక సంక్షేమ హాస్టళ్లలో చేపడుతున్న మరమ్మతులను టాయిలెట్ నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.. అలాగే బిసి సంక్షేమానికి సంబంధించి ఎంపీ ల్యాడ్స్ నిధులు ఒక కోటి రూపాయలు, డిస్ట్రిక్ట్ మినరల్ ఫండ్ 50 లక్షల రూపాయలతో హాస్టళ్ల మరమ్మత్తులు చేపట్టడం జరుగుతోందని, పూర్తిగా మరమ్మతులు అవసరమైన వాటిని గుర్తించి, పనులు వేగవంతంగా జరిగేలా చూడాలని జిల్లా బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ ను ఆదేశించారు.బ్రాడ్బ్యాండ్ కనెక్షన్ లేని 81 గ్రామాల్లో కనెక్షన్లను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని బిఎస్ఎన్ఎల్ అధికారులను ఆదేశించారు.. పీ ఫోర్ విధానంలో బంగారు కుటుంబాలను ఆదుకునేందుకు మార్గదర్శులను గుర్తించే అంశంపై వేగవంతంగా చర్యలు తీసుకోవాలని సిపిఓను ఆదేశించారు.. జిల్లాలో వక్ఫ్ ప్రాపర్టీస్ పై సర్వే చేయించి, వాటి సంరక్షణకు వీలుగా ఫెన్సింగ్ ఏర్పాటు చేసేందుకు ఎస్టిమేట్లను రూపొందించాలని డిఆర్ఓ మైనారిటీ వెల్ఫేర్ అధికారులను ఆదేశించారు.. మున్సిపాలిటీలలో శివారు ప్రాంతాల అభివృద్ధి పై దృష్టి పెట్టాలని కలెక్టర్ మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు.సమావేశంలో సిపిఓ హిమ ప్రభాకర్ రాజు, డిఆర్ఓ వెంకట నారాయణమ్మ, కర్నూల్ మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# పంట నీటి కుంటల నిర్మాణాలను చేపట్టండి

**ఇళ్ల నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేయండి**

**లబ్ధిదారులకు పోసేషన్ సర్టిఫికెట్స్ అందజేయండి...జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

**నంద్యాల ఏప్రిల్ 21 సూర్య న్యూస్ :** జిల్లాలో ఉపాధి హామీ పథకం కింద నిర్దేశించిన 2500 పంట నీటి కుంటల నిర్మాణ పనులకు రైతులను ప్రోత్సహించి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి ఎంపిడిఓ, ఎపిడీలను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా పరిష్కార వేదిక కార్యక్రమం అనంతరం ఉపాధి హామీ, ఇళ్ల నిర్మాణాలపై సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఇంచార్జి జాయింట్ కలెక్టర్ రాము నాయక్, డ్వామా పిడి వెంకటసుబ్బయ్య, హౌసింగ్ పిడి హరిహర గోపాల్, డిప్యూటీ కలెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలో 2500 పంట నీటి కుంటల నిర్మాణ పనులకు రైతులను ప్రోత్సహించి ప్రారంభం కాని నీటి కుంటలను గురువారం లోపు పూర్తి చేయాలని ఎంపిడిఓ, ఎపిడిలను కలెక్టర్ ఆదేశించారు.పంట నీటి కుంట్ల చుట్టూ కూరగాయల పెంపకం, క్యాటిల్ షెడ్ ఏర్పాటు చేసే అవకాశం ఉన్నందున...ఇన్లెట్, ఔట్లెట్ సరైన దిశలో ఉండే విధంగా టెక్నికల్ అసిస్టెంట్, ఇంజనీరింగ్ సలహా మేరకు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. పంట నీటి కుంటల నిర్మాణాల వల్ల లేబర్ బడ్జెట్ పెరిగి ఉపాధి వేతన దినసరి సరాసరి రేటు కూడా పెరిగే అవకాశం ఉంటుందన్నారు. డోన్, బేతంచెర్ల, ప్యాపిలి మండలాల్లో ఫారం ఫాండ్స్ నిర్మాణాలకు అవకాశాలు అధికంగా ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. అలాగే నిర్మించిన పశువుల నీటి తొట్లలో ఎల్లప్పుడూ నీరు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.

**ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయండి:-** జిల్లా వ్యాప్తంగా



పెండింగ్ లో ఉన్న ఇళ్ల నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేసేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని హౌసింగ్, ఎంపిడిఓలను కలెక్టర్ ఆదేశించారు. గృహ నిర్మాణ లబ్ధిదారులకు 26,276 పోసిషన్ సర్టిఫికెట్లు పంపిణీ చేయాల్సి ఉండగా 8722 పంపిణీ చేయడం జరిగిందని ఇంకా పెండింగ్ లో వున్న 17,440 పోసిషన్ సర్టిఫికెట్ల పంపిణీకి చర్యలు తీసుకోవాలని ఆర్డీఓ, తాసిల్దార్లను ఆదేశించారు. బండి ఆత్మకూరు, మిడ్తూరు మండలంలో ఎక్కువ శాతం పోసేషన్ సర్టిఫికెట్స్ పంపిణీ పెండింగ్ ఉన్నాయని వాటిని త్వరితగతిన అందజేయాలన్నారు. పోసేషన్ సర్టిఫికెట్స్, ఆదాయ ధృవీకరణ పత్రం అప్లోడ్ చేయడం ద్వారా ఇంకా అదనపు ఇళ్లు మంజూరు అయ్యే అవకాశం ఉంటుందని అందుకు ఎంపిడిఓలు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు చర్యలు తీసుకోవాలన్నారు. జూన్ 12వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి ఇళ్లను ప్రారంభిస్తున్న నేపథ్యంలో ఇళ్ల నిర్మాణాలను జూన్ 10వ తేదీ నాటికి పూర్తి చేయాలన్నారు. అదే విధంగా నిర్మాణంలో ఉన్న 893 ఆర్ఎల్, ఆర్సీ ఇళ్ల నిర్మాణాలను కూడా వేగవంతంగా చేయాలన్నారు. స్పెషల్ ఆఫీసర్లు స్వచ్ఛ ఆంధ్ర, హౌసింగ్ అంశాలపై దృష్టి సారించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయడానికి అదనంగా ఇస్తున్న ఆర్థిక ప్రోత్సాహాన్ని ఎస్సీ, బీసీలకు 50వేలు, ఎస్టీలకు 75వేలు, చెంచు పివిటిజిలకు లక్ష రూపాయలచే ఇళ్ల నిర్మా ణాలను పూర్తి చేసేలా చూడాలన్నారు.ఈ నెల 25, 26వ తేదీలో భారత ఎన్నికల ప్రధానాధికారి జ్ఞానేశ్ కుమార్ పర్యటించనున్న సందర్భంగా ముమ్మర ఏర్పాట్లు చేయాలని చేయాలని ఈఆర్ఓలను కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో 14 మండలాల్లో 45 హ్యాబిటేషన్స్ లో ఉన్న చెంచుగూడెల ఓటర్ల వివరాలను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. ఎలెక్ట్రోల్ రేషియో శాతం, ఫార్మ్ 6, 7, 8 దరఖాస్తులు, ఓటరు చనిపోతే ఏం చేయాలి ? ఓటరు షిఫ్టింగ్ అయితే ఏం చేయాలి ? ప్రాస్పెక్టివ్ ఓటర్ అంటే ఏంటి ? పిఎస్సీ, డిఎస్సీ అంటే ఏంటి అనే అంశాలపై బిఎల్ఓలకు తెలిసి ఉండాలన్నారు. అదే విధంగా బిఎల్ఓ రిజిస్టర్ తప్పనిసరిగా నిర్వహించాలన్నారు. బిఎల్ఓలు, బిఎల్ఎ, బిఎల్ఎ సూపర్వైజర్లు కూడా హాజరు కావాలన్నారు. అదే విధంగా బిఎల్ఓలు ఎన్నికల అంశాలపై పూర్తి స్థాయిలో సిద్ధం చేయాలని ఈఆర్ఓలను కలెక్టర్ ఆదేశించారు.

## టిడిపి నేత సురేంద్ర మృతి పార్టీకి తీరని లోటు

**- టిడిపి జిల్లా అధ్యక్షులు పి. తిక్కరెడ్డి,టిడిపి ఇంచార్జీ వీరభద్ర గౌడ్**

**ఆలూరు (రూరల్) ఏప్రిల్ 21 సూర్య న్యూస్:** తెలుగు యువత జిల్లా అధికార ప్రతినిధి సురేంద్రనాయుడు ఆకస్మిక మృతి టిడిపి కి తీరని లోటని ఆయన కుటుంబానికి అండగా



ఉంటామని టిడిపి జిల్లా అధ్యక్షులు ప్యాలకుర్తి తిక్క రెడ్డి, ఆల్రెడీ టిడిపి ఇన్చార్జ్ వీరభద్ర గౌడ్, టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి వైకుంఠ శివప్రసాద్, మాజీ మార్కెట్ చైర్మన్ గుమ్మనూర్ నారాయణ అన్నారు. గుండె పోటుతో మృతిచెందిన సురేంద్ర పార్థివ దేహానికి పార్టీ కండువా కప్పి నివాళులర్పించారు..కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు. పార్టీలో చురుకుగా పనిచేస్తూ పార్టీ అభివృద్ధి కోసం పనిచేసిన సురేంద్ర కుటుంబాన్ని ఆదుకునేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంత్రి లోకేష్ దృష్టికి తీసుకెళ్లి ఆర్థిక సాయం అందేలా చూస్తా మన్నారు..ఆయన వెంట మాజీ జడ్పీటిసి లు మీనాక్షినాయుడు, రామ్ భీం నాయుడు, టిడిపి నాయకులు రామ్ నాథ్ యాదవ్,ప్రసాద్ రెడ్డి,నారాయణరెడ్డి, అశోక్, నరసప్ప,రాము,జగన్,ముద్దు రంగ,కొమ్ము రామాంజినేయులు, జనసేన నాయకులు రంజిత్,ఛత్రపతి పాల్గొన్నారు.

### నేడు (22న) ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం

## 19వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**తూర్పుగోదావరి /రాజానగరం ఏప్రిల్ 21సూర్య న్యూస్:** ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం 19వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నామని, విశ్వవిద్యాలయ క్యాంపస్ లు, కళాశాలల సిబ్బంది అందరూ హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వీసీ ఆచార్య ఎస్.ప్రసన్నశ్రీ అన్నారు. సోమవారం యూనివర్సిటీలో దీనికి సంబంధించిన వివరాలు వీసీ తెలియజేశారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఉదయం శ్రీటి ఫౌండేషన్ వారి సహకారంతో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశామన్నారు. మధ్యాహ్నం యూనివర్సిటీలోని ఎన్టీఆర్ కన్వెన్షన్ సెంటర్ లో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమానికి తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి ఐఏఎస్., ఇన్కమ్ టాక్స్ అడిషనల్ కమిషనర్ డా.ఎం.మోహన్ బాబు ఐఆర్ఎస్., హాజరవుతారని తెలిపారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా విశ్వవిద్యాలయ సిబ్బందకి క్రీడా పోటీలు నిర్వహించామని దీనిలో విజేతలకు బహుమతుల ప్రదానం చేస్తామన్నారు. యూనివర్సిటీ మెన్ సిబ్బందికి క్రికెట్, వాలీబాల్, బ్యాడ్మింటన్, 800 మీటర్స్ వాకింగ్, షాట్ పుట్, క్యారమ్స్ మరియు ఉమెన్ సిబ్బందికి 400 మీటర్స్ వాకింగ్, షాట్ పుట్, క్యారమ్స్, త్రోబాల్, బ్యాడ్మింటన్, మ్యూజికల్ చైర్ పోటీలు నిర్వహించారని క్రీడా స్ఫూర్తితో సిబ్బంది అంతా పాల్గొన్నారని చెప్పారు. విశ్వవిద్యాలయ ఆవిర్భావ దినోత్సవంతో పాటు ధరిత్రి దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామని, సిబ్బంది, విద్యార్థులు అందరూ కార్యక్రమాల్లో పాల్గొని విజయవంతం చేయాలని తెలియజేశారు.

## నిరుద్యోగ యువతకు నైపుణ్య శిక్షణ మరియు ఉద్యోగాల కల్పన

**శిక్షణా కాలంలో భోజన, వసతి, యూనిఫామ్ అందజేత**

**రాష్ట్రంలోని యువతకు ఉద్యోగాల పండుగ.. గుణపాటి దీపక్ రెడ్డి, చైర్మన్, సీడాప్**

**విజయవాడ ఏప్రిల్ 21సూర్య న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ నిరుద్యోగ యువతకు పెద్దఎత్తున సీడాప్ ఆధ్వర్యంలో నైపుణ్య శిక్షణ అందించటంతోపాటు వారికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని సీడాప్ చైర్మన్ గుణపాటి దీపక్ రెడ్డి ఒక ప్రకటనలో సోమవారం తెలియజేశారు.. దీన్ దయాల్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్య యోజన పథకం ద్వారా శిక్షణను అందిస్తున్నామన్నారు. 18 నుంచి 35 సంవత్సరాల వయస్సు కలిగిన గ్రామీణ నిరుద్యోగ యువతీ, యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. శిక్షణా కాలంలో వారికి ఉచితంగా భోజనంతోపాటు వసతి, యూనిఫామ్ మరియు కోర్స్ మెటీరియల్ అందిస్తామన్నారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రంలోని యువతకు 20 లక్షల ఉద్యోగావకాశాల కల్పనే ధ్యేయంగా పనిచేస్తున్నారని, అందులో భాగంగా సీడాప్ కూడా తనవంతు పాత్రిని నిర్వహిస్తుందన్నారు. ఒక వైపు డీఎస్సీ ద్వారా వేల ఉద్యోగాలు ఇంకోపక్క సీడాప్ ద్వారా నైపుణ్య శిక్షణ పొందిన తరువాత లక్షల్లో ఉద్యోగాలు కల్పిస్తున్నామన్నారు. ఇందుకోసం చాలా కంపెనీలతో ఒప్పందాలు చేసుకున్నా మన్నారు. శిక్షణ అనంతరం ఆయా కంపెనీల్లో ఉద్యోగాలు పొందే వీలు ఏర్పడుతుందన్నారు.

### వేదవతి ప్రాజెక్ట్ సాధనకై 23 న తలపెట్టిన ధర్నాను

# జయప్రదం చెయ్యాలి

**వేదవతి ప్రాజెక్ట్ సాధన సమితి కన్వీనర్ ఆదినారాయణ**

**ఆలూరు (రూరల్) ఏప్రిల్ 21 సూర్య న్యూస్:** వేదవతి ప్రాజెక్ట్ నిర్మాణం పూర్తి చేసేందుకు ప్రభుత్వం నిధులు మంజూరు చేయాలని లేదంటే ఆలూరు ప్రాంతం ఏడారిలా మారిపోయే



ప్రాణం ఉందని వేదవతి ప్రాజెక్ట్ సాధన సమితి కన్వీనర్ ఆదినారాయణ అన్నారు.ఈనెల 23 న వేదవతి ప్రాజెక్ట్ ను పూర్తి చేయాలంటి ఆలూరు తహశీల్దార్ కార్యాలయం వద్ద తలపెట్టిన మహా ధర్నా కు తరలిరావాలని కోరుతూ సోమవారం ఆలూరు మండలం హు లే బీడు మొలగవల్లల్లి గ్రామాల్లో రైతులతో సమావేశం నిర్వహించారు. వేదవతి ప్రాజెక్ట్ ను పాలకులు,ప్రభుత్వాలు విస్మరిస్తున్నా యన్నారు. హోలహర్వి, ఆలూరు, హొళగుంద, చిప్పగిరి, ఆదోని మరియు కౌతాళం మండలాలకు ప్రధానంగా తాగునీటితో పాటు, 80 వేల ఎకరాలకు సాగునీరు అందించే రూ.2వేల కోట్ల అంచనాతో మంజూరు కాబడిన వేదవతి ప్రాజెక్టు నిధులు లేక ముందుకు సాగడం లేదన్నారు.. ప్రాజెక్ట్ నిర్మాణం కోసం ప్రభుత్వం పై వత్తిడి తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. ఇందుకోసం రైతులు పోరాటానికి కలసిరావాలన్నారు.

# మానవత్వం చాటుకున్న... మంత్రి నాదెండ్ల మనోహార్

**ఏలూరు ఏప్రిల్ 21సూర్య న్యూస్ :** పర్యటనలో భాగంగా విజయవాడ నుంచి వస్తున్న రాష్ట్ర మంత్రి నాదెండ్ల మనోహార్ మానవత్వం చాటుకున్నారు.ఏలూరు సమీపంలోని వట్లూరులో జరిగిన రోడ్డు ప్రమాదం ఘటన చూసిన మంత్రి, రెండు బైకులు ఢీకొన్న ఘటనలో






గాయపడిన ఇద్దరు యువకులను చూసి వెంటనే తన వాహనాన్ని ఆపి గాయపడిన వారికి ప్రథమ చికిత్స అందించిన మంత్రి, అంబులెన్స్ ఏర్పాటు చేయించి వారిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనంతరం సంబంధిత ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్కి ఫోన్ చేసి, గాయపడిన యువకులకు మెరుగైన వైద్యం అందించాలంటూ ఆదేశించారు. మంత్రి వెంట జనసేన జిల్లా అధ్యక్షులు కొటికల పూడి గోవిందరావు (చిన బాబు), గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం, ఆర్టీసీ జోనల్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు, దెందులూరు జనసేన సమన్వయకర్త ఘంటసాల వెంకటలక్ష్మి, గోపాలపురం ఇంచార్జీ దుడ్డిగర్ల సువర్ణ రాజు, నూజివీడు జనసేన ఇంచార్జీ బర్మా ఫణి బాబు, జనసేన నాయకులు నారా శేషు తదితరులు ఉన్నారు.

# కార్యకర్త పాడే మోసిన జనహృదయనేత బి.వీభద్రగౌడ్

**ఆలూరు (రూరల్) ఏప్రిల్ 21 సూర్య న్యూస్:** ఆలూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి వీరభద్ర గౌడ్ జిల్లా టిడిపితెలుగు యువత అధికార ప్రతినిధి ఆలూరు వాల్మీకి సురేంద్ర నాయుడు అంతిమ సంస్కార కార్యక్రమంలో పాల్గొని పాడే మోశారు.సురేంద్ర నాయుడు నిన్నటి రోజున ముఖ్యమంత్రి వర్యులు చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకల్లో తీవ్ర అస్వస్థకు గురై ఆలూరు ప్రభుత్వ హాస్పిటల్ చికిత్స పొందుతూ అకాలమరణం చెందారు.ఇంఛార్జి వీరభద్ర గౌడ్ .ఆలూరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుమ్మనూరు నారాయణ ,రఘుప్రసాద్ రెడ్డి ,యువనాయకులు గిరిమల్లేశ్ గౌడ్ అలాగే



ఆలూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు,కార్యకర్తలతో పాటు కలసి సురేంద్ర నాయుడు పాడే మోసి నియోజకవర్గంలో టిడిపి కార్యకర్తలపై ఆయన ప్రేమాభిమానాన్ని తెలియజేశారు.ఇద్దరు ముఖ్య నాయకులు ఒక కార్యకర్త పాడేమోయడం ఆలూరు రాజకీయ చరిత్రలో ఇది ప్రథమం.ఒక అద్భుతం.అలాగే సురేంద్ర నాయుడు అంతిమ సంస్కారాలు ముగిసే వరకు వెంటవెళ్లి రుద్రభూమిలో జరిగే మట్టి కార్యక్రమంలో కూడా పాల్గొని సురేంద్ర ఆత్మకు శాంతి కలగాలని ఆశిస్తూ ఆయనను టిడిపి నాయకులు, కార్యకర్తలు అమరపురికి వీడ్కోలు పలికారు.ఈ కార్యక్రమంలో తాలూకా టిడిపి వివిధ హోదాలలో ఉన్న నాయకులు, కార్యకర్తలు, తెలుగు యువత కార్యకర్తలు, అభిమానులు, బిజెపి పార్టీల ముఖ్య నాయకులు, కార్యకర్తలు అలాగే టిడిపి అనుబంధ సంఘాలైన ఐ టి డి పి, టిఎన్ఎస్ఎఫ్, టి ఎన్ టి యు సి అనుబంధ సంఘాల నాయకులు అందరూ పెద్దఎత్తున పాల్గొన్నారు.